THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Seventeenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 4th March, 1970.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

KOLAKALUR FIRING CASE

301—

*71 (1811) Q.—Sri S. Vemayya (Sarvepalli) :—Will hon. the Chief Minister be pleased to state that:

whether a copy of magisterial enquiry report of the Kolakular firing case, Guntur district be placed on the table of the House ?

The Minister for Home deputised the Chief Minister and Answered the question (Sri J. Vengalar rao) :—No, Sir.

(శ్రీ ఎస్. వేమయ్య :—ఎందువల్ల no ?

(శ్రీ జె. వెంగళరావు :—మెజిస్ట్రేటు రిపోర్టు బల్లమీద పెట్ట కూడదు అది కాన్ఫిడెన్షియల్.

(శ్రీ ఎస్. వేమయ్య :—ఫైరింగ్ జరిగిందా, అది జస్టిఫై అయిందా, ఎంక్వయిరి జరిగిందా, ఆ వివరాలు ఏమైనా చెబుతారా ?

(శ్రీ జె. వెంగళరావు :—మేజస్ట్రేట్ రిపోర్టులో కంక్లూజన్‌లో ఫైరింగ్ జస్టిఫైడ్ అని వ్రాశారు.

(శ్రీ ఎస్. వేమయ్య :— పోస్టు మార్టమ్ రిపోర్టులో ఏమి వున్నదో చెబుతారా ?

(శ్రీ జె. వెంగళరావు :—పోస్టు మార్టమ్‌లో కూడా బులెట్ ఇంజరీస్‌తో చనిపోయారని వుంది.

(శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—కొలకలూరు కేసు కమ్యూనల్ కేసా, పొలిటికల్ కేసా ?

(శ్రీ) జె. వెంగళరావు :— [illegible] హరిజన క్రిస్టియన్స్‌కు, కాస్టు హిందువులకు చాలా కాలంగా వున్న తగాదా చివరకు ఇట్లా పరిణమించింది.

(శ్రీ) వానిలాల గోపాల భట్టాచార్య (సుల్తానబాద్) : [illegible] అభివృద్ధి పనుల కోసం జరుగుతున్నదని తెలుసునా?

(శ్రీ) జె. వెంగళరావు :— రెండు సంవత్సరాలనుండి తగాదాలు వున్నాయి. అనేక కేసులు పెట్టబడ్డాయి. [illegible] చేయబడింది. మరి కొంతమంది భూమిని అక్యుపై చేసుకొన్న సందర్భంలో ఈ [illegible] వచ్చింది.

(శ్రీ) సి. హెచ్. కె. రావు (కాసానాడు): —[illegible] వున్నాయా? ఏ పరిస్థితులలో పోలీసులు కాల్చారు?

(శ్రీ) జె. వెంగళరావు :— రెండు సంవత్సరాలనుండి [illegible] తగాదాలు వున్నాయి. అందువల్ల పోలీసు బందోబస్తు పెట్టడం జరిగింది. ప్రశాంత పరిస్థితులు వచ్చాయి కనుక తరువాత తీసేశారు. మళ్ళీ తగాదాలు [illegible] కొట్టుకొంటూ వుంటే మరల బందోబస్తు ఆర్డరు మీద పెట్టబడింది. అది వున్నప్పటికీ భూములు ఆక్రమించుకోవటానికి ఉన్న పార్టీలు [illegible] కాలాలు పుచ్చుకొని కొట్టుకోవటం ప్రారంభించారు. పోలీసులు వున్నా ఆగక పోవటంతో లాఠీ చార్జి చేశారు. లాఠీ చార్జి చేసినా ఆగనిపక్షంలో ఫైరింగ్ చేస్తే ఒకరు చనిపోయారు. అక్కడున్నంచి వళ్ళి మళ్ళీ మరీదు బజారులో కొట్టుకొంటే అక్కడ ఫైరింగ్ జరిగితే ఇద్దరు చనిపోయారు.

(శ్రీ) ఆర్. మహానంద (దర్శి) :— భూమికి సంబంధించిన తగాదాలు రెండు సంవత్సరాలనుండి వున్నాయన్నారు. దానిని పరిష్కరించటానికి ఏమి ప్రయత్నం చేశారు? ఇప్పుడు ప్రశాంత పరిస్థితులు ఏర్పడ్డాయా?

(శ్రీ) జె. వెంగళరావు :— ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు వున్నాయి. భూమికి సంబంధించిన నిషయం సివిల్ నేచర్. అది కోర్టులో వుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :— మేజిస్ట్రేటు రిపోర్టు సేల్ మీద పెట్టటానికి వీలులేదని చెప్పారు. అసలు మేజిస్ట్రేటు ఎంక్వయిరీ రిపోర్టు సేల్ మీద పెట్టకూడదు అనేది ఒక పాలసీయా లేక ప్రత్యేకంగా ఈ కేసుకు సంబంధించి పెట్టటం మంచిది కాదని అభిప్రాయమా?

(శ్రీ) జె. వెంగళరావు :— ఏ case లోనూ పెట్టటానికి వీలు లేదు. ఉదాహరణకు కందిమల్లాయి పాలెంలో ఈ మధ్య జరిగితే మెజిస్టీరియల్ ఎంక్వయిరీ, జుడిషియల్ ఎంక్వయిరీ వేసినప్పుడు జిల్లా జడ్జి అడిగినప్పుడు మేము ఇవ్వటానికి వీలులేదని చెప్పే ప్రివిలేజి మాకు వుంది.

(శ్రీ) కె. ప్రభాకరరావు :—ప్రజలకు నిజం ఏమిటో తెలియనప్పుడు ఆ విచారణ ఎందుకు? న్యాయం ఏమిటో ప్రజలకు తెలియాలి కదా? అటువంటి ప్రివిలేజి మీరు ఎందుకు కోరుతున్నారు?

(శ్రీ) జె. వెంగళరావు :— మేజిస్ట్రేటు ఎంక్వయిరి ఫయిరింగ్‌లో జస్టిఫికేషన్ వున్నదా, ఆఫీసర్స్ పేస్ట్రీగా యాక్టు చేశారా, తప్పు చేశారా అనేది తెలుసుకోటానికి.

(శ్రీ) కె ప్రభాకరరావు :—ప్రజలకు తెలియాలి కదా. ఏ ప్రొవిజన్ క్రింద చేశారని అడుగుతున్నాను.

Sri C. V. K. Rao :—Under which rule is it not possible for the enquiry report to be placed on the Table? If the Government feels there is justification after magisterial enquiry, why should the Government try to get away from that ?

(శ్రీ) జె. వెంగళరావు :—మొత్తం మేజిస్ట్రేటు ఎంక్వయిరి రిపోర్టు అంతా ఇవ్వటానికి వీలులేదు. గవర్నమెంటుకు ఆ ప్రివిలేజ్ వుంది. జిస్టు కావాలంటే ఇవ్వగలను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—జిస్టు అయినా ఇవ్వండి.

(శ్రీ) జె. వెంగళరావు :—ఫయిరింగ్ జిస్టిఫయిడ్ అని ఆయన వ్రాశారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏమేమి జరిగిందనేది ముందు ఆర్గ్యూ చేస్తారు. చివరకు జస్టిఫయిడ్ అని వ్రాస్తారు. మాకు కావలసింది last sentence కాదు.

(శ్రీ) జె. వెంగళరావు :—మేజిస్ట్రేటు ఎంక్వయిరి ముందు లాయర్స్‌ను ఆర్గ్యూ చేయటానికి ఎలా చేయరు.

(శ్రీ) కె. గోవిందరావు :—మేజిస్ట్రేటు ఎంక్వయిరీలో వారికి తోచిన ఫైండిగ్స్ వారే ఇస్తారు. ఈ ప్రివిలేజి గవర్నమెంటుకు దేనివల్ల సంక్రమించిందో చెబుతారా ?

Sri J. Vengala Rao :—Under Sections 127 and 124 of the Indian Evidence Act such records are also of a confidential nature.

(శ్రీ) సి. వెంగయ్య (మార్కాపూర్) :— అసలు ఫయిరింగ్‌కు ఆర్డర్ ఇచ్చారా అన్నది మొదటి ప్రశ్న. ఎవరు కాల్చినా పోలీసు బుల్లెట్ తగిలిందని చెప్పటం సాంప్రదాయం అయింది. మేజిస్ట్రేటు ఎంక్వయిరీలలో ఎక్కడైనా ఫయిరింగ్ అన్‌జస్టిఫయిడ్ అని చెప్పిన సంఘటన వున్నదా?

(శ్రీ) జె. వెంగళరావు :— వారు కంథం విషయం అడుగుతున్నారు. అది వేరే ప్రశ్న.

(శ్రీ) ఎస్. వేమయ్య :—నేను ఆ ప్రదేశానికి వెళ్ళి చూశాను. బులెట్స్ హరిజన పాలానికి గోడలమీద కనబడుతున్నాయి. పల్లె దగ్గరకువచ్చి రెండుసార్లు ఫయిరింగ్ జరిపే పరిస్థితి ఎందుకు వచ్చింది? దానిని గురించి మీరిపోర్టులో ఏమైనా వున్నదా ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఒకచోట జరిగినప్పుడు ఒకరు చనిపోవటం, డిస్టర్బ్ కావటం, యింకా కళ్ళు తీరక మసీదు బజారు సెంటర్‌కు వెళ్ళి కొట్టు కొంటూ వుంటే అక్కడ కూడా ఫయిరింగ్ జరిగింది.

ARREST OF AGRICULTURAL LABOURERS DURING BANJAR LAND AGITATION

302—

*112 (2323) Q.—Sri S. Vemayya :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a number of agriculture labourers have been arrested at various places in Guntur, Krishna, Nellore, Warangal, Cuddapah, Adilabad and Medak districts during September, October, 1969 in connection with the banjar land agitation ;

(b) if so, the number of persons arrested at each place and number of persons convicted out of the same ; and

(c) whether lathi-charge was resorted to at any place during the above agitation ; if so, the number of persons injured at each place ?

Sri J. Vengala Rao :—(a) Yes Sir, except in Cuddapah, Nellore and Medak Districts.

(b)

District	Arrested	Convicted
ADILABAD		
Both P. S. limits.	125	—
Itcheda	40	—
Utnoor	9	—
	174	—
KRISHNA		
Nuzvid	87	87
Tiruvur	83	83
Challapalli	332	—
	502	170
GUNTUR		
Sattenapalli	117	117
Palnad (Gurzala)	130	127
Narasaraopet	113	—
Bapatla	464	285
Guntur Tq.	220	—
	1,044	529
WARANGAL		
Collectorate, Warangal.	265	216
Tahasil Office, Mahbubabad.	220	—
Tahsil Office Jangaon.	173	171
Tahsil Office, Narsampet.	159	—
	818	387

(c) No Sir, Second part of the question does not arise.

(శ్రీ) యస్. వేమయ్య :—అరస్టుచేసిన తరువాత వారిని వెంటనే మేజిస్ట్రేటు దగ్గరకు తీసుకని పోకుండా ఉంచడం వారికి భోజనం ఏర్పాట్లు చేయకపోవడంవలన ఇబ్బంది జరిగింది కొందరు వారు నిర్లక్ష్యంవలన చనిపోయినట్లు తమదృష్టికి వచ్చిందా?

(శ్రీ) జె. వెంగళరావు :—అలాంటిది ఏమీ మా దృష్టికి రాలేదు.

(శ్రీ) జి. శివయ్య (పుట్టూరు):—బంజరులాండ్స్ డిస్ట్రిబ్యూషను నిమిత్తం సత్యాగ్రహం చేస్తే అరస్టుచేశాం అన్నారు. ఏ పీరియడులో అరస్టు చేశారు? తరువాత బంజరులాండు విషయంలో ప్రభుత్వం జి.వో. ఇచ్చారా?

(శ్రీ) జె. వెంగళరావు :—ప్రభుత్వం ఎట్లాగ అరస్టు చేసింది శివయ్యగారికి తెలుసు. మార్క్సిస్టు పార్టీవారు భూములు ఆక్రమించమని ఉద్యమం లేవదీస్తే అరస్టు చేశారు.

(శ్రీ) జి. శివయ్య :—పీరియడ్ అఫ్ అరస్టుకు సబ్‌సిక్వెంటుగా ప్రభుత్వం జి.వో. ఇచ్చారా?

(శ్రీ) జె. వెంగళరావు :—ప్రభుత్వం జి.వో. ఇచ్చిన తరువాతకూడ కొంత జరిగింది. జి.వో. లో రిఫరెన్సు ఫారెస్టులను కొట్టమని ఆక్రమించమనిలేదు.

(శ్రీ) ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :—ఏ మాత్రం బంజరు భూమి వ్యవసాయ కార్మికులు ఆక్రమించారు?

(శ్రీ) జె. వెంగళరావు :—వ్యవసాయ కార్మికులు లేరు. ఆక్రమించడం లేదు. రిజర్వు ఫారెస్టులోకి చెట్లు నరకడం ప్రారంభించారు.

(శ్రీ) వి. సి. కేశవరావు :— బంజరు భూములు ఆక్రమించడంలో అరస్టు జరిగిందన్నారు. యీ బంజరు భూములన్ని ప్రభుత్వమే అగ్రికల్చరల్ లేబరుకు ఇస్తున్నారు. అటువంటప్పుడు అగ్రికల్చరల్ లేబరు బంజరు భూములు ఆక్రమిస్తే తప్పేమిటి? ఎందుకు అరస్టు చేశారు?

(శ్రీ) జె. వెంగళరావు:—తమ ఇల్లుగాని నా యిల్లుగాని కేశవరావుగారు దానంచేస్తే ఎట్లాగుంటుంది?

(శ్రీ) యన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—ఒకరిల్లు మరొకరు దానంచేసే ప్రశక్తి లేదు. పేదలకు భూములివ్వడం మా పాలసీ అని ప్రభుత్వం చెప్పినప్పుడు ఆ భూమిని వారే ఆక్రమించుకుంటే తప్పేముంది? దానికెందుకు అరస్టుచేయాలి? ఫారెస్టును ఆక్రమించి నందుకే అరస్టుచేశారా? బంజరు భూములు ఆక్రమించుకుంటె అరస్టు చేశారనడం యథార్థంకాదా?

(శ్రీ) జె. వెంగళరావు :—బంజరుభూములు పంచాలని ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రాం పెట్టి జి. వో. ఇచ్చారు. ఇది ఒక భూములకు కాదు. రాజకీయ పబ్బుకుబడికి యీ వ్యవహారమంతా జరిగింది. నిజంగా భూములు కాదు. రిజర్వు ఫారెస్టు కొట్టిస్తే అరస్టు చేశారు.

Sri G. Sivaiah:—I take strong objection to the hon. Minister's statement Sir. Does he think that they will agitate only for political reasons? He is most unjustified.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):—మంత్రిగారు రాజకీయ పలుకుబడికి చేశారన్నారు. వాస్తవమే. కాని బోర్డర్ ప్రాంతం కాబట్టి ముఖ్యంగా దున్నుకునే వారికి దక్కినప్పుడు అటు ఎంటిపుకాళ్ళు ఉపయోగపడుతుంది. అదేమయినా తమ దృష్టికి వచ్చిందా?

శ్రీ జె. వెంగళరావు :—ఇందులో ఏమీ లేదు. అర్హులయిన వారికి ఉద్యమం లేకుండానే పట్టాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. మొత్తం మీద అందరికీ పట్టాలు దొరుకుతాయి.

శ్రీ జి. వి. అప్పారావు (జామి):—మీరు ఏ పాలసీని అనుసరిస్తున్నారు. అధికారుల సహకారంతో ఈ బంజరు భూములన్నీ మీరు పంపిణీ చేసి ఆ విధంగా ప్రాబల్యం మీరు సంపాదించుకోవాలనా మీ ఉద్దేశం?

శ్రీ జె. వెంగళరావు:—బంజరు భూములు ఏమి చేయాలో అధికారుల ప్రాబల్యం లేదు. అది గవర్నమెంటు పాలసీ. దానిని అమలు చేయడం మా పని.

శ్రీ చావిలాల గోపాలకృష్ణారావు:—భూములు ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎప్పుడయితే ప్రారంభించారో పెద్ద రైతులు చిన్న రైతులను దోచుకొని భూములను స్వాధీనం చేసుకుని తమ పేర్లు వ్రాసుకుంటే గనుక వస్తుందని ప్రభుత్వం అనుకున్నప్పుడు అంతరుమందున్న వారిని సెర్చుడానికి పోలీసులను పంపించి వారిని కాపాడకపోతే పూనుకుంటే ఏ రాజకీయపార్టీ ప్రాబల్యం కాపాడినా ధనికుల ప్రాబల్యానికి ఉపయోగపడుతుంది. దానినుంచి ప్రభుత్వం తీసివేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ధనికుల రక్షణకు పోలీసులు ఉపయోగపడరని పోలీసు ఇస్తున్నాను. క్రాష్ ప్రోగ్రాం టి.పి.లో ఉన్నట్లుంది. దానిలో ఇల్లిగల్ ఆక్యుపేషనులోఉన్న భూములను స్వాధీనం తీసుకోవాలని ఉంది.

శ్రీ సి. వి. కె. రావు:—ఇప్పుడు అరస్టు అయినవారందరిని విడుదల చేశారా?

శ్రీ జె. వెంగళరావు :—చాలమంది విడుదలయిపోయి ఉంటారు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ఏ సంవత్సరాలనుంచి ఏ భూములు పంచాలనే నిబంధనం అయినా ఇంతవరకు ఎంతమంది స్వాధీనం చేసుకున్నారు అనే సందున వారు వెళ్ళి బంజరు ఆక్రమిస్తే అరస్టు చేశారే కాని, ఏ రుజువులు లేకుండా 20 సంవత్సరములనుంచి ఆక్రమించుకున్న భూస్వాముల విషయంలో ప్రభుత్వం ఏమిచేసింది ?

శ్రీ జె. వెంగళరావు :—రూల్సుప్రకారం ప్రొసీడు అవుతున్నారు.

శ్రీ ఆర్. మహానంద :—ఇప్పుడు క్రాష్ ప్రోగ్రాం ప్రకారం గవర్నమెంటు భూములు తహశీలుదారు ఉత్తర్వు లిచ్చినా పెద్ద రైతులు అడ్డగిస్తుంటే పోలీసు ఫోర్సు ఇమ్మంటే మాకు సంబంధం లేదన్నారు....

శ్రీ జె. వెంగళరావు :—తహశీలుదారుగాని ఆర్.డి.ఓ. గాని వ్రాస్తే తప్పకుండా పోలీసులు వెడతారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—సుంకరిగారు చాల చెబుతున్నారు. భూస్వాములకు బ్రిటిషరాజ్యంగా ప్రజాస్వామ్య రక్షణకు పోలీసులు

ఉపయోగపడుతున్నారన్నారు. నేను వారిదృష్టికి ఒక కేసుతెచ్చాను. నా కాన్‌స్టిట్యుయన్సీలో క్రాష్ ప్రోగ్రాం సందర్భంలో అక్కడుండె పెత్తందారులను తొలగించడానికి కార్మికులు వెడితే వారిని రానివ్వకుండా నానా భీభత్సంచేసి ఇప్పటికి భూస్వాములే పాలిస్తున్నారు. పోలీసులు భూస్వాములకే భయపడుతున్నారు కాని ప్రజాస్వామ్యానికి తోడ్పడడంలేదు. ఇని మార్చాలంటె చాలా చేయాలి ఊరికే మాట్లాడితే లాభంలేదు.

(శ్రీ) జె. వెంగళరావు :—రాజేశ్వరరావుగారు వారి కాన్‌స్టిట్యుయన్సీలో జరిగినవి నా దృష్టికి తెచ్చారు. యస్.పి. స్వయంగా వెళ్లాడు. కేసులు కోర్టులో ఉన్నవి.

(శ్రీ) యం. వెంకటనారాయణ :—నేలకొలది వందలకొలది దురాక్రమణ దారులను అరస్టుచేసే బదులు యీ అమాయకులను రెచ్చకొట్టి భూములమీదకు తోలే వారిని ముందుగా అరస్టుచేసి అమాయకులను విడుదలచేసే పద్ధతి కేరళలో ప్రవేశపెట్టారు. ఆ విధంగా చేస్తారా మన ప్రభుత్వంవారు ?

(శ్రీ) జె. వెంగళరావు:—ఉద్యమాలలోఉన్న గొప్పతనంఅదే. అమాయకులే దొరికిపోతారు.

(శ్రీ) మహమ్మద్ రజాబలి (ఖమ్మం) :—పేదలయడల ప్రభుత్వం ఇంత ఉదాశీనత చూపిస్తున్నప్పుడు ఒక చెట్టు నరికినందుకే ఇన్ని కేసులు పెట్టవలసిన అవసరం ఏముంది ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఒక చెట్టునరికినా రెండుచెట్లు నరికినా నేరము నేరమే.

(శ్రీ) యస్. వేమయ్య :—కన్‌విక్టు అయి జయిలుకు పంపించినతరువాత జయిలులో అశ్రద్ధవలన మెడికల్ ఎయిడు లేక చనిపోయినవారు ఎంతమంది ? నా దృష్టికి రాలేదన్నారు మేము కూడ ప్రకాశంగారికి.

(శ్రీ) జె. వెంగళరావు :—ఎవరూ చచ్చిపోలేదు. నా దగ్గర ఇన్‌ఫర్మేషను లేదు.

(శ్రీ) జి. శివయ్య :—యీ బంజరు లాండ్స్ అజిటేషను సెప్టెంబరు 69 అన్నారే ఇది వచ్చినతరువాత క్రాష్ ప్రోగ్రాం ఇంప్లిమెంటు చేశారా ? లేక అంతకుముందే జి.వో. ఇస్యు అయిందా ? యీ బంజరులాండ్సు అజిటేషను వచ్చిన తరువాత మీరుగాని క్రాష్ ప్రోగ్రాం జి.ఓ. ఇస్యు చేసినట్లయితే అంతకు ముందు అరస్టు అయిన వేలమంది అక్రమంగా అరస్టు అయినారుకదా. దానికి సమాధానం చెప్పండి.

(శ్రీ) జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు ఈ బంజరు ల్యాండ్స్ గురించి కమ్యూనిస్టుపార్టీవారు ఉద్యమం తీసినందువలన గవర్నమెంటు జి. ఓ. ఇస్యూ చేసిందంటె నేను ఒప్పుకోను.

(శ్రీ) జి. శివయ్య :—అది ఎప్పుడు ఆలోచనలోకి వచ్చింది, అజిటేషన్ తరువాతనే కదా ?

(శ్రీ కె. వెంకటరావు :— [illegible] చేయడానికి అదివరకే. కాని ఆ బిల్డింగ్ మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఉండవచ్చు.

GIRIJAN HOSTEL.

303 —

*511 (1996) Q.—Sri R. Mahananda :—Will the hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government propose to take over all the Girijan Hostels in the State ;

(b) if so, how many are there, running in each district and the strength of each ; and

(c) whether the Government will sanction boarding grants to all of these or will the Government take over the management of all these ?

The Minister for Social Welfare deputised the Chief Minister and Answered the Question. (Sri D. Perumallu) : (a) No Sir.

(b) and (c) Do not arise.

(శ్రీ ఆర్. మహానంద :—'ఎ'కు 'బి' అన్నారు. అయితే ఇప్పుడు అక్కడ సరిగా జరగడంలేదు. కాబట్టి గవర్నమెంటు టేకోవర్ చేస్తే బాగుంటుందని ప్రజలంటున్నారు. అది కన్సిడర్ చేస్తారా ?

(శ్రీ డి. పెరుమాళ్ళు :—ఇప్పటికే గవర్నమెంటు పరిధిలో [illegible] హాస్టల్సు 277 ఉన్నాయి. అవసరమైనచోట గవర్నమెంటు తీసుకోవడానికి [illegible] ఆలోచిస్తుంది.

(శ్రీ ఆర్. మహానంద : 'బి'కి జవాబు చెప్పలేదండి. How many are there running in each district and the strength of each? అనేదానికి జవాబు చెప్పలేదు.

Sri D. Perumallu : I will place the list on the Table of the House.

(శ్రీ వై. బుచ్చిరాయుడు (కొవ్వూరు):—ఇప్పుడు పరిశీలనలోవున్న హాస్టల్సు, గిరిజన హాస్టల్సు మన రాష్ట్రంలో చాలా మిస్-మేనేజ్‌మెంటు జరుగుతున్నాయని తెలిసి, ఇవన్నీ ప్రభుత్వమే మేనేజ్ చేయడానికి ఆలోచన చేస్తారా ?

(శ్రీ డి. పెరుమాళ్లు :—అంటే గవర్నమెంటు ఇని గ్రాడ్యుయల్‌గా తీసుకొని మేనేజ్ చేయాలని ఉద్దేశము ఉన్నది.

(శ్రీ సత్యనారాయణ:—ఈ ట్రైబల్ హాస్టల్సులో ఒక్కొక్క స్టూడెంటుకి ఎంత గ్రాంటు మంజూరు చేస్తున్నారు.

(శ్రీ డి. పెరుమాళ్లు :—ఒక బోర్డరుకు 20 రూపాయలవరకు ఇస్తున్నాము నెలకు.

ఒక గౌరవసభ్యుడు:—మా జిల్లాలో హాస్టల్సులో ఒకటికూడా గవర్నమెంటు హాస్టలులేదు. 1, 2 పెట్టడానికి ప్రపోజల్ ఉన్నదా? ఉంటే ఎప్పుడు పెట్టడానికి వీలు అవుతుంది ? ఎప్పుడు పెడతారు ?

(శ్రీ డి. పెరుమాళ్ళు :—హాస్టల్సు ఎక్కడ అయితే అవసరం ఉంటుందో అక్కడ అని పరిశీలనచేసి అక్కడ ఇవ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది.

(శ్రీ చంద్రశేఖర రెడ్డి :—ఇప్పుడు ఏవైతే ప్రయివేటు సంస్థలు ఈ హాస్టల్సు నడుపుతున్నాయో, వాళ్ళు ఈ ఇచ్చే 20 రూపాయలు చాలక ఊర్లలో చందాలు, జొన్నలు వసూలు వేసుకొని వారు ఇప్పుడు ప్రభుత్వము తరఫుననుంచి నడిపే పరిస్థితిలో ఈ చందాలు వసూలు చేసే బాధ్యత ఎవరు వహిస్తారో చెప్పుతారా ?

(శ్రీ డి. పెరుమాళ్ళు :—గిరిజన హాస్టల్సుకు కూడా ఇప్పుడు మెడ్యూలు హాస్టల్సుకు వలె 25 రూపాయలు మంజూరు చేయాలనే ఉద్దేశం ఉన్నది. తప్పకుండా 25 రూపాయలు మంజూరు చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నారు.

(శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల) :—గవర్నమెంటు హాస్టలులో ఉన్న పిల్లవాళ్ళకు ప్రతిఒకరికి ఎంతెంత ఇస్తున్నారు ? తరువాత సబ్సిడీ హాస్టల్సులో ఉన్న పిల్లవాళ్లకు ఎంతెంత ఇస్తున్నారు. ఈ రెండిటికిగల వ్యత్యాసము ఎంత ?

(శ్రీ డి. పెరుమాళ్ళు :—వ్యత్యాసము ఇందులో ఏమీలేదండి. సబ్సిడీ హాస్టల్సు గవర్నమెంటు ఇచ్చేది ఇంత అని ఉంటుంది. తక్కినది ఏమో చందాలు వేసుకొని నడపాలని ఉద్దేశము.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు ఈ గవర్నమెంటు హాస్టల్సుకు ఇచ్చేది. సబ్సిడీ హాస్టలుకు బోర్డింగు గ్రాంటు ఒకటేనా అసలు మీరు కేవలము సబ్సిడీ అనే పేరు పేడితే, అది కేవలము వ్యాపారము పర్పస్‌కు ఉపయోగించుకొని, పదో పదిహేనో మిగిలించుకొంటున్నారు. ప్రతి సబ్సిడీ హాస్టలులో కూడా. అందువల్ల గవర్నమెంటుకువచ్చే అదనపు నష్టము ఏమీలేదు కాబట్టి, వీటన్నింటిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొంటే ఆ పిల్లలకు కొంత అన్నము దొరుకుతుంది. కాబట్టి వీటిని గవర్నమెంటు స్వాధీనము చేసుకొంటారా ?

(శ్రీ డి. పెరుమాళ్ళు :—ప్రభుత్వము ఇచ్చేటటువంటి బోర్డింగు గ్రాంట్సు చాలదండి. మిగిలించుకోడానికి అవకాశము లేదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అసలు మీరు గవర్నమెంటు హాస్టల్సులో ఎంత పెట్టగలుగుతారో అంత సబ్సిడీ హాస్టల్సులో కూడా పెట్టగలుగుతారు. కేవలం హౌసు రెంట్‌లో మాత్రమే డిఫరెన్సు ఉన్నది. అంతమాత్రముచేత సబ్సిడీ అంటే హౌసు రెంట్ పోను, ఇంకా మిగిలించుకొంటున్నారు.

(శ్రీ డి. పెరుమాళ్ళు :—ఆ సబ్సిడీ హాస్టల్సు ఇంకా పెంచు చేయాలని ఉద్దేశము ఉన్నది. అది గ్రాడ్యుయల్‌గా చేయాలని. ప్రస్తుతము ఆర్థిక పరిస్థితులు బాగలేవు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను అడిగింది, ఈ సబ్సిడైజ్‌డ్ హాస్టల్సుకు, ప్రభుత్వ హాస్టల్సుకు ఒకే రకమైన బోర్డింగు గ్రాంట్సు ఇస్తున్నారా ? దీంట్లో మిగిలించుకొంటున్నారు. ఆ మిగిలించుకొనే ఆ బాధనుంచి విద్యార్థులను తప్పించడానికి ప్రభుత్వము వాటిని స్వాధీనము చేసుకొనే విషయము ఆలోచిస్తుందా ?

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE—VIDE ANSWER TO L. A. Q. *No. 6904 (Std.) [*304]

District-wise particulars of the Production-cum Training Centres for the Welfare of Scheduled Tribes in the State of Andhra Pradesh.

Location of the Centre.	Nature of the T. C. P. C.	No. of trainees during 67-69.	Trade in which Training was given.	Qualifications required.	Remarks
(1)	(2)	(3)	(4)	(5)	(6)
		SRI KAKULAM DISTRICT PACHIPENTA SAMITHI			
1. Kurukutti	Bamboo and Rattan Centre.	11	Training in production of cane articles.	No Qualifications.	Expenditure met from tribal development funds.
		BHADRAGIRI SAMITHI			
2. Manda	Horn Product Training Centre.	9	Training in preparation of articles with Horn like combs etc.	Tribal youths abcve 15 years	Closed with effect from
3. Gumma	Pottary Training-cum-Production Centre.	12	Preparation of Pottery with clay.	-do-	-do- 1:- 2-67 for
4. P. Amity	Bamboo and Rattan-cum-Production Training Centre.	10	Preparation of articles with Bamboo rattan	-do-	want of funds. -d:-
5. Gumma	Adda leaf plate making Training (wo-cum-Production men) Centre.	10	Preparation of Adda leaves	-do-	-do-
6. P.Levidi	T. C. P. C.	10	Training of leather	-do-	-do-
7. Gumm-alaxmi-Puram	Common facility Centre.	—	Facilities are provided to the Artisans to attend C. F. C. and to utilise the improved implements ia carpentary and Blocksmithy with the guidence of the Trainir g Demonstrator.	-do-	Closed with effect from 30-9-68 for want of funds.

8.	P. Amity	Dress Making Centre (Women.)	15	Sewing and Training of coton garments.	–do–	Closed with effect from 15-12-67
				SEETHAMPET SAMITHI		
9.	Kadagandi	Sisal Fibre products.	12	Training in extraction of Sisal fibre.	Age between 16 to 35 years. Preference to educated tribals and previous experience in the Trade	Functioning.
				VISAKHAPATNAM DISTRICT ARAKU SAMITHI		
1.	Araku	Carpentary Training-cum-Production Centre,	11	Training in Carpentary	No qualification.	Grant-in-aid from industries department
				PADERU SAMITHI		
2.	Paderu	Carpentary Training-cum Production Centre.	12	Training in Carpentary	No qualification, but the trainees should attain the age of 18 years.	Grants-in-aid from industries department.
3.	Paderu	Pottary and Brick making Training Centre.	12	Pottary and brick making.		
4.	Paderu	Spinning and Weaving Centre.	12	Spinning and weaving		
5.	Paderu	Fruit Ganning Demonstration Centre	—	Fruit canning training.	—	Expenditure met from tribal development funds.

(1)	(2)	(3)	(4)	(5)	(6)
		KOYYURU SAMITHI			
6. Koyyuru	Servicing-cum-Production Centre in the manufacture of steel trunk etc.	10	Training in Manufacture of steel tunks and agricultural implements.	Candidate should attain 18 years of age and should know how to read and write.	Expenditure met from tribal development funds
		KILAGADA SAMITHI			
7. Kilagada	Bamboo and Rattan Training Centre	9	Training in bamboo and rattan.	No qualifications	
		EAST GODAVARI DISTICT ADDATEEGALA SAMITHI			
1. Nellipudi	Training-cum-Production Centre.	6	Training in tanning	No qualifications	Expenditure met from tribal development funds.
2. Rayapalli	Bamboo and Basket making Centre.	6	Training in bamboo and basket making.	-do-	-do-
		WEST GODAVARI DISTRICT POLAVARAM SAMITHI			
1. Repallewada	Demonstration-cum-Training Unit in bamboo and lattan products.	7	Training in bamboo and rattan.	-do-	-do-
2. Pragadapalli	Carpentary Training-cum-Production Centre.	16	Training in carpentary	-do-	Finansed from social welfare grant of state industries department.

BUTTAYAGUDEM SAMITHI

3.	Buttaya gudem	Tanning Centre.	10	Training in leather training.		Expenditure met from tribal development funds.
4.	–do–	Bamboo and Rattan Centre.	10	Training to weave plastic cane to the chairs, cots etc.	–do–	–do–

KHAMMAM DISTRICT

ASWARAOPET SAMITHI

1.	Narayana puram.	Rural Community Work shop	10	Carpentary	Knowledge in Carpentary.	Expenditure met from tribal development funds.
2.	Aswaraopet	Rural Community workshop	10	..		
3.	–do–	Demonsfration-cum-training centre in banboo and rattan cane products		..		
4.	–do–	Peripatatic demonstration Unit in village pottary	10	..		
5	Musti banda	Peripatetic demonstration Unit in tape weaving	10	..		
6.	Aswarao-peta	Training-cum-demonstration centres in fruits and vegetables	10	..		

BHADRACHALAM SAMITHI

7.	Bhadra-chalam	Demonstration-cum-training centre in bamboo 7 rattan products	10	Training in bamboo and cane work.	Trainees have to know reading and writing.	Met from R.A. C. I. funds of Samithi.
8.	–do–	Demonstration-cum-training centre	8	Training in leather taining.	–do–	Closed with effect from 1-7-68

(1)	(2)	(3)	(4)	(5)	(6)
			KHANAVARAM SAMITHI		
9. Chatti	Palm leaf production centre.	10	Palm leaf training.	No qualifications.	Not functioning at present
10 Kutur	Bamboo and rattan cane centre.	10	Training in bamboo and rattan cane.	No qualifications.	Tribal development funds.
			ADILABAD DISTRICT UTNOOR SAMITHI		
1. Utnoor	Production -cum-training centre.	14	Training in carpentary, black-samithy, handloom and pottery.	No qualifications.	Met from the funds of industries department

Sd/-

LOSS DUE TO HEAVY RAINS IN OCTOBER 1969

305—

*396 (2296) Q.—Sarvasri S Vemayya, K. Govinda Rao, Agarala Eswara Reddy (Tirupathi), R. Satyanarayana Raju, Y. Chennayya (Repalle), P. Sanyasi Rao (Visakhapatnam) and Y. Venkata Rao (Vemur):-Will the Hon. Minister for Revenue be pleased to state:

(a) the estimated loss due to heavy rains and floods in the State during the second fort-night of October, 1969;

(b) (i) number of persons died;

(ii) number of animals died;

(iii) number of tanks breached;

(iv) number of roads damaged; and

(v) extent of crop damaged in each district; and

(c) the nature of relief measures taken to help the cyclone affected people in each district?

The Minister for Revenue (Sri P. Thimma Reddy):—Clause (a), (b) and (c) A statement showing the estimated loss due to heavy rains in the second fortnight of October, 1969 and the relief measures undertaken in the affected districts is placed on the table of the house.

(Statement)

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE IN REPLY TO THE STARRED Q. NO. 2296 [* 305]

Name of the district.	No. of persons died.	No. of animals died.	No. of tanks breached.	No. of roads damaged.	Extent of crop damaged.	Total estimate of damage.	Relief measures under taken.
1	2	3	4	5	6	7	8
						Rs.	
Nellore	3	nil	336	133	Paddy 20,400 Acres Tobacco 200 ,,	74 lakhs	A sum of Rs. 1,69,530 was distributed to the persons whose houses were damaged besides rice and millets were distributed to the victims in Sullurpet and Guduru taluks.
Krishna	8	1144	10	178	Paddy 1,69,000 Acs. Other crop 9,644 ,,	658 lakhs	Relief was given to the damaged houses and the displaced persons were evacuated and 241 quintals of rice was distributed.
Chittoor	nil	14	82	2	Crop 110.9 Acs.	6 lakhs	Monetary relief to the persons whose houses were collapsed was paid. Grant of loans to 125 persons whose lands were affected is being examined.
Guntur	8	92	12	118	Crop 1,33,088 Acs.	850 lakhs	Free food was distributed to the flood victims besides free distribution of cloth. Ex-gratia payments were made amounting to Rs. 3 lakhs. Public Health measures were undertaken. Damaged roads were repaired. Loans were granted to the affected persons according to rules.

In so far as Medak, Khammam, Nalgonda, Karimnagar, Anantapur, Mahaboobnagar, Warangal, Nizamabad, East Godavari, Kurnool, Cuddapah, Visakhapatnam, Adilabad, Hyderabad, West Godavari, and Srikakulam districts are concerned, they were not affected due to rains during second fortnight of October, 1969.

(శ్రీ ఎస్. వేమయ్య :— ఇచ్చిన డబ్బు చాలా తక్కువగా వుంది కనుక, అది చాలదు కనుక యింకా ఎడిషినల్‌గా ఇవ్వటానికి ఆలోచిస్తారా? చనిపోయిన వారి తరపు బంధువులకు ఇచ్చినట్లు కన్పించటం లేదు. వారికి అందేటట్లు చూస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇచ్చిన డబ్బు చాలని మాట వాస్తవమే. ఒక్క సారి కాక మళ్లీ వర్షాలు వచ్చి బాగా దెబ్బ తిన్నాయి. బహుశా గౌరవసభ్యులు నెల్లూరు గురించి చెబుతున్నారనుకొంటాను. కేంద్రం డబ్బు లమ్‌సమ్‌గా ఇచ్చి నష్టం జరిగినచోట సర్దుబాటు చేయమన్నారు. సర్దుబాటు చేయటం జరిగింది. యింకా చేయటానికి ప్రయత్నిస్తున్నాము. చనిపోయినవారి బంధువులకు ఇవ్వకపోతే పరిశీలనచేస్తాను. I will find out and ask them to look into it.

(శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— నవంబరులో వచ్చిన తుఫాను సందర్భంలో లోన్స్ వగైరా ఇస్తున్నాం. అక్టోబరులో వచ్చిన సందర్భంలో ఇవ్వటం లేదు. వారికి కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—పోయిన సంవత్సరం దురదృష్టకరమైనది. May లో వచ్చింది, అక్టోబరులో వచ్చింది. నవంబరులో వచ్చింది, డిసెంబరులో వచ్చింది. అన్నిటికి కలిపి లోన్స్ ఇస్తే పోతుందేమోననిపించేటట్లు తుఫాను వచ్చింది. దీనిలో ఒక ఇబ్బంది వుంది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బు వల్ల విస్తారంగా సహాయం చేయటానికి అవకాశం దొరికింది. కాని రాష్ట్రప్రభుత్వము నుండి హెచ్చుగా ఇవ్వలేకపోయాము. అందువల్ల కొంతమందికి అప్పులు ఇచ్చే సౌకర్యం కలుగకపోయి వుండవచ్చు.

(శ్రీ పి. కోటయ్య (చీరాల) — అక్టోబరు, డిసెంబరుకు సంబంధించినంత వరకు సహాయం చేస్తామని చెప్పారు కాని actual గా ఇంతవరకు సహాయము దొరకలేదు. రోడ్లకు కాని, మిగిలిన damaged works కు కాని ఇచ్చిన డబ్బు మార్చి లోపల ఖర్చు కావాలి. ఖర్చు కాకపోతే అది లాప్స్ అవుతుంది. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో వర్షాలు కురవటం వల్ల జనవరిలో పనులు ప్రారంభించారు. మార్చిలోపల పనులు పూర్తి అయ్యేట్లు లేవు గనుక జూన్ వరకు పొడిగించి పనులు పూర్తి అయ్యేట్లు చూస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— అటువంటి ఇబ్బంది వుందని ఉద్యోగులు ప్రభుత్వ notice కు తీసుకువస్తే we are taking necessary steps to see that these difficulties are not there.

(శ్రీ వై. వెంకట్రావు:— మే, అక్టోబరు, నవంబరులలో వచ్చిన తుఫాను వల్ల రైతులు బాగా దెబ్బ తిని ధాన్యం అమ్ముకొనే పరిస్థితిలో కూడా లేకుండా వున్నారు. వారికి మార్కెటింగ్ సదుపాయాలు కలుగచేస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఆ విషయంలో సివిల్ సప్లయిస్ మంత్రిగారు చాలా శ్రద్ధ తీసికొన్నారు. హైదరాబాదులో రేషను తీసేసిన తరువాత ఇక్కడకు ధాన్యం తీసుకురావటానికి ప్రయత్నం చేసినట్లు విన్నాను. కలర్డ్ రైస్‌కు మన స్టేటులో అమ్మకం లేదు. ఇతర స్టేట్సులో అమ్మాలి. దాని గురించి మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో మాట్లాడాలి.

(శ్రీ వై. వెంకటాద్రి:— కలర్డ్ రైస్ ప్రొక్యూర్‌మెంటు అథారిటీస్ కూడా తీసికోవటంలేదు.

Sri P. Thimma Reddy:— I will take it to the notice of the Minister.

(శ్రీ మహమ్మద్ రజబలి:— కర్నూలు జిల్లాలో 68 గ్రామాలలో పీవర్స్ నష్టపడినట్లు లిస్ట్ కలెక్టరుకు పంపటం జరిగింది కాని ఇండివిడ్యువల్ పిటిషన్స్ రాలేదని వారెవరికీ ఇవ్వలేదు. కలెక్టరుగారు మా దగ్గర staff లేదుకనుక మేము సహాయం చేయలేకపోతున్నాం అని చెప్పటం వల్ల డబ్బు సరెండర్ చేసే అవకాశం వుంది కనుక దీనిగురించి ఏమిచేస్తారు?

Sri P. Thimma Reddy:— I will see if any money has been allotted for any particular purpose and if it has not been used. That is a serious matter. I will see that the allotted money is not withdrawn or lapsed.

(శ్రీ యం. వెంకటనారాయణ (ఏలూరు):— రిలీఫ్‌కు లక్షల రూపాయలు ఇస్తున్నారు కాని అది మునిసిపాలిటీలకు రావటంలేదు. ఏలూరు మునిసిపాలిటికి 20 లక్షలు నష్టం జరిగినా దానికి ఏమీరాలేదు జిల్లా పరిషత్తులకు 1500, R&B కి 30 వేలు ఇలా ఇస్తున్నారు కాని మా మునిసిపాలిటీకి ఒక్కపైసా ఇవ్వలేదు.

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఎక్కడెక్కడ అవసరమో అక్కడ సహాయము చేయవలసిందని చెప్పారు. ఎక్కడెక్కడ ఎంతఇచ్చారో తెలియదు. It depends upon the intensity of the trouble and so on. మునిసిపాలిటీలు చాలా దెబ్బతిన్నాయి. పిండికొద్ది రొట్టె, ఇవ్వగలిగినంత ఇస్తున్నాము.

(శ్రీ పి. సన్యాసిరావు:— ఈ సహాయం ఒక బిల్లాకు ఒకమాదిరి యింకో జిల్లాకు యింకోమాదిరి చేయమని ప్రభుత్వం ఉత్తర్వులేమైనా ఇచ్చిందా? ఇండ్లు కూలిపోతే 150 రూపాయలు ఇవ్వమని తాఖీదు ఇచ్చారు. విశాఖజిల్లాలో 50 రూపాయలు ఇవ్వటం జరిగింది. ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం అమలుజరపాలని ప్రభుత్వం ఆదేశిస్తుందా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— కొన్ని జిల్లాలలో తుఫాను పెచ్చుగా వచ్చింది, మా జిల్లాలలో పెచ్చుగా రాలేదు అంటే ఏమి చెప్పాలి?

(శ్రీ పి. సన్యాసిరావు:— ఇండ్లు కూలిపోయినవారికి 150 రూపాయలు ఇవ్వమన్నారు. విశాఖపట్టణం జిల్లాలో 50 రూపాయలు ఇస్తున్నారు. అలాగే ఇవ్వమని సూచన ఇచ్చారా? అక్కడ కూడా 150 రూపాయలు ఇవ్వటానికి ప్రయత్నిస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:— నష్టాన్ని బట్టి కొందరికి పెచ్చుగా ఇవ్వటం, కొందరికి తక్కువగా ఇవ్వటం జరుగుతూ వుంటుంది. ఎక్కడైనా ఇవ్వటంలో పెచ్చు తగ్గలు వుండి వుండవచ్చు. That depends upon the officers capacity to understand the situation. మేము ఇవ్వగలిగినంత ఇచ్చాము. అ చాలలేదని కూడా మనవిచేస్తున్నాను

(శ్రీ) ఎం. చిననాగయ్య (పత్తిపాడు) :—అసలు నష్టపడినవారికి అందటం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. కనుక సహాయం చేయటం గురించి నిర్దిష్టమైన సూచనలు కలెక్టరుగారికి చేస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—ప్రజాప్రతినిధులు జిల్లాలలో తిరిగి సక్రమముగా జరిగేటట్లు చూడవచ్చు ఎక్కడైనా లోపాలు వుంటే మా దృష్టికి తీసుకువస్తే సవరిస్తాము.

(శ్రీ) కె. గోవిందరావు :—అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చిన తుఫాను వల్ల కలిగిన నష్టం వివరాలు టేబుల్ మీద పెట్టలేదు. వాటికి సంబంధించి జోన్స్ ఏర్పాటు చేశారు. జోన్స్ ఏర్పాటు చేయటానికి క్రైటీరియా ఏమి నిర్ణయించారో చెబుతారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—కాకినాడలో దీనికి సంబంధించి సమావేశం జరిగింది. ఉద్యోగులందరు ఆల్ డిపార్టుమెంట్ హెడ్స్ అక్కడకు వచ్చినారు వివరాలు సేకరించిన తరువాతనే అక్కడ సమావేశం జరిగింది వీలైనంతమంది శాసనసభ్యులు ఆ సభలో పాల్గొన్నారు జోన్స్ ఫిక్స్ చేయడం జరిగింది. ఫైడల్ వేవ్ వచ్చిపోయినవి నం॥ 1 జోన్‌గా పెట్టారు. దాని తరువాత కొంచెం తక్కువ ఉన్నది రెండవ జోన్. ఆ తరువాత మూడవ జోన్ అనిచెప్పినారు. ఫస్టు జోన్‌లో జరిగినంత డామేజ్ సెకండ్ జోన్‌లో జరిగింది. అంతడామేజ్ కొన్నిచోట్ల మూడవ జోన్‌లో కూడ జరిగింది కొవ్వూరు తాలూకాలో చెట్లు చేమలు తోటలు చాల చారుణంగా దెబ్బతిన్నాయి. కమర్షియల్ క్రాప్స్, టొబాకో, టర్‌మరిక్ యివన్నీ చాల దెబ్బతిన్నాయి. జరిగిన ప్రమాదాన్ని అందాజ్‌గా నిర్ణయాలు చేసినాము. మాది అంత ప్రమాదంగా యున్నది, మాది అంత ప్రమాదంగా యున్నదని చెప్పడంలో తప్పు ఏమీ లేదు. ప్రభుత్వం యివన్నీ ఆలోచిస్తున్నది. కాకినాడ, అమలాపురం, రాజోలు భీమవరం, తణుకు ఇవన్నీ చూచి ఆంధ్రదేశం నాశనం అయిపోయిందనుకొన్నాము. నర్సాపురం నేను రాలేదు. ముఖ్యమంత్రిగారు వచ్చారు గవర్నమెంటే కదలిపోయింది అక్కడికి అంతా మూచి అనకాపల్లికి వస్తే దేవుడు యింకా కొంచెం దయ ఆంధ్రదేశం మీద చూపించాడు అనుకొన్నాము. రాయలసీమవారు ప్రపంచం అంతా వీళ్ళదే కష్టం అనుకుంటారు సర్కార్సు వాళ్లు అనుకుంటారు, ప్రపంచంలోకంతా వీళ్ళదే కష్టం అనుకుంటారు. తెలంగాణావారు చెప్పనవసరంలేదు. ఇంత కష్టాలు యింకెక్కడాలేవు అనుకుంటారు. రాష్ట్రమంతటా నలుమూలలు ప్రతి ఒక్కరు చూచేటట్లుగా ఉంటే ఒకరి మీద ఒకరికి సద్భావం ఏర్పడుతుంది. అని నాకు అనిపిస్తున్నది. నిజంగా ఆ ఫ్లడ్స్‌లో, తుఫాన్‌లో చూచేటట్లుగా ఉంటే మహాదారుణం జరిగింది. కాని అనకాపల్లిలోమట్టుకు అదృష్టం చేసిన ఎం.ఎల్.ఏ.లు ఉన్నారు. ప్రమాదం అంత ఎక్కువగా లేదు.

(శ్రీ) కె. గోవిందరావు :—జోన్స్ ఫిక్స్ చేయడంలో జోన్ 2 లో ఎక్కువ నష్టం జరిగింది. జోన్ 1 లో ఏరకమైన నష్టం లేకుండా ఫైడల్ వేవ్ వచ్చినది, దానికి ఒక దానికి ప్రత్యేకంగా పొలం కోసం, ఒక పెద్ద మనిషి కోసం పెట్టుకొని మాకు అదంతా లంటకట్టడం ఎందుకు?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. జోన్ 2లో జరిగిన మాట వాస్తవమే. I have made myself very clear. It might have been done in Zone 2. But not in Zone 1. అంతే గాని జోన్ 1లో జరగలేదు. ఒక పెద్ద మనిషికోసం అనే మాట న్యాయంకాదు. ఆ పెద్ద మనిషి ఎవరైనా కావచ్చుగాక. ఒక మనిషి కోసం చేస్తున్నది అనడం మటుకు న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎ. ఈశ్వరరెడ్డి :—(శ్రీ)కాకుళం జిల్లాలో సైక్లోన్‌వల్ల దెబ్బతిన్న ప్రాంతాలు ఎక్కువ. కరువువల్ల దెబ్బతిన్న ప్రాంతాలు ఎక్కువ. ఎంతో నష్టం జరిగింది. ఇంటికి ఒకటికి 50 రూపాయలు యిచ్చాము అన్నాడు. తక్కువ నష్టం అయిన దానికి ఎక్కువ డబ్బు యివ్వడం జరిగింది. ఎక్కువ నష్టం అయిన దానికి తక్కువ డబ్బు యివ్వడం జరిగింది. నాది హరిశ్చంద్రపురం నియోజక వర్గం. 6 సంవత్సరాలుగా కరువుతో దెబ్బతింటున్నది. 150 గ్రామాలు గాలి వానకు దెబ్బతిన్నాయి. అయినా శిస్తులు కలెక్ట్ చేస్తున్నారు. సైక్లోన్, కరువువల్ల దెబ్బతిన్న ప్రాంతాలను అయినా ఈ సంవత్సరం పోస్ట్‌పోన్ చేస్తే తప్ప గత్యంతరంలేదు. రెవెన్యూ మంత్రిగారు దానిని గురించి ఆలోచన చేస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—(శ్రీ)కాకుళం జిల్లాలో మొట్టమొదట బాధలు ప్రారంభం అయినాయి. ఉద్దానం పరియా, సోంపేట, ఇచ్ఛాపురం, కొత్తళి ఆ ప్రాంతాలలో మహా ప్రమాదంగా వచ్చినది. దానికి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల దాకా సహాయం చేసినది ఎక్కువ నష్టపడిన వారికి తక్కువ యిచ్చినారు. తక్కువ నష్టపడిన వారికి ఎక్కువ ఇచ్చినారు. అది మానవులలో ఉండే సహజమైన లోపం. ఉద్యోగస్థుల మీద పడతాము. ఈ ఉద్యోగస్థులను చేయనివ్వడంలేదు. ప్రక్కన ప్రజా ప్రతినిధులుకూడ చేరి ఇక్కడ చాల ఉన్నది, ఇక్కడ చాల ఉన్నది అని చెప్పడంవల్ల ఒక్కొక్క తూరి ఆ ఫోర్సు ఆఫ్ అగ్గ్రెమెంట్‌తో కొన్ని తావుల, తక్కువ ఉన్నవారికి ఎక్కువ ఇవ్వడం, ఎక్కువ ఉన్న వారికి తక్కువ ఇవ్వడం జరుగుతూయున్నది. అది మనమందరం చింతించవలసిన విషయం. ఇంకా కొంచెం బాగా జరిగితే బాగాఉండును. నష్టపడిన ప్రాంతాలలో పన్నులు ఈ సంవత్సరం వసూలు చేయడం తగునా, లేక పోస్ట్‌పోన్ చేస్తే దానికి అవకాశం ఉంటుందా అని చెప్పినారు. అది మంచి సలహా. నేను మరొక తూరి కలెక్టరులను బోర్డు మెంబరును సెక్రటరిని, ఫామిన్ కమిషనర్‌ను యోచన చేయమని, కలెక్టరుతో మాట్లాడి ఏ ఏ ప్రాంతాలలో రైతులకు వెంటనే పన్నులు యిచ్చేదానికి కష్టం ఉంటుందో దానిని పరిశీలన చేయమని చెపుతాను.

(శ్రీ) మహమ్మద్ రఫబలి :—మూడు సైక్లోన్‌లు వచ్చినప్పటికి సహాయక చర్యలు ఏవైతే తీసుకొన్నారో వాటికి డబ్బును రహస్యంగా పంపకం చేయమని ప్రభుత్వం ఆదేశాలు యిచ్చినదా? పంచివటువంటి డబ్బు విషయంలో కలెక్టర్లను, మంత్రులను పదే పదే అడిగినా ఆ పట్టికలను విలేజ్‌వైజ్ లోన్స్ యిచ్చినా, నగరు యిచ్చినా, గ్రాంట్స్ యిచ్చినా ఏది యిచ్చినా దానిని బహిర్గతం చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకకు పోతున్నదో తెలియిస్తారా?

Sri P. Thimma Reddy :—We have not kept anything under secret. There is nothing like secret circulars or instructions. ఇవ్వ గలిగిన సహాయం యిచ్చినాము. ఎంత మందికి యిచ్చాలో అంత మందికి న్యాయబద్దంగా ఉండేటట్లు పంపకం చేయమని చెప్పాము. ప్రజలకు వచ్చిన కష్టానికి నష్టానికి సహాయ పడగలిగింది. తగినంతగా ఇతరమైన కారణాలవల్ల మేము యివ్వలేకపోయినామని బాధ మటుకు మేము వ్యక్తం చేస్తున్నాము.

(శ్రీ మహమ్మద్ రజబలి :—మధ్య దళారీలు, తాసీల్దారులను లోబరచు కొని తిన్నటువంటి ఘటనలు అనేకం ఉన్నాయి.

Sri P. Thimma Reddy:—It is not late. Even now, you can pass on some details to me. I will see that immediate action is instituted

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పుడు యిచ్చినదానిలో Paddy నెల్లూరు జిల్లాలో 20 వేల ఎకరాలు, టొబాకో 200 ఎకరాలు అన్నారు. కృష్ణా జిల్లాలో 1,69,000 ఎకరాలు. దానివల్ల నష్టం 688 లక్షలు. గుంటూరు జిల్లాలో 1,33,088 ఎకరాలు, పంట అంతా నష్టపడిపోయిందని, దాదాపుగా 850 లక్షలు రూపాయలు నష్టం వచ్చినదని ప్రభుత్వ అంచనా చెపుతున్నది. వాళ్ళు ఫిస్తు యివ్వలేదు. రెమిషన్ అయినా యిప్పిస్తారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది. It does not mean that it is completely lost. Affected may be 10 per cent, 20 per cent, 30 per cent, 40 per cent, 90 per cent. ఈ భూమికి యింతే ఆదాయం వస్తుందా, యింకా ఎక్కువ ఆదాయం వస్తుందా అనేది కూడ ఉన్నది. If it is within the purview of the remission levels, certainly, remission will be given.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— దీంట్లో వచ్చిన చిక్కు యిదే ; కలెక్టరుగారిని అడిగితే గవర్నమెంటునుండి రావాలి అంటారు. ఇక్కడ మినిష్టర్సును అడిగితే.....

Sri P. Thimma Reddy :— There are definite rules to give remission if it falls within the remission rules. They are bound to give remission.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—క్రాప్ గురించి రిపోర్టు వ్రాయ మన్నారా ? లేదు. ఇంతవరకూ అక్కడ నుండి పంపించలేదు. యిక్కడ నుంచి ఏమీ పంపించలేదు. డామేజ్ మాత్రం అక్కడ జరిగిపోతున్నది.

Sri P. Thimma Reddy : —There are clear rules that when any crop is damaged by flood or for want of water or by any other calamity, they will certainly get the remission.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఒక లక్ష ఎకరాలకు నష్టపడడం జరిగింది ; ఎకరానికి 850 రూపాయిలు నష్టం జరిగిందని వారి లెక్కలలో చెబుతున్నారు ; ఇంకా ఎక్కువే నష్టపడడం జరిగింది. ఆ ఎస్టిమేట్స్ సరిగా యివ్వగలరా ? ఎందుకని ఎస్టిమేట్స్ సరిగా ఎక్కడ నుండి యివ్వడం లేదు ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—నాకు తెలియదు. ఎక్కడ ఎస్టిమేట్ యివ్వ లేదో. గౌరవసభ్యులకు ఎస్టిమేట్ యివ్వలేదనే అభిప్రాయం వున్నట్లుగా కనబడుతున్నది. I will verify, Sir.

(శ్రీ) సి. జంగారెడ్డి :—ఈ స్టేట్‌మెంట్‌లో పసుపులేమీ చనిపోలేదన్నారు. రెండవసారి స్లైక్లోన్‌లో కొన్నివేల గొర్రెలు చనిపోయినవి. లోకల్ ఎం. ఎల్. ఏస్. సమితి ప్రెసిడెంట్స్ రిపోర్టు, యివ్వడం జరిగింది దానిని పట్టించుకున్నవాగులేరు. ఖమ్మం జిల్లాలో రెండుసార్లు—మేలోను, నవంబరులోను తుఫాను వచ్చినప్పుడు ఎంత డామేజ్ జరిగిందో విచారించారా? నవంబరులో వచ్చిన దానికి అక్కడ వున్న ఎసిస్టెంట్ ఇంజినీర్స్ గండ్లు ఎక్కడా పడలేదని స్టేట్‌మెంట్ యిచ్చారు. వాటిపై విచారణ జరుపుతారా?

Sri P. Thimma Reddy :—I will call for the details.

(శ్రీ) కె. రామనాధం (ముదినేపల్లి) :—కృష్ణా జిల్లాలో వచ్చిన స్లైక్లోన్‌కు సంబంధించినంతవరకూ నవంబరు, డిశంబరులలో సంబంధించిన టోటల్ లాస్‌ను పరిగణనలోనికి తీసుకోలేదు. కృష్ణా జిల్లాలో ఆ మూడు నెలలలో జరిగిన డామేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వంవారు రిలీఫ్ యివ్వవలసినదని కలెక్టరు కోరడం, మేమందరం కోరడంకూడా జరిగింది. అది ఏమైనా ఆలోచిస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—ఇది ఎవరికి తెలియని నష్టం. గుంటూరు, కృష్ణా, వెస్ట్‌గోదావరి, యీస్ట్‌గోదావరి, నెల్లూరు, ఆ పైన చిత్తూరు వరకూ కూడా విసిరింది.

(శ్రీ) కె. రామనాధం :— ఉభయగోదావరులు, గుంటూరు యీ జిల్లాలలో రిలీఫ్ సరిగా యిస్తున్నారు. అలాగే కృష్ణా జిల్లాకు జరిగిన నష్టాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని, ఆ దామాషాప్రకారంగా యిప్పిస్తారా? అని నేను అడుగుతున్నాను.

Sri P. Thimma Reddy :—We are having very highly experienced senior officers. ఎక్కడెక్కడ ఏ విధంగా మనం సహాయంచేస్తే బాగుంటుందో, అక్కడ వారు నిర్ణయించిన ప్రకారంగా పనులు జరుగుతూ వచ్చాయి. ఇక గౌరవసభ్యులు చెప్పినట్లుగా, కృష్ణా జిల్లాలో ఎట్లా చేశారనేది తెలుసుకుంటాడు. It will find out and give them additional advice also.

(శ్రీ) ఇ. సుబ్రమణ్యం :—మేమంతా ముఖ్యమంత్రిగారికి విన్నవించాము—కలెక్టరుగారు తయారుచేసినది సరియైన రిపోర్టు కాదని. ఇంతవరకూ దానికి సంబంధించి ఎటువంటి పర్యవసానమూ కనబడలేదు. ఇచ్చిన లిస్టులో మాత్రం ఆ జిల్లాకు రావలసిన కోటా రాలేదు. మంత్రిగారు యీ విషయమై శ్రద్ధ వహిస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—ఇది చాలా యిబ్బందికరమైన విషయం. Krishna District Collector is one of very reliable persons. ఆయన రిపోర్టున్నపై ఆధారపడవలసివస్తుంది. కరణం దగ్గరనుండి, రెవిన్యూ ఇనస్పెక్టర్ దగ్గరనుండి, తహసిల్దారు దగ్గరనుండి—జిల్లా అంతా కొన్నివేల చదరపు మైళ్లు; యితరుల రిపోర్టున్నపైన ఆధారపడే ఆయన చెప్పవలసివస్తుంది. తనంతటతాను మొత్తం పాంతమంతాచూసి యీ విధంగా నిర్ణయిస్తాడు అనేది సంభవం కాదు. There is no difficulty to con.ider it again. ఆ వివరాలు వచ్చిన తరువాత, గౌరవ సభ్యులు రామనాధంగారు చెప్పినట్లుగా పరిశీలిస్తాను. Absolutely there is no difficulty to consider it again.

FORMATION OF A NEW DISTRICT

306—

* 467 Q.—Sarvasri Ch. Mallikarjuna (Yellavaram), D. Kondala Rao (Chintapalli), K. Rami Reddy (Polavaram), M. Subbanna (Kothuru), J. Chitti Naidu (Paderu) and K. Appala Naidu (Srungavarapukota):—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Government are considering any proposal to constitute a new district consisting of Parvathipuram taluk and agency area in Salur, Palakonda taluk of Srikakulam district, Paderu and Chintapalli taluks of Visakhapatnam district, Yellavaram and Rampachodavaram taluks of East Godavari district, Polavaram taluk of West Godavari district and Burgampahad, Bhadrachalam and Nugur taluks of Khammam district;

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

Sri P. Thimma Reddy:—(a) No, Sir, there is no such proposal.

(b) Does not arise.

(c) As there have been no representations making for a new District as proposed in the L. A. Q., the question has not been examined so far. However, the question will be duly considered if a separate representation is given. In any case no new district can now be formed till the Census Operations are over i.e. till end of July 1971.

Sri G. Sivaiah:—Is there any proposal before the Government to bifurcate Chittoor and Cuddapah Districts into three districts in view of the population?

Sri P. Thimma Reddy:—I do not think there is a proposal with the Government in regard to it.

(శ్రీ) సి హెచ్. మల్లి ఖార్జున:—రెండు మూడు సంవత్సరాలనుంచి భద్రాచలం నూగూరు తాలూకా వారు చాలా బాధపడుతున్నారు. పంచాయితీరాజ్ మినిస్టర్ గారికి రిప్రజెంట్ చేసుకున్నారు. అక్కడి పరిస్థితులన్నీ మంత్రిగారికి వివరంగా తెలుపుకోవడం కూడా జరిగింది. అందువలన, యీ జిల్లాను ఏర్పాటు చేయడానికి మంత్రిగారు ఆలోచిస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి:—ఇందులో కొన్ని సమస్యలు వున్నాయి. But that is not under the consideration of the Government

(శ్రీ) యస్. వేమయ్య:—మొత్తం మీద రాష్ట్రమంతటా యీ తాలూకాలను రిఆర్గనైజ్‌చేసి, కొత్తవి నిర్ణయించే, హెడ్ క్వార్టర్సు కొత్తవి ఏర్పాటుచేసే ప్రపోజల్స్ వున్నాయా?

Sri P. Thimma Reddy:—Not to my knowledge, Sir. ఏదయినా ఆలోచించవలసివస్తే, ఇన్ ది కోర్స్ ఆఫ్ టైమ్—ఆలోచించవచ్చు.

(శ్రీ) జి. బి. అప్పారావు:—ఒక సలహా ప్రత్యేకంగా యిస్తే ఆలోచించవచ్చు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇక్కడ ప్రశ్న వేస్తే చాలు. ఇక్కడ చెబితేచాలూ, మళ్లీ ప్రత్యేకంగా చెప్పవలసిన, సలహా యివ్వవలసిన అవసరంలేదు.

ఎందుకంటే సిమిలర్ కారక్టరిస్టిక్స్ వున్న ప్రాంతాలు అనేకం వున్నాయి. ఎన్ని సంవత్సరాలుగానో యీ విషయాలు యిట్లాగే వున్నాయి. సెంట్రల్ గవర్నమెంటు కూడా అనరల్‌గా ఒక స్కీమును ఏజెన్సీ ప్రాంతాలగురించి చెప్పింది. దాని పైన ఏమైనా వర్కవుట్ చేస్తున్నారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవ సభ్యులు మంచి విషయాన్ని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గవర్నమెంటు ఆఫ్ ఇండియా తరువాత యిదే సలహాగా తీసుకొని దీని గురించి ఆలోచిస్తారా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆలోచిస్తాము.

(శ్రీ కె. రామనాధం :—కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలోని అప్‌లాండు తాలూకాలను ఒక జిల్లాగానూ, డెల్టా తాలూకాలను యింకొక జిల్లాగానూ రిఆర్గనైజ్ చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇప్పటికి ఏమీ ఆలోచన లేదు. ఎట్లా చేస్తే మంచి అంతా వుందని చెబుతారో దానినిబట్టి లాభపూర్వకమైన సలహా యిస్తే ఆలోచిస్తాము.

Mr. Deputy Speaker:—There is one question postponed for today. The question No. is 274.

Factory to Produce Hydros

274—

* 851 (1726-J) Q.—Sri Tulabandula Nageswara Rao:—Will the hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state:

(a) whether the Government are aware of the fact that the chemical Hydrosulphite of Soda (Hydros) is an essential requirement for handloom industry;

(b) what was the annual requirement of the same in our State for the Handloom Industry both in and outside the Co-operative Sectors for the last three years;

(c) out of the above, the actual quantity supplied for those years; and

(d) whether the Government propose to set up a factory for the production of this chemical in our State as this material is not freely available in the market?

The Minister for Handlooms and Co-operative Factories (Sri A. Bhagavantha Rao):—(a) Yes, Sir.

(b) As the requirements of Hydrosulphite of Soda depend on the quantity of colour fabric proposed to be produced using Vat dyes and these requirements vary from year, to year, depending on the varieties of Handloom cloth produced, it is difficult to estimate the actual requirements. On an average, it is, however, estimated that the requirements would be about 600 tonnes annually.

(c) The supplies for the years 1967-68 and 1968-69 were as follows:

	Foreign	*Indigenous*
1967-68	133.400 tonnes	...
1968-69	..	6,975 tonnes.

(d) The matter is under consideration.

(శ్రీ) టి. నాగేశ్వరరావు :—హైడ్రోస్ తయారుచేసే ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఆలోచనలో ఉన్నట్లు తెలిపినందుకు సంతోషమే. దీనిని పబ్లిక్ సెక్టారులో నెలకొల్పడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా? దీనికి ముఖ్యమంత్రిగారుకూడా ఫెసరబుల్‌గా యిన్‌క్లయిన్ అయినట్లు వినికిడి. అటువంటప్పుడే వివరాలకు రిలీఫ్ వస్తుంది. కనుక పబ్లిక్ సెక్టారులోనే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) ఎ. భగవంతరావు :—18-2-70 వ తేదీన యీవిషయం చర్చచేయడం జరిగింది. ప్రగడకోటయ్యగారి ఇనీషియేటివు ప్రకారం ఈ యిస్యూను ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషనుకు రిఫర్ చేశాము, వారి అభిప్రాయాలు తీసుకున్నతరువాత ఎట్లాచేయాలో నిర్ణయిస్తాము.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

PRICE OF ARRACK

S.No. 320-B.

S. N. Q No. 1442-H.-Sarvasri K. Govinda Rao and P. Sanyasi Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) the price at which the Government is purchasing arrack from each of the distilleries per litre in Andhra area;

(b) the price at which it is being sold to the rentors; and

(c) the excise duty being levied per litre by the State Government?

The Minister for Finance deputised the Chief Minister and answered the question (Sri K. Vijayabhaskara Reddy) :— (a)

(i) For supply ex-distillery 24 paise per bulk litre:

(ii) For supply exmanufactory in the districts of Nellore, Cuddapah, Kurnool and Anantapur 0-25 paise per bulk litre, exmanufactory;

(iii) For supply at district head quarters supply depot, pending finanlisation of arrangements for licencing manufacterers, 0-24 paise per bulk litre plus a transport charge not exceeding 0-53 paise per kilo-litre per mile on the distance from the distillery to the whole-sale supply point.

(b) Rs. 4.07 per litre exclusive of Sales tax.

(c) Rs. 3.78 per litre of the strength of proof spirit.

(శ్రీ) కె. గోవిందరావు :—డిస్టిలరీస్ దగ్గర లీటరు 24 పైసలకు కొని రెంటల్సుకు 4.07 రూ. లకు అమ్ముతున్నామని చెప్పారు. ఇంత డిఫ్ఫరెన్సీ ఉండడానికి ప్రత్యేక కారణం ఏమిటి? ఇందులో గవర్నమెంటుకు లాభమెంత?

(శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—గవర్నమెంటుకు కొంత లాభమున్నది, అప్పుడే చెప్పడానికి లేదు.

(శ్రీ కె. గోవిందరావు :—24 పైసలకు కొంటున్నదానిని 4 రూపాయలకు అమ్మితే మళ్ళీ యిలిసిట్ డిస్టిలేషను పెంచడానికే ఉపయోగిస్తుందని వారు గుర్తించారా ?

(శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి :—3.07 పైసలు ఎక్సయిజు అని చెప్పాము. ఇంకా ట్రాన్సుపోర్టు కలపాలి. ప్రాఫిట్ అంత ఎక్కువగా లేదు.

(శ్రీ బి. నిరంజనరావు (నల్లేశ్వరం) :—24 పైసలకు కొని 4 రూపాయలకు అమ్ముతుంటే యిది నాటుసారా అంత ఘాటుగా కూడా లేదను కొంటున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

(శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :— ప్రభుత్వంనుంచి క్వాలిటీ కంట్రోలు యిన్‌సిస్ట్ చేస్తున్నాను. క్వాలిటీ సిట్లయి, పర్సెంటేజి అవన్నీ ఉన్నాయి, వాటి ప్రకారం చేస్తున్నాము. నాటు సారా ఎంగ చెడ్డదో మనకు తెలియనిది కాదు.

(శ్రీ వి. సత్యనారాయణ :—కొని, నాలుగు రూపాయల చిల్లరకు అమ్ముతున్నారు; అంటున్నారు. కాని లీటరు 13 రూ. లకు కూడా అమ్ముతున్నారు. ఈ విధంగా సారా ధరలు పెరగడమన్న దొంగ సారాను ప్రోత్సహించే ఉంటున్నాయి. దానిని పట్టుకోడానికి ఏర్పాటు కూడా లేదు. ధర పెరుగుతోంది, దీనిని నిరోధించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

(శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :— నాటు సారా నిర్మూలించడమే ప్రభుత్వ ఉద్దేశమని క్లియరుగానే చెప్పాను, అందుకు చర్యలు తీసుకొంటూంది.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇల్లిసిట్ డిస్టిలేషను చెక్ చేయడానికి స్క్వాడ్సు కూడా పెడుతున్నాము. దానికి అవసరమైన వెహికల్స్ వగైరాలిచ్చి, చెక్ చేస్తున్నాము. ఇట్లా అమ్మే సెంటర్సు మీగర్‌గా పున్నాయి ఇంకా కొన్ని షాపులు పెట్టడానికి షాపుకు వంద రూపాయలు అటో ఇటో పెట్టవచ్చునేది కూడా కన్సిడరు చేస్తున్నాము. ఎక్సయిజు స్టాపును యింక్రీజుచేసి, వెహికిల్స్ యిచ్చి, వైటింగు స్క్వాడ్సు యింక్రీజుచేసి, షాపులలో నికార్సు అయిన సరుకు వుండేటట్లయి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. తరువాత, లాంగ్ రేంజిగా కూడా ప్రభుత్వం యిదంతా నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నాము.

(శ్రీ కె. గోవిందరావు :— ముఖ్యమంత్రిగారు చాలా ఏర్పాట్లు చేస్తామంటున్నారు. అక్కడకూడా మామూళ్లు జాగ్రత్తగానే చేసుకుంటున్నారు. ప్రైసింగ్ విషయంలో 24 పైసలకు కొనే దానిపై ఎంత ఎక్సైజ్ డ్యూటీ వేస్తున్నాము. ఎంత ట్రాన్స్‌పోర్ట్ చార్జి తీసుకుంటున్నారు అనేది చెప్పకుండా ఏమి ప్రయోజనం ? బ్రేకప్ ఇవ్వాలంటే లేదంటున్నారు.

Sri K. Vijayabhaskara Reddy :—Nor more than 53 paise per kilo letre. అని ట్రాన్స్‌పోర్ట్ విషయంలో చెప్పాను. ఒక్కొక్క ఫ్యాక్టరీకి డిస్టిలరీస్ ఎక్కువ ఉంటాయి. దానినిబట్టి ఉంటుంది. 8 78 పైసలరుగు ఎక్సైజ్ అని చెప్పాను.

(శ్రీ) కె. గోవిందరావు :—ఇంత ఎక్సైజ్ డ్యూటీ ప్రపంచంలో ఎక్కడా వినలేదే ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—ఎప్పుడూ వున్నదే. ఈ వేళ క్రొత్తగా వేసినది కాదు.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—ఎక్సైజ్ డ్యూటీ మరికొంత పెంచడానికి ఆలోచిస్తారా ? అరక్ షాప్స్ పట్టణాలలోను గ్రామాలలోను మధ్యలోగాక ఒక ప్రక్క పెట్టడానికి ఆలోచిస్తారా ?

(శ్రీ) కె. విజయభాస్కర రెడ్డి :—మొదటిది—ఆలోచనలేదు. రెండవది—అక్కడ పరిస్థితులనుబట్టి ఎక్కడ పెట్టవలసింది ఇన్స్ట్రక్షన్సు ఇచ్చాము.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—ఆదాయం రావడానికి వీలుగా ఉంటుంది. మరి కొంత పెంచండి.

(శ్రీ) కోన ప్రభాకరరావు :—ఆదాయమేకాదు. వారు చెప్పిన దానిలో చాలా భావం ఉంది. హై ప్రెసెస్ ఉండడంవల్ల వేద వారు చాలా మంది త్రాగడం తగ్గించుకుంటారు.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—వారిని తగ్గించాలనే మా అభ్యర్థన.

TAKING OVER OF TEMPLE LANDS

320-D.

S.N.Q.No. 1445-I. Q.-Sarvasri A. Madhavarao and C. Janga Reddy:—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether there are any proposals with the Government to take over the lands belonging to Temples in the entire State and pay compensation there to in view of the impending land Legislation, whereby intermediaries between the land lord and tenant might be abolished or even the tenants be made pattadars by giving compensation to the land holders ;

(b) whether the Government issued any instructions in or about January, 1970 calling for the particulars of lands owned by Temples and the compensation which may have to be paid ;

(c) whether the Government propose to fix compensation on the basis of the Market value, in the event of Temple lands being taken over by the Government or not ; and

(d) what is the policy of the Government in regard to Temple lands in view of the impending Tenancy Legislation ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :—(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) Government have not yet taken any Policy decision in regard to temple lands.

ఎ. లేదండి. బి. లేదండి. సి. ఈ ప్రశ్నకు తావులేదు. డి. దేవాలయ భూములనుగూర్చి ప్రభుత్వం ఇంతవరకు ఎట్టి నిర్ణయం తీసుకోలేదు.

(శ్రీ) ఎ. మాధవరావు :—లేదని సభలో చెబుతున్నారు. దేవాలయ భూములలో ఎంత వెట్, ఎంత డ్రై, ఎంత కాంపెన్సేషను యివ్వాలి తెలియ చేయాలని ఇన్‌స్ట్రక్షన్సు యిచ్చారా లేదా చెప్పండి. అబద్ధం చెప్పకండి.

Sri C. V. K. Rao:— This is a very important issue concerning 3½ lakhs of Government employees. 3 1/2 lakhs of Government employees have given notice of one day strike on March 10. That means, we do not have here the Reporters also because all of them have to observe the strike. This matter, I want to bring to the notice of the House. The Chief Minister is seized of it; and he madt a reference in the Upper House, wherein he said that the salaries that

are paid to our employees here are the highest salaries paid to employees anywhere in the entire country. That is not correct.

Mr. Deputy Speaker:— Who is to answer your point. I think you are referring to the Chief Minister. But he is not here.

(శ్రీ సి.వి.కె. రావు:— ఈ లోగా ప్రివిజరి బెంచస్‌లో వాళ్లు బాధ్యతలు తీసుకుంటున్నారు వారు చెప్పవచ్చునుగదా? భారతదేశం మొత్తంలో మనరాష్ట్రంలో ఎన్. జి. ఓ.స్ వద్ద ఎక్కువ శాలరీస్ ఉన్నాయి అన్నారు. అది వాస్తవం కాదు. ఒకరోజు స్ట్రైక్ చేయడంవల్ల ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నారు. దానిమీదల నిర్బంధాన్ని ఉపయోగిస్తారేమోనని భయంగా ఉన్నది. అది చేయకూడదు. ఉదహరణ యిస్తున్నాను. మహారాష్ట్ర తీసుకున్నట్లయితే 115 రూపాయలు ఎల్. డి. సి. కి యున్నది. మన రాష్ట్రంలో 80 రూపాయలు ఉన్నది;

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— స్టేట్‌మెంట్ చేయడమా, ఉపన్యాసం చేయడమా? మీరు మా దృష్టికి తీసుకువచ్చారు.

Sri C. V. K. Rao :—The Minister has said in the other House as through he is threatening the employees. 3 1/2 lakhs of Government employees have, on a vital issue, concerning Social security and living conditions,—they want to bring it to the notice of the Government.

Mr. Deputy Speaker:—You give notice. Let us fix some time for it. Give it in writing.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re: - Damage to paddy crop in Nizamabad District.

(శ్రీ కె. వి. గంగాధరరావు (నిజామాబాదు) :—ఈవ సంవత్సరంలో నిజామాబాదు జిల్లాలో ప్రత్యేకంగా బన్స్వాడా తాలూకా బోధన్ తాలూకా, నిజామాబాదు తాలూకా, నాందేడులో అగ్గి తెగులు అనే ఒక ఆశ్చర్యకరమైన వ్యాధి వచ్చి లక్ష ఎకరాల వరి పంట తయారైంది. దాదాపు 80 పర్సెంట్ చెడిపోయి రైతాంగానికి కోట్ల కొలది రూపాయలు నష్టం కలిగింది. ఈ సూచన రైతులు యివ్వగా ఆ రోజులలో గౌరవనీయ వ్యవసాయశాఖామాత్యులు ఆ వ్యాధి నశించే ప్రయత్నాలు చేశారు. కాని దురదృష్టవశాత్తు సక్సెస్ కాలేదు. పంచాయితీరాజ్ వచ్చిన తరువాత వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు, ప్లాంట్ ప్రొటెక్షన్ కార్యక్రమాలు రెండు విభాగాలు ఉండే కారణంవల్ల రైతాంగం కష్టపడి పంటలు పండిస్తుంటే—ఒకవేళ యిలాంటి వ్యాధులు వస్తే అక్కడ పంచాయితీరాజ్ డిపార్టుమెంటు వారు, యిక్కడ వ్యవసాయ డిపార్ట్‌మెంటు వారు చేస్తారని ఒకరిని ఒకరు నమ్ముతూ పని సక్రమంగా జరగడం లేదు డిపార్టుమెంటు పెద్దలకు ఈ విషయాలు తెలుసు. ఇది అభివృద్ధి కాలమని, మంచి సైంటిఫిక్‌గా అభివృద్ధి చేస్తున్నామని గౌరవంచేసే ఈ పరిస్థితులలో కోట్లాది ప్రజలు కష్టపడి వ్యవసాయం చేసి పంటలు తయారయ్యే సమయంలో యిలా అయితే దీనివల్ల రైతాంగానికేకాదు, మన నేషన్‌కుకూడా క్లిష్టపరిస్థితులు వర్ధదు

తాయి. ఎంతలో పచ్చి గొన్న పంటకు కూడ రోగాలువచ్చి నాశనం అయినాయి. ఈ పరిస్థితులలో యిటువంటి అనుభవంలో ఉండుకొని వ్యవసాయశాఖామాత్యులు వారికి సహాయం చేయాలి. లోన్ రూపంలో, షెర్టిలైజరు రూపంలో, సీడ్స్ రూపంలో కోట్లు రూపాయలు ప్రభుత్వం తీసుకొన్నది. వారికి మొత్తం నష్టం కలిగింది. వారికి ఏమి సహాయం చేయకుండా, కనీసం రెవిన్యూ వసూలు చేయకుండా వుండడానికి కూడా ప్రభుత్వము చేయలేదు. కేవలం రెవిన్యూ డిపార్టుమెంట్ అధికారుల ఎటో ప్రకారమే వాళ్ళ అభిప్రాయం పట్టుకొని కేవలం నోటి మాటలు అందరు చెప్పుతున్నారు. కాని నిజముగా శాశ్వతంగా సహాయం చేయలేము. ఇది ముందు వచ్చే సంవత్సరం కూడ నిజామాబాద్ జిల్లాలో వరి పంట వేస్తారు. ఈ సంవత్సరం ఆ పంటకు కూడ దెబ్బ తగిలింది. వచ్చే సంవత్సరం మంచి ఆదాయం వచ్చే విత్తనం, కొత్త విత్తనం యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? కోట్లాది రూపాయలు నష్టం కలిగిన రైతాంగానికి ఎలాంటి సహాయం చేయబోతున్నదీ దయచేసి గౌరవనీయులైన మంత్రిగారు చెప్పవలెను.

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ కె వెంకటరత్నం): --అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో బోధన్ తాలూకా, నిజామాబాద్ తాలూకాలలో 1969–70 కరీఫ్ పంట కాలంలో చాలచోట్ల వరి చేలపై అగ్గి తెగులు వచ్చినది. ఈ తెగులు మామూలు సంవత్సరాలలో సోకినట్లు అంచనా. ఈ తెగులు వ్యాపించుటకు 69–70 లోని అసాధారణ కాలమాన పరిస్థితుల వల్లనే, అంటే అకాల వర్షాలవల్ల గాలితో తేమ 100 కి 80 శాతం ఉష్ణోగ్రత 20 పర్సంట్ పడిపోయింది. అందు వల్ల అక్టోబరు ఆఖరు వారంలో ఈ తెగులు సోకినది. అప్పటికి వరిచేలు పాలు పోసుకుంటూ ఉన్నాయి. ఆర్. డి. ఆర్. అనే అక్కుళ్ళు రకమునకు యిది ఎక్కువగా వచ్చినది. అయితే అప్పటికి ముదరిని ముచ్చులు మొదలైన యితర రకాలకు దీనివల్ల నష్టం అంతగా పొందలేదు. అంతకుముందుగా కోత అయిన ఐ. ఆర్. 8 కూడ దీని బారి నుండి తప్పించుకొన్నది. అగ్గి తెగులు గురించి సమాచారం అందగానే వ్యవసాయశాఖామంత్రినైన నేను, డైరక్టరుగారు ఈ జిల్లాలో పర్యటించాము. ప్రభుత్వం సర్వర చర్యలు తీసుకొని అరికట్టుటకు ప్రయత్నం చేసినది. నిజామాబాద్ జిల్లా ఆంధ్రప్రదేశ్ పెస్ట్ డిసీజ్ యాక్ట్ ప్రకారం పెస్ట్ వచ్చిన జిల్లాగా గెజిట్‌లో నోటిఫికేషన్ చేయబడింది కేంద్ర ప్రభుత్వం వారిని మందుల ఖరీదులో సగం సబ్సిడిగా యివ్వమని కోరినాము. వారు అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం మందులు, 75 వంతులు సబ్సిడితో రైతులకు యివ్వబడ్డాయి. ఆ సమయంలో త్వరితంగా నిరోధక చర్యలు తీసుకొనుటకు చేతి పంపులు, పవర్ స్ప్రేయర్స్‌తో మందులు చల్లుటతో పాటు విమానంనుండి కూడ చల్లబడినాయి. మందులు 15,418 ఎకరాలలో చల్లబడ్డాయి. రు 8,9999–57 విలువైన మందులు దానికై వాడబడినని. ఈ చర్యలవల్ల సుమారు 3 లేల టన్నుల ధాన్యం నష్టపడకుండా చేయడం అయింది. దీనిఖరీదు 18లక్షలు వుంటుందనిఅంచనా. ఇదిగాక వ్యవసాయదారులకు

కావలసినవిత్తనాలు ఎరువులుకొనుటకు 12లక్షలరూపాయలు అప్పుగా ఐ.ఎమ్ ఎస్. అప్పులు ఈక్రింది సమితులలో యిచ్చాము చిన్నచిన్న రైతులకుకూడ యిచ్చాము. నిజామాబాద్ సమితి రు. 2,15,000. ఆరుమూరు రు 1,75,000. భీమగల్లు– రు. 1,70 000. కామారెడ్డి – 2 25,000. ఎల్లారెడ్డి రు 1,90,000 దోమకొండ 2,25 000 రు. లు. మొత్తం 12 లక్షలు. రబి సీజన్‌లో కూడ 4 లక్షలు అప్పులుగా, ఐ. ఎమ్. ఎస్. అప్పులు కేటాయించబడ్డాయి. ఇవి రైతులకు స్వల్ప కాలిక ఋణాల అందజేస్తాయి. దీనిలో రైతులకు ఎకరాకు గరిష్ట పరిమితి 750 వరకు తీసుకోవచ్చు ఎరువులు వగైరాలు కొనుక్కోవచ్చు. వరి అక్కుళ్లు అనేది ఈ సంవత్సరం కూడ వేయవద్దని అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు రైతులకు సలహా యిచ్చారు. అక్కుళ్లువేస్తే అగ్గి తెగులు మళ్లీ వచ్చేటట్లుగా కనబడుతున్నది. అందుచేత ఈ సంవత్సరం దానిని మార్చి వేరే క్రొత్త రకం వేస్తున్నారు. రైతులకు అన్ని విధాల సహకారం చేస్తున్నారు.

Sri M. A. Ramachandra Reddy:—Our M. L. A. sitting here knows full well that what the Minister has stated is not fully complied with. That is my objection.

Mr. Deputy Speaker:—I do not know whether the Minister has followed you.

(శ్రీ) కె. వెంకటరత్నం:—ఏదయినా, ఎప్పుడయినా జరగలేదనుకుంటే స్పష్టంగా చెప్పండి; అటువంటిదేదైనావుంటే తప్పకుండా చేస్తాం. ఇప్పుడు కూడా చేస్తామనే నేను అంటున్నాను.

(శ్రీ) ఆర్. భూంరావు (బోధన్):—అక్కడ పాడికి విపరీతంగా నష్టం జరిగింది. లక్షలకొలది ఎకరాలలో యీ నష్టం జరిగింది. 80 పర్సెంట్ వంట లక్ష ఎకరాలలో పోయింది. అక్కడ రైతులకు తిండిలేదు. రేపు విత్తనాలకు కూడా గింజలులేవు. అక్కడ రిలీఫ్ వర్క్సు తీసుకోవాలి. అక్కడ బసంగి డెవ్రోడూన్ విత్తనాలు వేసే అలవాటు వున్నది. అందువలన మంచి విత్తనాలు నిజామాబాదులో సప్లయ్‌చేయాలి. పెస్టిసైడ్స్‌కు సప్లయ్‌చేసి, రిలీఫ్ యిచ్చామని మంత్రిగారు అంటున్నారు—ఎకరానికి వేల రూపాయిల నష్టం జరిగింది అక్కడ. ఎకానికి 25 బస్తాలు వెళ్లేచోట నాలుగు బస్తాలు కూడా వెళ్ళకపోతే, వది రూపాయిలు యిచ్చామంటే అది వారికి ఏవిధంగా రిలీఫ్ అవుతుంది? వారేవిధంగా తృప్తిపడగలరు? నిజామాబాదు జిల్లాలో ఏ ఏ తాలూకాలలో. ఎక్కడెక్కడ యీ పాడీ ఎఫెక్టు అయిందో అక్కడ వెంటనే స్పెషల్ రిలీఫ్ వర్క్సు తీసుకోవాలి. రైతులకు ఆదాయం వుండే పనులు ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. విత్తనాలగురించి సక్రమమైన చర్య తీసుకోవాలని, ఈ విషయంలో అశ్రద్ధ చేయవద్దని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

(శ్రీ) కె. వెంకటరత్నం:—అధ్యక్షా, అక్కడ మేమంతా తిరిగిచూశాము. అప్పటికే చాలాభాగం పోయిందక్కడ. విమానంద్వారా మందులు చిల్లించాము. కొంతమంది రైతులకు స్వయంగా యిచ్చాము. అప్పటికి జరిగిన వ్యవహారం అది.

ఆదిన రైతులకు డిపార్ట్‌మెంటువారు అప్పులు యిచ్చినట్లుగా కూడా యిక్కడ వున్నది. ఎక్కడయినా యవ్వకుండా మిగిలిపోతే ఇప్పుడు చెప్పండి, అటువంటి దేమైనావు ేసే చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. భూంరావు :—ఆ లోన్స్ దేనికి వర్తిస్తాయి ?

శ్రీ కె. వి గంగాధర్ :—అధ్యక్షా, నేను గౌరవనీయులైన మంత్రిగారికి మీద్వారా మనవిచేసేదేమంటే —వారు స్వయంగా కూడా చూశారు, కోట్లాది రూపాయిలనష్టం జరిగింది. పంటలు చెడిపోవడం జరిగింది వారు స్వయంగా వచ్చి చూసినసంగతి ది. యింత నష్టం జరిగినతరువాత, ప్రభుత్వం వారికి ఏమి సహాయం చేసింది ? ఆ విషయాన్ని వారు వివరించలేదు. రెండవది—ఫెర్టిలైజర్స్ యిచ్చాము అంటున్నారు ; అది పంటకు మునుపు ఇచ్చారు ; అది లోన్ రూపంగా యిచ్చాను ; నష్టపరిహారంగా. సైక్లోన్ ప్రాంతాలలో ఎట్లా సహాయం చేశారో, అదేమాదిరిగా, యీ వేలాది రైతాంగానికి ఏమిసహాయం చేశారో చెప్పమని నేను అడుగుతున్నాను.

శ్రీ కె వెంకటరత్నం :—చేయవలసినంతవరకూ సహాయం చేశారు. అప్పటికి, యింకా చేయాలని ఏమైనా వుంటే చెప్పండి. అప్పటి పరిస్థితులమేరకు అప్పుడు చేయవలసినంత సహాయం చేశారు. కొన్నిచోట్ల పంట పోయింది. కలెక్టరుగారుకూడా వెళ్ళి చూశారు. మేము చూశాము.

శ్రీ ఆర్. భూంరావు :- రిస్తు రెమిషన్ విషయంలో—పాత రూల్సు ప్రకారం, ఎకరానికి రెండు బస్తాలలోపల వెళ్ళితే అక్కడ రిస్తు రెమిషన్ యిచ్చారు. అది జనరల్‌గా వర్తించదు. నష్టం అపారంగా జరిగింది. నిజాం సాగర్ క్రింద లక్ష ఎకరాలు పోతుంటే;....యిక్కడ మంత్రిగారు యిట్లా చెబితే ఎట్లా ? డిపార్ట్‌మెంటుకు తెలుసు. ఎల్లారెడ్డి తాలూకాలో, ఒక మారుమూల, రెండువేల ఎకరాలలో పరియల్ సర్వే చేయించారు. మిగతా —నిజామాబాద్, బాన్సువాడ, బోధన్ తాలూకాలలో ఎంతవరకు పరియల్ సర్వేయింగ్ చేయించారో చెప్పండి. రైతులు సర్వే చేయించుకోవడానికి సబ్సిడీకూడా యివ్వలేదు. మంత్రిగారు యీ విధంగాచెప్పి, తప్పించుకోవడం కాకుండా, సరియైన శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీ జి రాజారాం (బాల్కొండ) :—మంత్రిగారు జవాబుచెబుతూ —చేయవలసినంత సహాయం చేశాము అన్నారు. చేసినది ఏమిటి ? ఇంత అప్పు యిచ్చాము ; యిన్ని ఫెర్టిలైజర్స్ యిచ్చాము ; అనేది చెప్పారేగాని, అక్కడ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, జరిగిన అపారమైన నష్టాన్ని గురించి ఆలోచించి, నిర్దుష్టమైన చర్యలు ఏమి తీసుకున్నారో అది చెప్పవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :—స్పెసిఫిక్‌గా మేము చేసినది—లోన్స్ ఇచ్చాము; అది అగ్నికి తెగులు.....

(శ్రీ) ఆర్. భూంరావు :—ఎప్పుడో జనవరి 6 న లోన్స్ యిచ్చి, దీనికోరకు యిచ్చానంటూ రేమిటి ?

(శ్రీ) కె వెంకటరత్నం :—స్ప్రేముల్లోపల ఎరువులు చల్లడానికి—విమానం కూడా తెచ్చాము. స్వయంగాకూడా రైతులచేత చెల్లించాము. అగ్రిమెంట్లు అంటే .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ లోన్ ఎప్పుడు యిచ్చారు ?

(శ్రీ) కె వెంకటరత్నం :—అప్పుడే యిచ్చాము. ఇచ్చినట్లుగా లెక్కలు వున్నాయి. వారు లేదంటే నేను ఏమీ చెప్పలేను. ఇచ్చినట్లుగా యిక్కడ లెక్కలు వున్నాయి.

(శ్రీ) ఆర్. భూంరావు :—మంత్రిగారు ఒక విషయం స్పష్టంగా చెప్పాలి—నార్మల్ ప్రొసీజర్ ప్రకారం, త్రూబౌచ్ ది స్టేట్ లోన్స్ ఇచ్చారు ; ఆ లోన్స్ నిజామాబాద్ జిల్లాలో, ప్యాడీ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో యిచ్చామని యిప్పుడు చెబుతున్నారు ; అది తప్పు. రెండవది—ఏరియల్ స్ప్రేయింగ్ చేయించాము అంటున్నారు ; ఏ మాసంలో చేయించారు ? ఆ డేట్ చెప్పగలరా ?

(శ్రీ) కె వెంకటరత్నం :—బొంబాయినుండి తీసుకొచ్చి, కలెక్టరుగారు దగ్గరవుండి, నిజామాబాదు జిల్లాలో వారే దగ్గరవుండి చేయించారు.

(శ్రీ) ఆర్. భూంరావు :—మంత్రిగారుకూడా వ్యవసాయ విషయాలు పూర్తిగా తెలిసినవారు ; ప్యాడీ, కోత, మూడు రోజులలో కోస్తారనగా, ఏరియల్ స్ప్రేయింగ్ అంటే లాభం ఏమిటి ? కోతకు రెండు మాసాలకు ముందుగానే రైతులు రిప్రజెంట్ చేశారు ; పేపర్స్‌లో వచ్చింది. డిపార్టుమెంటువారు అప్పుడు పట్టించుకోకుండా, లాస్ట్ మినిట్‌లో ఏదో చేస్తామని అంటే దానివలన ప్రయోజనమేమిటి ? ఎంతో విపరీతంగా దీనివలన అక్కడ నష్టం జరిగింది. ఈ విషయమై నిర్లక్ష్యం చేయవద్దని మాత్రం మనవి చేస్తున్నాను. ఈ ఇన్‌ఫర్‌మేషన్ తప్పు. పోయిన సంవత్సరం విషయాన్నే ఇప్పుడు చెబుతున్నారు ; ఇదేమీ కొత్తదికాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను సజెస్టు చేసేదేమంటే—నిజామాబాద్ జిల్లా మెంబర్సు అంతా మంత్రిగారిని కలుసుకుని.....

(శ్రీ) కె. వెంకటరత్నం :—చేయవలసిన స్ప్రేములో, చేయగలిగినది చేశారు. ఆగ్రికల్చర్ డిపార్టుమెంటువారు అక్కడికి వెళ్ళారు ; నేను వెళ్ళాను ; కలెక్టరుగారు కూడా వెళ్ళారు. వారి స్టాఫ్ కూడా వచ్చింది. ఆనాడు వారెవరూ మాకు కనబడి అక్కడ చేయవలసినదేమిటో చెప్పకుండా, ఇప్పుడు అక్కడ ఏమీ చేయలేదని చెప్పడం సరికాదు. నేను స్వయంగా వెళ్ళాను. ఆనాడు చేయవలసిన పనులు అనాడు చేశాము. అంతకంటే అప్పుడు చేయగలిగినది యింకేమీలేదు.

(శ్రీ) బి. ఐ. అప్పారావు:—మంత్రిగారి సేట్‌మెంట్ కరెక్ట్; కాని, పొరబాటు ఎక్కడ వున్నదంటే—బిడ్డపుట్టిన తరువాత మంత్రసానిని పిలిపించారు. అదే ప్రమాదం.

(శ్రీ) కె. వెంకటరత్నం:—ఆకాశం మేఘావృతమై చల్లగా వున్నప్పుడు, నార్మల్ పీడి కూడా అప్పుడు లేకపోయినప్పుడు సడెన్‌గా పంగనన్నకి, కంకి దగ్గరవేసి, ఆహారం పోనివ్వకుండా వుంటే వెంటనే.....అది పురుగు అయితే రెండు రోజులలో నెమ్మదిగా ప్రాకుతుందిగదా అనుకోవచ్చు; కాని ఇది సడెన్‌గా వచ్చింది; కలెక్టరుగారు వైర్ యిచ్చారు; డైరెక్టర్‌గారు వెళ్ళారు; నేను వెళ్ళాను: బొంబాయినుండి విమానం తెప్పించాము; మందులు వెంటనే ఇప్పించాము; ఆ విమానం చల్లినంతవరకు చల్లిన తరువాత, యిక ప్రయోజనంలేదు పద్దు అనుకున్నాం. మానివేశాం. అప్పటికే బోధన్‌దాటి అర్మూరు తాలూకాకు వెళ్ళలేదు, అప్పుడు కాస్త ఎండ వచ్చింది; ఎండ వచ్చేటప్పటికి అది తగ్గిపోయింది. అప్పుడు చేసినపని అది. అదే నేను చెప్పాను.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి (దోర్నకల్):—వారు చేశామంటున్నారు. సభ్యులంతా చేయలేదంటున్నారు. జరిగినది వదిలేసి, ఆజిల్లా శాసనసభ్యులను పిలిపించి లోన్సుఎంతయిస్తారో, సీడ్సు ఎంతయిస్తారో చెప్పి వారిని సంతృప్తి పరిస్తే సరిపోతుంది కాని యీవాగ్వివాదం ఎందుకు?

(శ్రీ) కె. వెంకటరత్నం: —ఆరోజుల్లోకూడా సర్వాధికారం కలెక్టరుకు యిచ్చి మేము స్వయంగాచూచి, విమానంకూడా తెప్పించి.....

(శ్రీ) ఎన్ రామచంద్రారెడ్డి: —దానివల్ల సంతృప్తికలగలేదు అంటే మళ్లా అదే పాతచరిత్ర చెబుతారేమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: —దానివల్ల వారికి బెనిఫిట్ కలగలేదంటున్నారు.

(శ్రీ) కె. వెంకటరత్నం: —ఏమిచేస్తాము? ఆ తెగుళ్లు అటువంటివి. దురదృష్టం. ఈవేళ హిస్సావచ్చింది. ఒకేసారి మూడులక్షల ఎకరాలలో పడింది. దానికి చేయవలసినది చేస్తున్నాము.

(శ్రీ) ఎన్. రామచంద్రారెడ్డి: —మేము చెప్పినప్పటికి ప్రయోజనం కలగలేదు అని ఒప్పుకుంటే సరిపోతుందికదా, వారికి ఆ పట్టుదల ఫాల్సు ప్రిస్టేజ్ ఎందుకు?

(శ్రీ) కె. వెంకటరత్నం: —ఇకముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అటువంటి పరిస్థితులుకూడా వేయవద్దని సలహాయిచ్చాము.

(శ్రీ) ఆర్. భూంరావు:—వారుమెంబర్స్ చేప్పేమాటలు పట్టించుకోకుండా వుంటే ఎట్లా? వరియొని పాలుత్రాగే సమయంలో ఆమందు ఉపయోగిస్తే లాభమా, నష్టమో తెలుసుకున్నారా?

(శ్రీ) కె. వెంకటరత్నం :—అగ్రికల్చరల్ యూనివర్సిటీనుంచికూడా ఎక్స్‌పర్ట్సును తీసుకువెళ్లాము. మందులకు సంబంధించిన ఎక్స్‌పర్ట్సు వెళ్లారు, మేము వెళ్లాము. ఆపురుగును ఎట్లా చంపాలనేదికూడా ఒకటి వచ్చింది. ఆఫంగస్ ఆకాశం మేఘావృతం కావడంవల్ల వచ్చిందితప్ప —యిది పురుగుకాదు చేయచేలిగినదంతా చేశాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : —రిలీఫ్ ఇస్తారా ?

(శ్రీ) కె. వెంకటరత్నం· —రిలీఫ్ యిచ్చేవిషయము యిప్పుడు చెప్పలేము.

Sri P. Subbaiah :—What are the amliorative measures which the Government are taking ? He has not answered this way: we are going to give these relief scess remission, loans, seeds-we are going to take preventive measures. They are not there.

Mr. Deputy Speaker :—As the Opposition Leader has suggested, M· L. As might be invited after this meeting for discussion.

Sri P. Subbiah :— That is more welcome.

(శ్రీ) కె. వెంకటరత్నం :— ఈ సెషను అవ్వగానే నిజామాబాదు జిల్లా కలెక్టరుతో అక్కడ సమావేశపరచి యీ వేసే విత్తనాలు, మందులు—రైతులు మళ్లా వ్యవసాయం చేసుకోడానికి ఉపయోగపడే విధంగా కూర్చుని ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

re :—THE A. P. PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS REVISED SCALE OF PAY RULES, 1969·

Sri A· Bhagawantha Rao (on behalf the Minister for Panchayati Raj) :—Sir, I beg to lay on the Table with reference to sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of the Notification issued with G. O· Ms. No. 534, Planning and Panchayat Raj (Estt. I) Department dated 8-11-69, wherein Andhra Pradesh Panchayati Samithis and Zilla Parishads Revised scale of pay Rules, 1969 were made under sub-section (1) of section 69 of the said Act and which have been published at pages 1-7 to Part VII of the Rules Supplement to the Andhra Pradesh Gazette dated 4-12-1969.

AMENDMENTS TO A. P. MUNICIPAL COMMISSIONERS' (SECRETARIES) RULES

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to lay on the Table copies of the amendments issued to Rule 3 of the A P. Municipal Commissioners' (Secretaries) Rules issued in G. O. Ms. No. 885, Municipal Administration dated 21-11-69 which have been published at page 1906, Andhra Pradesh Gazette Part-I dated 27-11-1969 as required under sub-section (2) of section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

PRESENTATION OF THE TWELTH REPORT OF THE COMMITTEE ON ESTIMATES

Sri P. Narasing Rao (on Behalf of Sri K. Achutha Reddy) :—Sir, I beg to Present the Twelth Report of the Committee on Estimates (1969-70) on the Pochampad Project.

Mr. Deputy Speaker :—Report presented.

I think he is not in a position to clarify.

Sri P. Narasing Rao (Huzurabad) :—This is not the procedure. Whetever information was made available to the Committee, the Committee took all that information into consideration and prepared this report.

(శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ రిపోర్టు చాలా ఎగ్జాస్టివ్‌గా యిచ్చారు. కాని, నేను గవర్నమెంటు మీది ఒక ఛార్జి పెట్టాలి రీజినల్ కమిటీ తరపున డెప్యుటేషన్ వెళ్ళినట్లు [illegible]. సంతోషమే. స్టేటు గవర్నమెంటు తరపున—అడ్వయిజరీ కమిటీ తరపున వెళ్లే డెప్యుటేషను ఏర్పాటు చేశారా? అక్కడ ఎందువల్ల మిస్ అయింది? గవర్నమెంటు నుంచి ఎందువల్ల ఇన్‌ఫర్మేషను యివ్వలేదు? ఇది నరసింగరావు గారు ప్రిపేరు చేశారు కనుక వారు చెబుతారా? పోచంపాడు గురించి స్టేట్‌మెంటు ఎమిటీ యిచ్చిన రిపోర్టుమీద నేను అడుగుతున్నాను. వారు గవర్నమెంటు నుంచి రాలేదని చెబితే ప్రభుత్వాన్ని అడుగుతాను

(శ్రీ పి. వి. కె. రావు :—నేను ఆసెంబ్లీలో మెంబరుగా వున్నాను. మాకు రాలేదు

STATEMENT

re :—REVISION OF THE SCALES OF PAY OF TEACHERS.

Mr. Deputy Speaker :—The Minister for Education wanted to make a statement.

Sri P. V. Narasimha Rao :—Sir, with your permission, I am making this statement, as promised yesterday.

Hon. members are aware that the Government have had under consideration for some time past the question of revising the pay scales of school teachers. The Government have considered all aspects of the question including the recommendations of the Kothari Commission and the revision of pay scales already orderd by the Government, with regard to Government Servents on the basis of the recommendations of the One-Man Pay Commission. Members are also aware of the efforts that have been made and are being made by the State Government to get central assistance for the full implementation of the pay scales as recommended by the Kothari Commission, Keeping all these facts and also the over-all financial position of the State in view, the Government have decided to revise the pay scales for teachers as follows :

(1) Lower Grade trained teachers :	Existing scale Rs.	55-75
	Proposed scale Rs.	65-106
Highter Grade trained teachers :	Existing scale Rs.	65- 95
	Proposed Scale Rs.	75-130
Secondary Grade trained teachers and Grade II Pandits :	Existing Scale Rs.	80-150
	Proposed Scale Rs.	96-184
Junior Deputy Inspectors of Schools :	Existing Scale Rs	110-180
	Proposed Scale Rs	130-260

	Existing scale Rs.	Proposed scale Rs.
Deputy Inspectors of Schools and Extension Officers (Edn) and trained graduates Gr. II	.. 130.250	145.295
Post-graduate trained teachers	.. 180.350	200.410
Non-gazetted Headmasters of incomplete schools	.. 130.250	145.285
Non-gazetted Headmasters of High Schools and trained Graduates Gr. I	180.375 . 230.375	230.450
Gazetted Inspectors and gazetted Headmasters e.c.	.. 325.700	375.750

The existing rules with regard to fixation of pay of untrained teachers at the minimum of the prescribed scale will continue to be in force in revised scales also.

Similarly, with regard to the graduates appointed as secondary grade trained teachers, the existing practice of five advance increments will continue in the revised scale also. Similarly, trained graduates will be started in the revised scale with three advance increments as now existing.

With regard to post-graduate trained teachers appointed in junior colleges as junior teachers, their scale will be Rs. 200-500. Similarly, gazetted headmasters appointed as principals of junior colleges will be started in the scale of Rs. 400-800.

The proposed revision will apply to all schools under all types of management, i. e. Government, local bodies and aided.

The revised pay scales will come into force with effect from March 1, 1970, that is, with effect from the pay bill for March 1970 payable from April 1, 1970.

The pay of all categories shall be fixed in the revised scale at the stage next above his pay in the existing scale whether the existing pay is or is not a stage in the new scale. A weightage of one increment for service of five years and above in the old scale of pay in which he was drawing pay shall be allowed.

Pay scales of the categories not mentioned in the statement will be revised in the light of these proposals. Detailed Government orders will issue in a day or two.

(శ్రీ) సి. వి. కె. రావు :—వీటికాపీలు మా కందరికు అందజేస్తే బాగుంటుందికదా. దీనిపై సభ్యులు అభిప్రాయం తీసుకోడానికి అవకాశంవున్నట్లు బాగుంటుందని నేను భావిస్తున్నాను.

Mr. Deputy Speaker : —Copies will be laid on the Table of the House either this afternoon or tommorrow. డిప్యుటీ స్పీకరుకు దీనిమీదేమైనా వస్తుందికదా.

(శ్రీ) సి. వి. కె. రావు :—వస్తుంది అనుకోండి. ప్రభుత్వం కొంత చేసినది. ఎంతవరకు వెళ్లవచ్చునన్నది డిమాండు లో చర్చించాలంటే నన్నపోదు.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయి :—మార్చినుంచి ఇస్తున్నారా? ఎన్. జి. వోలకు ఇచ్చినట్లు పోయినసంవత్సరంనుంచి ఇస్తున్నారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—ఎన్. జి. వోలకు దీనికి సంబంధంలేదు. పేస్కేల్సు విషయంలోలేదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—పేస్కేల్సు మార్చాము అన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్సుకు కాలేజీ టీచర్లకు యు. జి. సి. స్కేల్సు ప్రకారము ఇస్తున్నారు. వారు డి. ఎ. కూడా గవర్నమెంటు ఉద్యోగులకు ఇచ్చేరేట్లు ఇవ్వాలని అడుగుతున్నారు ఇందులో ఆవిషయంలేదు.

(శ్రీ) పి. వి. నరసింహారావు :—ఇందులో అదిలేదు కాలేజీ లెక్చరర్లకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నాము. కొద్ది రోజులలో వేరేప్రకటన చేస్తాము.

(శ్రీ) వి. వి. కృష్ణంరాజు (తుని) :—ఇంతకాలంగా ఉపాధ్యాయులు ఎన్నో రకాలుగా ఆందోళనచేయడం జరిగింది. ఇప్పుడు విద్యామంత్రిగారు చెప్పింది చూస్తే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ఉన్నశాశయాలకు అనుగుణంగా చేసినట్లు కనిపిస్తున్నది. ఈవిషయంపై చర్చించవలసిన అవసరంలేదు. ఉపాధ్యాయులందరు సంతోషిస్తారు. దీనిని సమర్థించాలని కోరుతున్నాను.

(శ్రీ) టి. ఎస్. మూర్తి (వరంగల్) :—దీనిపై చర్చజరగడంలేదు. అట్లాఅయితే మాకుఅవకాశం ఇవ్వాలి.

(శ్రీ) పి. సుబ్బయ్య :—కొఠారి కమీషనుపై ఈనాడు నిర్ణయాలు వచ్చాయి. చాలాకాలంగా ఎదురుచూస్తున్నది. పోయినసారి శాసనసభ సమావేశంలోగా ఇస్తాము అన్నారు. రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఆగస్టునుంచి రావాలి. ఆగస్టునుంచి కాకుండా కొఠారి కమీషను రికమెండేషను ప్రకారం కాకుండా వయామీడియాగా బాగాలేదు.

(శ్రీ) పి. నరసింగరావు :—మంత్రిగారి స్టేటుమెంటు టేబులుపై పెడతాం అన్నారు. కొఠారి కమీషను రికమెండేషన్లుకూడా పెట్టిస్తే బాగుంటుంది.

(శ్రీ) కె. గోవిందరావు :—వివిధపార్టీలవారికి ఒకభాన్సు ఐనాఇవ్వకుండా డిమాండు పూర్తి కావాలంటే చాలాఇబ్బంది. పార్టీలో ఒకసభ్యుడుఉన్న వారికి అవకాశంఇచ్చి పదిమంది ఉన్నవారికి అవకాశంలేకపోతేఎట్లా?

(శ్రీ) సి. వి. కె. రావు :—మాట్లాడుతాం అన్నవారందరికి అవకాశం ఇవ్వండి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రెస్ వారిచ్చే రిపోర్టులు సరిగా ఉండడంలేదు. We are sorry to raise a privilege motion. ఒకసారి

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో డెలిబరేట్‌గా ముఖ్యమైన స్టేట్‌మెంటును ఎవాయిడ్ చేసి స్కాల్పీగా ఇస్తున్నారు సభను రిప్రజెంట్ చేయడం విషయంలో సీరియస్ అవుతుంది. ప్రెస్ అంటే మాస్ గౌరవం వారు ఇర్దుకోకపోతే వారినుంచి జవాబు తెప్పించి అప్పుడుకూడా సరిగాలేకపోతే వియ్ హావ్ టు రైజ్ ఎ సీరియస్ ప్రివిలేజ్ మోషన్.

(శ్రీ బి. హెచ్. సరసింహారెడ్డి: —ప్రెస్‌కు సంబంధించే చెప్పవలసిఉంది. డైలీ న్యూస్‌లో బ్రహ్మానందరెడ్డిగారు మాప్రదర్శనకు వచ్చినప్పుడు హీ ఈజ్ గుడ్ ఇనఫ్ అన్నట్లు వ్రాసారు. బ్రహ్మానందరెడ్డిగారిని గౌరవించడానికి మేము పిలువలేదు అక్కడే చెప్పడం జరిగింది. ఆగకంగా వ్రాయడం సరిగా లేదు. కొండాలక్ష్మణ్‌గారు చెప్పినదానికి అది బేస్‌గావుంది. వారెంగుకు ఇట్లా వ్రాస్తున్నారనేది కొంచెం తమరుచూడాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— వ్రాసి యివ్వండి. You write to me; Othrwise I cannot take action.

Sri Vavilala Gopalakrishnayya :— We appeal to the Press to give it clearly. భూషణ అక్కరలేదు, మూషణ అక్కరలేదు, వున్నంతవరకు అన్యాయము చేసుకుండా రిపోర్టుయిస్తే చాలు. లేకపోతే ప్రివిలేజి మోషను తీసుకు రావలసి వస్తుంది. We do not want to take up such a position. We have got the highest regard and highest respect to the Press. We want to see that their right are protected. At the same time they should see that their rights are protected.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

VOTING OF DEMANDS FOR GRANTS DEMAND NO. XII JAILS

Rs. 1,16,77,000.

DEMAND NO. XIII POLICE Rs. 13,62,72,700

(శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, పోలీసు, జైల్సు ఈ రెండూ కూడ ప్రభుత్వ లక్ష్యాలను బోధపరుస్తున్నవని విన్నవించాను. ప్రభుత్వముయొక్క ఉనికిని ఈ రెండూ కాపాడుతున్నవి. ప్రభుత్వ ఉనికి అంతా కూడ వర్గ స్వభావముతో కూడినది. రాష్ట్రములో రెండు రకాల శాసనాలు వున్నవి. ధనికులకు ఒక శాసనము. పేదవారికి ఇంకొక శాసనము, ధనికులకు లాభము గురించి ఉపయోగించే శాసనాలను అమలుపెట్టడానికి పోలీసులను ఉపయోగిస్తున్నారు. వారికి యిష్టము లేనివారిని నిర్బంధములో పెట్టడానికి పోలీసులను ఉపయోగిస్తున్నారు. ఇది పాలకవర్గము అవలంభిస్తున్న రాజనీతి పోలీసును ఒక రిప్రెసివ్ మెషీనరీగా ఉపయోగించడము. ప్రజల మధ్య పనిచేసే వారిని, వారి హక్కులను కోరే వారిని నిర్బంధములో పెట్టడము రాజనీతిగా ఈ పాలకవర్గానికి వున్నది దున్నేవారికే భూమి అని అడగడము నేరముగాను, ఆ పందర్భములో పోలీసు చేసిన కార్యక్రమము అంతా చాల ఉత్తమ మని ప్రభుత్వ నిర్వచనము. ఈ నాడు మనము ప్రజాస్వామ్యమును అనుభవిస్తున్నాము. పాలకవర్గ మనస్తత్వములో మార్పు రావాలి. ప్రభుత్వమునకు ఈ నాడు ప్రతిపక్షముగా

వున్న వ్యక్తులను, పార్టీలను బెదిరించడానికి, అణగద్రొక్కడానికి ఖచ్చితముగా పోలీసును ఉపయోగిస్తున్నారు. ఏ ప్రభుత్వమైతే పోలీసును తమ పర్గ లక్ష్యాలకు, రాజకీయ లక్ష్యాలకు ఉపయోగిస్తున్నదో ఆ ప్రభుత్వము పూర్తిగా పతనానికు పోతుంది. ఆ ప్రభుత్వము నిజముగా ప్రజానీకానికి ద్రోహము చేసినట్లు అవుతుంది. పోలీసు విధానాన్ని పూర్తి గా మార్చాలి. మార్చక పోతే పాలించే వాళికి ఉపద్రవము, ప్రజలకు ఉపద్రవము. రాష్ట్రములో పోలీసు ఒక రిప్రెసివ్ మెషినరీగా ఉపయోగపడుతున్నది. ఆ రిప్రెసివ్ మెషినరీ పోలీసు స్టేట్ లోనే వున్నది. అధికారవర్గము క్రిందివారిని అణగద్రొక్కడము. పీరంతా కలిసి సామాన్య ప్రజలను అణగద్రొక్కే విధానముగా వున్నది. ఈ విధానమును మార్చాలి. మార్చకపోతే స్వాతంత్ర పరిరక్షణకే అడ్డు తగులుతుంది. ఏ పద్ధతులలో దౌర్జన్యకాండ జరుగుతున్నదీ నా నియోజకవర్గము గురించి చెప్పాను. పోలీసు జరుపుతున్న దౌర్జన్యకాండను ప్రభుత్వము బలపరుస్తున్నది. నక్సలైట్ కార్యక్రమము పేరుతో వారికి వ్యతిరేక సిద్ధాంతాలను లేవదీసేవారిని రక్షపాతానికి గురిచేయడానికి పూనుకొంటున్నారు. ఈ నాడు సరియైన ఆర్థిక సౌండ్, రాజకీయ ప్రణాళికలు అమలు పెట్టినట్లయితే నిర్బంధ విధానము ఉపయోగించవలసిన అవసరము వుండేది కాదు. నేరములు మానినట్లయితే అనంతపురం నుంచి 6 జిల్లాలలో నేరాలు పెరిగినవి. ఖూనీలు కాని, బందిపోటు, దోపిడీ, కన్నపు దొంగతనాలు, పశువుల దొంగతనాలు దొమ్మి కేసులు ఇవన్నీ పెరిగినవి, వీటిని తగ్గించడానికి పోలీసును ఉపయోగించకుండా చిన్నవారిపైన, సామాన్య ప్రజానీకమైన పాలకవర్గము ఉపయోగిస్తున్నది. అది మారకపోతే సంతోష పరిస్థితి తెచ్చి పెడతుంది. జైళ్ళు చూస్తే ఇవి శిక్షా కేంద్రాలుగా వుండడానికి వీలులేదు. ఇవి రిఫార్మ్ చేసేవిగా వుండాలి ప్రతి జైలులో కూడ దానికి మించిన ఖైదీల సంఖ్య వుంటున్నది. పశువులను పెట్టినట్లు పెట్టడము, సరుపాయాలు కలుగచేయకపోవడము జరుగుతున్నది. ఈ పరిస్థితి చూసి ప్రభుత్వము స్పందించవలసి వుంది. ప్రభుత్వము యొక్క వర్గ లక్ష్యము ఈ రెండు డిమాండ్స్ వల్ల స్పష్టమవుతున్నది. ప్రభుత్వము ప్రజలనుంచి ఈ ఛాలెంజిని ఎదుర్కొనవలసి వుంటుంది. నిర్బంధ విధానమును సరిదిద్దుతుందా లేదా అనే పరిస్థితి వున్నది. సరిదిద్దకపోతే ఈ ప్రభుత్వము తీవ్రమైన కష్టాలకు గురి అయిపోతుందని హెచ్చరిస్తున్నాను.

(1) పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఇది పోలీసు రాజ్యమా లేక క్షేమ రాజ్యమని చెప్పే సోషలిస్టు సమానా సమాజమా అనేది నా మొదటి ప్రశ్న. గత 22 సంవత్సరాలుగా క్షేమ రాజ్యమని చెబుతున్నాము. చర్యలన్నీ పోలీసు రాజ్యము వైపు జరుగుతున్నవి. వారి ప్రభుత్వ వర్గ వైఖరి వేరుగా వుంది. కాబట్టి వర్గవైఖరి దృష్ట్యా వారి పోలీసు విధానము వున్నది అంటే ఒప్పుకొందాము. అట్లా కాకుండా క్షేమ రాజ్యమును తీసుకొని వస్తాము. సోషలిస్టు సమానా సమాజను వైపు పోతున్నాము. నాటకీయములో కాలు పెట్టామని చెబితే పోలీసు విధానములో మార్పు రాకుండా వుంటే పోలీసు రాజ్యము అనాలా, క్షేమ రాజ్యము అనాలో తేల్చి చెప్పవలసిన అవసరము

మంత్రి మండలి మీద వున్నది. ఉదాహరణకు ఫులివెందల కాలువ కోసము ఆందోళన జరుగుతూ వుంటే అక్కడ పోలీసులు చేసిన వ్యవహారము ఏమిటి? ఆందోళన కారుల గుడ్డలు విప్పదీసి ప్రదక్షిణ చేయించడము పోలీసు విధానమా? పోలీసు పైశాచిక విధానమా? అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:—అది పాలిటిక్స్ లో మాట్లాడకూడదా?

శ్రీ పూల సుబ్బయ్య:—కాదా అక్కడ ప్రజలు మీరు కావాలనీ ఆందోళన చేస్తున్నారు. ఏమి అంటారో అర్థము కావడము లేదు. ఎక్కడైనా సమ్మెలు జరిగితే ఆ సమ్మెలో ఎప్పుడూ మేనేజిమెంటు వైపునే పోలీసు వైపు వుండడము, మేనేజిమెంటును రక్షించడము అనేది పరిపాటి అయింది. న్యాయమైన సమ్మె అయినప్పటికి కోర్టే ఆఫ్ కాండక్టు ప్రకారము స్ట్రైకర్స్‌కి సహాయము చేయవలసి వుండగా సహాయము చేయకుండా మేనేజిమెంటుకు సహాయము చేయడము ఎలాంటి విధానమని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్ర మొత్తం మీద కంచికచర్ల మొదలు ఏలూరు వరకు హరిజన హత్యలు చూస్తున్నాము హరిజనుల హత్యాకాండను ప్రభుత్వం ఎలా చూస్తున్నదో నాకు అర్థం కావడంలేదు. ఇది చాలా ప్రమాదమైన విషయం ప్రభుత్వానికే కాదు. సమాజానికి, దేశానికి ప్రమాదం కలిగే విషయం. దేశంలో అప్పుడుగున వున్న హరిజన జనాభామీద దౌర్జన్యకాండ జరుగుతూవుంటే ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. హరిజన హత్యలు జరిగినచోట వెంటనే దిర్యాపులు జరిపించి ఆ వివరాలు తెలియచేయాలి. ఆ నేరస్థులను వెంటనే శిక్షించకపోతే చాలా ప్రమాదపరిస్థితులు ఏర్పడతాయి. నక్సలైట్స్ వున్నారు వారు ఒక సిద్ధాంతానికి కట్టబడి వున్నారు. వారి వ్యవహారాలు ఏమిటో గమనించాలి. దేశంలో ఈనాడు నిరుద్యోగం పోలేదు. ఆకలిమంటలు పోలేదు, దేశంలోని వ్యత్యాసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. వీటిని ఎలా ఎదుర్కొని పరిష్కరించాలనేది ప్రభుత్వమునకు వున్న సమస్య. నక్సలైట్స్ చేసేది రైటు అని మేము ఒప్పుకొనడంలేదు. అయినా ప్రభుత్వం తుపాకులతో ఎదుర్కొంటామంటే ఆ సమస్యలన్నిటిని ఎదుర్కోలేరు. పది మంది నక్సలైట్స్ చచ్చినా వేయిమంది నక్సలైట్స్ తయారయే పరిస్థితి వుంది. దేశంలోని రాజకీయ పరిస్థితులు అట్లా వుంచండి, సమాజంలోని పరిస్థితులను అదుపులో పెట్టటం చాలా అవసరం. వైల్ జిల్ పీపుల్‌కు సంబంధించిన కార్యక్రమాలు వకడ్‌బందీగా చేయకుండా నక్సలైట్స్‌ను పూర్తిగా తుపాకులతో అణుస్తాం అంటే అది కేవలం భ్రమ అని దాన్నిగురించి తీవ్రంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇక పోలీసు విధానం చూస్తే దానిలో వున్న లంచగొండితనం ఎల్లా అరికట్టటం అనేది ఆలోచించాలి. ఒక ఇంట్లో దొంగతనం జరిగి అర్జి ఇస్తే ఎంత మాకు ఇస్తావు అనే పరిస్థితి వుంది. ఇద్దరి మధ్య కొట్లాట జరిగితే ఇద్దరి దగ్గరా డబ్బు తీసుకోవడం అనే పద్ధతి వుంది. These are not exaggerated, nor are they facts far from truth. I will prove every fact. ఇలా లంచగొండితనం విపరీతంగా వున్నప్పుడు లా అండ్ ఆర్డర్ ఎలా మెయిన్‌టైన్ చేయగలరో నాకు అర్థం కావడం

కేవలం శాంతిభద్రతలను కాపాడటమే పోలీసుల భాధ్యతకాదు. అణగారి వున్నవీళ్ళ ప్రయోజనానికి న్యాయం కలిగేటట్లుగా కూడా చూడాలి. లంచం ఎవరు ఇస్తే వారి భరతం పోలీసులు పని చేసే పద్ధతిని అరికట్టాలి. వారికి తక్కువ జీతాలు వుండడం కూడా ఒక కారణం. వారికి స్వల్ప జీతాలు ఇస్తూ లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయమంటే ఎలా చేయగలరు? అదే లంచగొండితనానికి దారి తీస్తున్నది. ఒక కానిస్టేబుల్ ప్రాణాలకంటే కోర్టుకు వెళ్ళాలంటే ఒక్క రూపాయి డబ్బయినయిదు పైసలు ఇస్తే రెండు పూటలా భోజనానికి, కాఫీకి ఎట్లా సరిపోతుంది? లివింగ్ ఇండెక్సును దృష్టిలో పెట్టుకొని పోలీసు కానిస్టేబుల్‌కు వంద రూపాయలకు తక్కువ కాకుండా జీతాలు ఇవ్వాలి. పోలీసులను విస్తారంగా పెంచుతామని అంటున్నారు. వారి సంఖ్య పెంచడం ప్రధానం కాదు. వారికి సరైన జీతాలు ఇచ్చి, వారిలో లంచగొండితనం అరికట్టించి సరిగా లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయిస్తూ అందరకూ న్యాయం కలుగచేసేట్లు చూడాలి.

ఇక, జైల్స్ విషయం వుంది. రాజమండ్రి జయిలు చూస్తే భూతలంలో నరకం, ఎన్నిసార్లు ఎంతమంది ఎసెంబ్లీలో చెప్పినా దానిలో మార్పురాదు. అక్కడ వుండే ఐరన్ బెనల్స్ మార్చమంటే మార్చరు. అక్కడ కమిటీ వుంది అందులో ఆ ప్రాంతానికి చెందిన యం. ఎల్. ఎ. మెంబరుగా వుండరు. అక్కడి మెంబర్‌ను కమిటీలో మెంబర్‌గా వేయండని అడిగితే ఎందుకు వేయరు? ఆ విషయం వెంటనే ఆలోచించాలని మనవిచేస్తున్నాను ఎక్కడో ఒకటి రెండు హైదరాబాదువంటిచోట్లతప్ప మిగిలిన సెంట్రల్ జైల్స్‌లో కెపాసిటికి మించి ఎక్కువమందిని వుంచుతున్నారు. క్రిక్కిరిసి వుంటే ఆరోగ్య పరిస్థితులు ఎలా వుంటాయో ఆలోచించాలని కోరుతున్నాను. జైలులో వున్నవారుకూడ మనుష్యులే వారిని, వారి పరిస్థితులను మార్చాలి అనే ధోరణిలో జైల్స్‌లో వ్యవహారాలు మార్చాలి. నిన్ననో, మొన్ననో జైలులో ఇచ్చే ఆహారపదార్థాలు ఎలా వున్నాయో ఇక్కడకు తీసుకువచ్చిచూపించారు, కుళ్ళిపోయిన టమాటోలు పనికిరాని వంకాయలు, రాళ్ళతో కూడుకొన్న పప్పులు ఇవన్నీ చూపించారు. అక్కడ వుండేవారుకూడా మనుష్యులని, వారినికూడా మనుష్యులుగా చూడాలని ఆలా మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను కనీసం మనం ఇంకొకరికి కీడు చేయకూడదు అనే తత్వం వారిలో కలుగచేయాలి. ఆ విధమైన వారిలో తీసుకురావటానికి ప్రయత్నించాలి.

ఇంకొకటిచెప్పి విరమిస్తాను. రూల్సు ఆంధ్రకు తెలంగాణకు ఉన్నవి. అవి ఇంటిగ్రేటుచేయాలి. 1965లో నేను జయిలు డిమాండుమీద మాట్లాడాను. ఇప్పుడు మళ్ళి మాట్లాడుతున్నాను. అప్పుడేమి మాట్లాడినానో ఇప్పుడూ అదే మాట్లాడుతున్నాను. రూల్సుకు సంబంధించి, వారికి వీరికి డిఫరెన్సు రెండువేలు. అంత స్వల్పం అయినదానికి ఎందుకు డిలెచేయాలి. ఇక్కడుండె జయిలు రూల్సు ఆంధ్రప్రదేశ్ అంతా ఏకీకరణ చేయడానికి తొడ్డడి జయిల్సులో సంస్కరణ తేవాలని కోరుతూ ఒకే పెచ్చరిక చేస్తున్నాను. యీ పోలీసుపాలనలో

డిమ్రకైజేషను సిద్ధాంతం లేకపోతే యీ సమూహంలో డిమ్రకైజేషను పద్ధతిలో పోలీసు ప్రవర్తించకపోతే ప్రమాదాన్ని ఎదిర్కొనవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.

Smt. J. Eshwari Bai :—Sir, the Jails and Police Demands are before the House for an amount of Rs. 1,16,77,000 and Rs. 13,62,72,700 respectively. Thus, a total of Rs. 15 crores and odd are being demanded and this is to be voted. The hon Minister for Education instead of the hon Chief Minister has moved the Jails Demand and the Home Minister for Police Demand, while in 1968-69 the Jails Demand was moved by the Law Minister and the Police Demand by the Chief Minister. I cannot understand why the Chief Minister has not moved the Jails Demand. Perhaps, he wants to see that the agitators-be they the communists or Separatists-are shown their proper place when once they go into the jails.

These jails in Andhra Pradesh are the worst even to this day. The Rajahmundry jaill is notorious and our friends who were kept there have undergone all experiences. Mr. K. S. Narayana lost his health and so are the other detenues. Once again, inspite of our opposition, the P. D. Bill has been passed.

(Dr. T. S. Murthy in the Chair)

యీ పి.డి. బిలు అపోజు చేసినా మెజారిటీతో పాస్‌చేశారు. యీ పి. డి. బిల్లు ఎంత ప్రమాదమయినదో ఆలోచించలేదు. కమ్యూనిస్టులు, నక్సలైట్లు, తెలంగాణ యిట్స్ భయంచేత యీ పి. డి బిల్లు తెచ్చారు ప్రభుత్వం. యీ అజిటేషను చాల తీవ్రంగా జరుగుతోంది. రేపు తెలంగాణ వారినిగాని అరస్టుచేసినా రాజమండ్రి పంపే అవకాశంలేదు. అక్కడవారిని ఇక్కడపెట్టే అవకాశంలేదు.

(శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు ఎవరిని అరస్టు చేయలేదండి.

Smt J. Eshwari Bai :- On the floor of the House, Sir, I want assurance from the Government that they will not lodge Telangana men in Andhra jails and even import Andhra convicts and keep them in our jails. ఇక్కడ జైల్సు ఇంప్రూవ్ కాలేదు. ముపీరాబాదు సబ్ జయిలులో డబ్బు ఇంప్రూవ్ అవుతోంది కాని జయిలు ఇంప్రూవ్ కాలేదు. అక్కడ డ్రయినేజికూడ లేదు. చుట్టుప్రక్కల కాలనీస్‌లో ఉన్న ప్రజలు దోమలతో బాధపడుతున్నారు. ఆ జెయిలులో ఉన్నవారి చెడ్డ ప్రభావము ఆ కాలని పిల్లలపైన పడుతుంది. జెయిలు సిటీలో ఉండరాదని ఆ సబ్ జెయిలును వుమెన్ కాలేజిగా చేయమని చెప్పాను. వారు వినలేదు. ముపీరాబాదు సబ్-జెయిలు చాల చిన్నది. అందులో 30—40 మందిని డంప్ చేస్తారు. అందులోకి వచ్చినవారిలో చాలమంది పెద్ద రయితుల ప్రోద్బలంతో ఎవరినో కొట్టమని జెయిలులో పెట్టించినవారే. తప్పుచేసినాగాని జెయిలులో మంచిగా చూడాలి. మనకి ఒక పిక్చరు శాంతారాం డైరక్షనుతో వచ్చింది. 'దో ఆంఖే బారాహాత్' అని. Sri Vengala Rao is not a jailor, Sir. He is a Minister

for Police. ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిగారికి చెప్పాలి. అసలు పోలీసు మినిస్టరు ఒకరు, జైలులు మినిస్టరు ఒకరు మనకి. ఎందుకంటే ముఖ్యమంత్రి జైలులదగ్గర ఉంటే ఎంతోమందిని జైలులో పెట్టవచ్చని పోర్టుపోలియోస్ పెంచుకుంటారు. ఇది ప్రజారాజ్యంకాదు. పోలీసురాజ్య అంటాను. అసలు పోలీసుల డ్యూటీస్ ఏమిటి అనేది పెంగళరావుగారు క్లాసెస్ తీసుకోవాలి. ఎక్కడో ఒకచోట చంపేస్తున్నారు పాతస్తున్నారు అయినా పోలీసులు అక్కడకు రారా. డబ్బు ఇస్తే కాల్చివాగాని కేసు మాపప్ చేసేస్తారు. మోటారు సైకిలు ఆక్సిడెంటులో నూరు రెండువందలు ఇస్తే రైటు సైడులో ఉన్నాడు అంటాడు. పోలీసు ఇంత అవకతవకలు చేస్తుంది.

ఒక పోలీసు స్టేషనుకు ఒక యస్. ఐ. ట్రాన్సఫరు అయి ఇంకొక యస్.ఐ. రావాలంటే అక్కడ సర్కిలుకు నేకు వెయ్యిరూపాయ లివ్వాలి. సర్కిలికే వెయ్యిరూపాయలయితే వీడెంత తినాలో చూడండి. పోలీసు యస్. ఐ. మూడు నెలలలో ఒక మోటారుసైకిలు కొనేస్తాడు. పోలీసులు ప్రజలను దోచుకుంటున్నారు. ఇది రామరాజ్యం కాదు. పోలీసు రాజ్యం పోలీసులు బీదలను చాల బాధలు పెడుతున్నారు. ఆజిటేటర్సు శాంతంగా సత్యాగ్రహం చేస్తే పోలీసులు వాని కొట్టి చంపేసినసంగతి తమకుతెలుసు. తెలంగాణ ఆజిటేషనులో 800 పైన వాళ్ళు పొట్టనపెట్టుకున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—ఇదికూడ రాంగ్ ఫిగరు అని చెప్పాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—పోలీసు వాళ్ళపైన మేము అదే చెప్పుతూ ఉంటాము. ఎంతవరకు అయితే మీరు పోలీసు వాళ్ళను improve చేయరో అంతవరకు మేము చెప్పుతూనే ఉంటాము. మొన్నకూడా జరిగిన సంగతి, ఒక Mayor ఒక M.L.A. ఆయనపైన కూడా వాళ్ళు ఏదో దౌర్జన్యం చేశారనే సంగతి తెలుసు. అసలు జైలులో భోజనం సంగతి ఉన్నది. మూణ్ణీరావు గారు తీసుకువచ్చి చూపించినారు. జైళ్ళలో ఉండేవాళ్ళు ఏమైనా పశువులా, వాళ్ళు మనుష్యులు కారా ? వాళ్లకు సరియైన భోజనము పెట్టకూడదా ? ఇంత డబ్బు కేటాయించినప్పుడు, వాళ్లకు ఎందుకు భోజనము సరిగాపెట్టకూడదని, అన్నములో ఆన్నీ రాళ్ళు ఉంటాయి. పప్పులో ఏదో వేస్తారట. వారానికి ఒకసారి అయినా కాయగూరలుకూడా ఇవ్వరు.ఎందుకంటే నాకు తెలుసు నేను కూడా జైలులో ఉండివాను. నేను చూసిన జైలు సంగతి చెప్పుతున్నాను. ఎవరైనా జైలుకు political agitation సందర్భములో పోయినప్పుడు, వాళ్ళను గురించి జైలులో improvement ఉండాలి. ఈ గవర్నమెంటు ఏదో మేము పెద్దగా చేస్తున్నామని గొప్పగా చెప్పుకొంటూ ఉంటుంది ఏమి improve చేస్తున్నారు ? Political circleలో మంత్రులను improve చేస్తున్నారు. కాని ముఖ్యంగా జైళ్ళలో convicts కు గాని political prisoners కు గాని ఏలాంటి సదుపాయాలు లేవు. ఇప్పుడైనా గాని ప్రభుత్వమువారు వాటిని improve చేస్తారా అని అడగుతున్నాను.

తరువాత, ఒక information, మీకు ఇవ్వవలసింది ఉన్నది. మన State Police, Central Police పైన 45,000 rupees per month ఖర్చుపెడుతున్నామంటే, మరి Centre ఏమైన మనకు ఆదాయము ఇస్తుందా? అటువంటిది మాకు చూపించలేదు. అది ఎంచేను చెప్పుతారా?

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్షా, ఈ Jails and Police Demand కు allot చేసిన మొత్తము చాలా meagre అని చెప్పాలి ఎందుకంటే, పైన కొన్ని ఆదాయములో, 11 కోట్లు అంత పెద్ద amount కాదు. ముఖ్యంగా శాంతి భద్రతలు కాపాడాలంటే, మనము పోలీసులమీద ఆధారపడాలి. ఇప్పుడు శాంతి భద్రతలు లేకుండా చేసినదానికి కారణభూతులు ప్రభుత్వమని చెప్పుతున్నాను వారికి ప్రోత్సాహము, ఉత్సాహము కల్పించాలని గౌరవ సభ్యులు పెద్దలు చాలా మంది చెప్పారు. గత సంవత్సరం Demand లో కూడా చెప్పారు. వారి unvilling conditions బాగా లేవు, వారికి facilities ఏమీలేవు. వాళ్ళను ఎట్లా better చేయాలని చాలాసార్లు చెప్పినా, ఒక academic interest తో చెప్పినట్లు ఉన్నదిగాని దాని implementation లేదు. అసలు implementation లేకపోవటానికి నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే మేము చెప్పిన సూచనలు కొన్ని గుర్తుపెట్టుకొని వాటిలో పనికివచ్చిన సూచనల అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని ఇప్పుడు ప్రతి ఒక్కరుకూడా నీతి నిజాయితీగా నిర్మలమైన ప్రభుత్వము కావాలని కోరుకొంటారు. నీతి నిజాయితీ, నిర్మలమైన ప్రభుత్వము ఎట్లా వస్తుంది? ముఖ్యంగా శాంతి భద్రతలు కావాలి. శాంతి భద్రతలు కావాలనుకొంటే ఏమి చేయాలి? ఇప్పుడు ఒక గౌరవ సభ్యుడు చెప్పినట్లు, చాలా అంచగొండితనము పోలీసు డిపార్టుమెంటులో ఉన్నదని అన్నారు. నిజమే, చాలా దారుణంగా ఉన్నది. దానికి వారిని కేవలం నిందించడానికి వీలులేదు. ఎందుకంటే constable ఆదాయము, జీతముగాని D. A. గాని చాలా తక్కువగా వున్నాయి. Constables, Head Constables Ministerial staff వీరి జీతాలు, అలవెన్సులు పెంచాలి. అంతే కాదు, వాళ్ళకు quarters లేవు, houses లేవు. Rented buildings లో ఉంటున్నారు. Rented buildings లో ఏదో మొగనూటాలు పడవలసివస్తుంది. ఇంటర్ ఫియరెన్సు ఉంటుంది అంతే కాకుండా వాళ్లు సొసైటీతో డీల్ చేయలసియుంటుంది కనుక వాళ్లకు ప్రత్యేకంగా క్వార్టర్సు కట్టిస్తే బాగుంటుంది అంతే కాదు వాళ్ల సర్వీసెస్ అవసరమైనప్పుడు, ఏ అర్ధరాత్రో వాళ్లను రిక్విజిషన్ చేయాలంటే వాళ్లంతా ఒక చోట ఉంటే రిక్విజిషన్ చేయవచ్చు. అంతే కాదు. వాళ్లకు వెహికల్సు లేవు. అనవసరంగా పంచాయితి రాజ్ డిపార్టుమెంటుకు 2.3 వెహికల్సు ఇచ్చినారు. కాని ముఖ్యమైన పోలీసు డిపార్టుమెంటుకు వెహికల్సు లేవు, ఎస్పెషల్ రూరల్ ఏరియాస్‌లో ఒక పోలీసు స్టేషన్ 20 మైల్లు, 30 మైళ్లు ఏరియాకు కేటర్ చేయవలసియుంటుంది. రిపోర్టు ఇస్తే, వాళ్లు కావాలంటే కానేపు వాళ్ళ మాకు మెన్ లేరు అంటారు. రావడానికి బయలుదేరితే, కానేపు బస్సు అంటారు. కానేపు సైకిల్ వేసుకొని వస్తారు, ఈ రకంగా అవసరమైన

పోటుకు వాళ్లు వచ్చేసరికి చాలా కాలము పడుతుంది వాళ్లు ఎప్పుడు కూడా అవసరం అయిపోయిన తరువాత వస్తూ ఉంటారు ముఖ్యంగా పిమిటివ్ పోలీసు ఎప్పుడైతే పెట్టాలో అప్పుడు పెట్టరు. కాని అది అయిపోయిన తరువాత పెడతారు. అవసరం లేకపోవడము. ప్రిమిటివ్ పోలీసు స్టేషన్ పెట్టి, ఒక జి.ఓ ఇస్యూ చేస్తారు సంవత్సరం పాటు అది అక్కడ ఉంటుందని. కాంట్రి ఇది గుర్తు పెట్టుకొని, అవసరంలేనప్పుడు, కండిషన్స్ మెరుగుపడినప్పుడు, ప్రిమిటివ్ స్టేటస్‌ను తీసివేసే చర్యకూడా తీసుకోవాలి అంతేకాదు, నాకు ఒక విషయము తెలుసు ప్రొమోషన్ కొరకు ఒకాయన పిటిషన్ పెట్టుకొంటె దానిమీద కొన్ని నెలల తరబడి ప్రభుత్వము చర్యతీసుకోలేదు. ఒకాయన ఊరి నుంచి వెళ్లుతున్నాడు. మార్గములో సంపబడ్డాడు. ఆ జేబులో పిటిషన్ కూడా ఉన్నది ఎవిడెన్సులో కూడా దాఖలు చేశారు. కాబట్టి క్రైములో యాక్షన్ తీసుకోనందువల్ల చాలా అనర్థకాలు జరుగుతున్నాయి. మీరు, అవసర మైతే, పోలీసు స్టాఫ్‌ను పెంచుకోండి వాళ్లకు జీతాలు పెంచుకోండి. వారి పరిస్థితులు మెరుగుపరచండి అంతే గాని మరి ఏ సమయములో ఏది చేయాలో అది చేయకపోతే, చాలా ఇబ్బందులు వస్తాయి. అంతే కాదు, ఇంకొక విషయము కూడా ఉన్నది. "జస్టీస్ డిలేయ్డ్ ఈజ్ జస్టీస్ డినైడ్". ఈ మధ్య ఒక సర్పంచ్ మిల్క్ పవుడర్ మిసప్రొప్రియేట్ చేశాడు, ఆడచ్చా లాగేసినాడు. దాదాపు ఒక రిపోర్టు ఇచ్చాము ఈ అసెంబ్లీలోకూడా ఒక ఎల్.ఎ.క్యూ వేశాము. వేస్తే, పోలీసువారికి రికార్డ్సు పంపారు. పంపిన తరువాత కంప్లెయింట్ పోలీసువాళ్ల దగ్గరకు పోతే నాకు మీరు 300 రూపాయలు ఇస్తే, ఛార్జిషీట్ పెట్టిస్తాను లేకుంటే పెట్టించను అంటాడు వాడు మీద వాడు, ఏ సర్పంచ్ లాగేసినాడని రిపోర్టు ఇస్తే. 300 ఇవ్వనుంటాడు కాని వాడు ఇవ్వలేడు. అటువంటివన్నీ అరికట్టాలి. వారి పరిస్థితులు ఏమిటంటే వాళ్ళ పోస్టింగు ఆకామడేషన్ కాకుండా, వెహికల్స్ లే పోవడమే కాకుండా, వాళ్ళకి పర్డీమ్ అలవెన్సు అని ఇస్తారు; పెద్ద ఆఫీసరుకు 200 రూలు ఇస్తారు, చిన్నవాళ్లకైతే ఇంకా చాలా తక్కువ ఇస్తారు. ఇది అయిదేళ్లకు గాను ఇస్తారు. డి.ఎస్.పి వాళ్లకు కూడా ఇస్తారు. వారు ఇచ్చేది 200 రూలు అయితే, వీళ్లు 400 రూపాయలు ఖర్చుపెట్టవలసియుంటుంది. కాబట్టి అది కూడా పెంచాలి. అంతేకాదు, స్టేట్ సర్వీసెస్‌ను కూడా, డి.ఎస్.పీస్ వారి విషయములో స్టేట్ సర్వీసెస్‌ను కూడా మనము ఎన్‌కరేజ్ చేయాలి. ఇప్పుడు ఐ.పి.ఎస్‌కి, స్టేట్ సర్వీసెస్‌కి ప్రమోషను విషయంలో 3:1 రేషియోలో ఉన్నది. దానివల్ల. 16 సంవత్సరాలు సర్వీసు చేసినా కూడా వాళ్లకు ప్రమోషన్ లేకుండా వారికి ఇన్‌సెంటివ్ లేకుండా ఉన్నది. మెరిట్ ఉన్నవాళ్లకు ఏదైనా రివార్డు చేస్తే, వాళ్లు ఏదైనా మంచి చేయగలుగుతారు. కనుక అది కూడా దృష్టిలో పెట్టుకొని వారికి ప్రోత్సాహం ఆ విధంగా కలుగజేయాలి. కాని వాళ్లు అలాగే రిటైర్ అయితే, ప్రోత్సాహము లభించకపోతే వారు ఏమీ చేయలేరు అని నేను మనవిచేస్తున్నాను. కనుక స్టేట్ సర్వీసెస్, ఐ.పి.ఎస్.వాళ్లు వారు సగము వీరు సగము కనీసము ఆ విధంగా చేస్తే బాగుంటుంది. ఈ మధ్య

ఆరు పోస్టులు వచ్చినాయి. అవి ఫిలప్ చేసేదానికి డి.ఎస్.పిస్ నుంచి తీసుకొంటామని అన్నారు. కాని తీరా వచ్చేటప్పటికి, 4 ఐ.పి.ఎస్.లు ఇచ్చారు, రెండు పోస్టులు ఇచ్చారు. ఈ విధంగా జరుగుతున్నది. అంతేకాకుండా గ్రామాలలో చిన్న చిన్న బస్తీలలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. గ్యాంబ్లింగు హౌసెస్, బ్రోతల్ హౌసెస్, అమ్యూజ్‌మెంటు పార్కులు అని చిన్న చిన్న బస్తీలలో ఇవన్నీ ఉన్నాయి. మరి పోలీసువాళ్లకు సంబంధము లేకుండా ఇవన్నీ జరుగుతున్నాయంటే ఎవరు నమ్మరు. పోలీసులకు అందరికి తెలుసు కాబట్టి అది ఎఫెక్టివ్‌గా స్టాప్ చేయాలి. ఇది వారి దృష్టికి చాలాసార్లు వారి దృష్టికి తెచ్చాను. పైవారుకూడా ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఆ అమ్యూజ్‌మెంటు పార్కులో చిన్న చిన్న కుర్రవాళ్లంతా, దారి తప్పిన కుర్రవాళ్లు అంతా వచ్చి ధాన్యము కాస్తా, కూస్తా ఉన్నట్లయితే అది తీసుకు వచ్చి అది వాళ్లకు అక్కడ పెడుతున్నారు. అట్లాగే గ్యాంబ్లింగ్ హౌసెస్. వీటి విషయంలో తప్పనిసరిగా చర్య తీసుకోవాలని నేను ముఖ్యంగా మరి మరీ కోరితే, వాళ్లు సరే అంటున్నారు. ఈ సూచనలన్నీ అమలు పరచడానికి ప్రయత్నం చేయాలని చెప్పుతున్నాను. పోలీసు కాన్‌స్టేబుల్స్‌కు జీతాలు పెంచాలని, వారికి హౌసింగ్ ఎకామడేషన్ ఇవ్వాలనికోరాము. కాని అది జరగలేదు. మంత్రిగారు యీ విషయాలన్నీ గుర్తు పెట్టుకొని అమలుజరపాలని కోరుతున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):—అధ్యక్షా, గౌ. మంత్రిగారు ప్రవేశపెట్టిన బైలు, పోలీసు డిమాండ్స్‌ను బలపరుస్తున్నాను. ఇవాళ ఆంధ్ర ప్రదేశ్‌లోఉన్న పరిస్థితులను ప్రతిపక్ష సభ్యులు గమనించాలని కోరుతున్నాను. పోలీసు డిమాండ్ చాలా పెరిగింది అని చాలా మంది వాదన తెస్తున్నారు. సామాన్యమానవునియొక్క జీవితపరిస్థితులు సక్రమంగా, ప్రజాస్వామిక పరిధిలో నడుచుకోటానికి అవకాశం కలుగజేస్తే తప్పకుండా పోలీసు అవసరం ఉండదు. దానిని పెంచవలసిన పరిస్థితి ఉండదు. కాని ఏదో ఒక ఉద్యమం పేరిట రాజకీయ స్వార్థంతో కొన్ని కార్యక్రమాలు, అరాజక పరిస్థితులు సృష్టించినపుడు వాటిని అణచివేసి ప్రజలయొక్క శాంతి భద్రతలను కాపాడటానికి పోలీసు బలగాన్ని పెంచవలసి ఉంటుంది. కఠినమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది. ఇవాళ దేశంలో ఏ రాజకీయ సమస్యనైనా తమ స్వార్థానికి ఉపయోగించుకొనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజోపయోగకరమైన పద్ధతులు ఆలోచించాలనే దృక్పథం నానాటికి సన్నగిల్లుతున్నది. విద్యార్థులను రాజకీయ రంగంలో పాచికలుగా ఉపయోగించుకొని విద్యా సంస్థలను నాశనము చేయుటము, ప్రజల ఆస్థులకు, ప్రభుత్వ ఆస్థులకు నష్టం కలుగజేయటానికి వారిని ఉపయోగించుకోవటం మన ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదు. ఇండోనీషియాలో విద్యార్థి మూవ్‌మెంట్‌వల్ల ఏమి జరిగిందో చూస్తున్నాము. పాకిస్తాన్‌లో ఆరకమైన ఉద్యమం వచ్చినపుడు దానిని తప్పనిసరిగా అణచివేయటం జరిగింది. విద్యార్థులను తమ స్వార్థానికి ఉపయోగించుకోవటం అన్యాయము. విద్యార్థులకు రాజకీయ సమస్యలతో సంబంధంలేదని, వారిని విద్యా విషయాలు చూసుకోమని చెప్పి ఎంతో రాజకీయాలకు దూరంగా వుంచితే బాగుంటుంది. తెలంగాణా సమస్యతో

విద్యార్థులను ముందు పెట్టటం, బస్సులను కాల్పించటం, బస్సులను పగుల కొట్టించటం, ఎక్కడైనా అంగళ్లు తెరిస్తే దోపిడి చేయటం యీ రకంగా అరాజ కాన్ని సృష్టిస్తే తప్పని సరిగా దీనిపైన చర్యతీసుకోవలసివస్తుంది. ఆ విధంగా చర్య తీసుకొన్నప్పుడు కొట్టారు, అరెస్ట్ చేశారు; కాల్పులు జరిపారు అని మొసలి కన్నీరు కారిస్తే ప్రయోజనంలేదు. విద్యార్థులను రాజకీయాలకు దూరంగా వుంచినపుడే మనం ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకోగలుగుతాము. లేకపోతే విధిలేని పరిస్థితిలో డిక్టేటర్ షిప్ తెచ్చినవారం అవుతాము. తెలంగాణా ఉద్యమం మొట్టమొదట కోర్కెలతో ప్రారంభం అయింది. అది సబబు అయింది. దానికి కావలసిన చర్యలు తీసుకోవటం జరిగింది. కాని తర్వాత వారు ప్రత్యేక తెలంగాణా కావాలని, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కోరే మనస్తత్వానికి దిగజారిపోవటం జరిగింది. ప్రతి సమస్యపై ప్రజాభిప్రాయసేకరణ చేయాలంటే పూర్వం సంస్థానాలుగా ఉన్నటువంటి ప్రాంతాలలో మైసూరులో మరి ఇతర ప్రాంతాలలో ప్రజల అభిప్రాయం కోరితే, వారు మళ్ళీ రాజరికం కావాలి అంటారు. ఈ సమస్యలపైన ప్రజాభిప్రాయం తెలుసుకొనటం అంటే మనం ప్రజాస్వామ్య పంథాలో పయనించకుండా అరాచక పరిస్థితులు సృష్టించి ప్రజా స్వామ్యాన్ని కోల్పోయే పరిస్థితులకు దారితీసే విధంగా ప్రయత్నం చేయటమే అవుతుంది. శాంతియుత పద్ధతులలో తమతమ అభిప్రాయాలు చెప్పుకోటానికి ప్రతి వారికి అవకాశం వుంది మొన్న మార్క్సిస్ట్ సభ్యులు రైతులు యాత్రచేసి వారి బాధలు, సమస్యలు ఏమిటో ప్రభుత్వానికి చెప్పుకొన్నారు. వారు శాంతి యుతంగావచ్చి చెప్పుకొన్నారు. అట్లాగాక, అరాజకాన్ని సృష్టించి, బందులు జరిపితే శాంతియుత పరిస్థితిలో ప్రజాజీవితం నడిపించటంకోసం కఠినమైన చర్యలు తీసుకో వలసివస్తుంది ఎవరు అధికారంలోఉన్నా, అది ప్రభుత్వ బాధ్యత అయివున్నది. అరాజక పరిస్థితులు సృష్టించినప్పుడు పోలీసులు చర్య తీసుకొంటే దీనిని పోలీసు రాజ్యం అంటే లాభంలేదు. నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి పోలీసుల తీరాలు పెంచటానికి ప్రయత్నంచేయాలి పోలీసు అందరు ఒకేచోట ఉండటానికి వారికిక్వార్టర్స్ ప్రొవైడ్ చేయాలి. ఏవైనా అవాంతర పరిస్థితులు వచ్చినప్పుడు వారందరినీ ఒకచోటనుండే సేకరించి తీసుకుపోవటానికి అవకాశం ఉంటుంది. భర్తలు బయటకు పోయినప్పుడు అక్కడి స్త్రీలకు ప్రొటెక్షన్ ఉంటుంది ఐ పి ఎ. కు డైరక్ట్ సెలక్షన్స్ ఉన్నవి. ఇక్కడ స్టేటులో సెలక్షన్స్ ఉన్నవి. వాటికి సంబంధించి కొంత అన్యాయం జరుగుతున్నది. డి. ఎస్. పి. అయిన తరువాత ప్రమోషన్స్ వస్తున్నాయి. కాని ఇక్కడ స్టేటులో కొంతమందికి 15, 20 సం.ల సర్వీసు ఉన్నా సెలక్షన్ రావటంలేదు. ఆ ప్రమోషన్స్ విష యంలో ఒక రేష్యో 50-50 పెట్టి వాటికి సౌకర్యాలు కలుగజెయ్యాలి. డ్రస్ అలవెన్సు 6 సం.లకు 200 మాత్రమే యిస్తున్నారు అది చాలా అన్యాయం. సంవత్సరానికి రెండు టోపీలు మార్చాలన్నప్పుడు-వాటిని కొనాలంటే 8 రు.లు అవుతుంది. వాటిని ఉతికించటానికి చాలా ఖర్చు అవుతుంది. కాన్స్టేబుల్స్‌కు

సంవత్సరానికి 2 జతలు మాత్రమే ఇస్తున్నందువల్ల వారు నీట్ అయిన డ్రెస్ వేసుకోడానికి అవకాశం లేకుండా వుంది ఆ అలవెన్సు పెంచాలి. తాలూకా లెవెల్‌లో వున్న ఎస్. ఐ. లకు డిప్యూటీ తహసీల్‌దారుకు ఇస్తున్న గ్రేడ్ ఇవ్వాలి. వారికి వెహికిల్స్ ప్రొవైడ్ చేయాలి. ఆంధ్ర తెలంగాణా జైళ్ళ మధ్య డిస్క్రిమినేషన్ ఉంది. అక్కడ పొట్టిచొక్కాలు ఇస్తున్నారు. ఇక్కడ పొడుగాటి చొక్కాలు ఇస్తున్నారు. ఆహారం విషయంలో ఇక్కడ వారానికి ఒకరోజు నాన్ వెజిటేరియన్ ఫుడ్ ఇస్తున్నారు. ఆ ప్రాంతంలో పెట్టటంలేదు. ఈ విధమైన డిస్‌పారిటీ లేకుండా, రెండు ప్రాంతాలలోని జైళ్ళలో ఒక వర్ధతిన సౌకర్యాలు కలుగజేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఈ పోలీసు డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. శాంతి భద్రతలను కాపాడటంలో యీనాడు పోలీసు ప్రభుత్వంతో సహకరించవచ్చును గాని, ఆది కేవలం కొంతమందికే లిమిటెడ్ పోలీసుగా మారిపోయింది. ఈ పోలీసు పేదవారికి ఉపయోగపడడంలేదు. వీదవాడు అప్లికేషన్ యిస్తే, దానిమీద ఎంక్వయిరీ చేయటంగాని, ఎఫ్. ఐ ఆర్. ఇష్యూ చేయటంగాని, డైరీలో ఎంటర్ చేయటంగాని జరగదు. అప్లికేషన్ ఇచ్చినప్పటికీ దానికి రశీదు ఉండదు. అప్లికేషన్‌తోబాటు 100 రూ. 200 రూ. చెల్లించుకొంటేగాని యాక్షన్ తీసుకోవటం జరగదు. ఆ కౌంటర్ ఇంకా ఎక్కువ డబ్బు ఇస్తే, వారిపైన యాక్షన్ తీసుకోవటం జరగదు. హుజూరాబాద్ తాలూకాలో వావిలాల గ్రామంలో అక్కడి పెత్తందారుకు పేద ప్రజలకు పోరాటము జరిగితే — ఒకరు చనిపోవటం జరిగింది. చనిపోతే—స్పెసిఫిక్‌గా పోలీసువారు కావాలని ఆ ఊళ్లో లేనివారినికూడా కేసులో ఇరికించి - ఇప్పుడు వారిని రిమాండ్‌లో ఉంచినారు. ఈనాడు ఆ ఊరి పెత్తందారు ఆ జైలులో ఉన్నటువంటివారి భార్యలను పోలీసువారికి అప్పజెప్పారు. వారి పంట పొలాలను ఎకరానికి 5 పుట్లు, 10 పుట్లు పండే మెరక తోటలను సర్వనాశనంచేశారు, వంట అంతా దోచుకుపోయారు. వారు పేద ప్రజానీకం, గౌడసమాజానికి సంబంధించిన వారు, పెత్తందారు ఆ ఊళ్ళో ఉన్న తాటి చెట్ల తలలన్నీ నరికించాడు కల్లు పారకుండా. వీద ప్రజానీకం మీకు surrender అవుతున్నామని surrender అయి కుంతరపున 10 వేలు 20 వేల రూపాయలు యిచ్చిన ఉదంతాలు ఉన్నాయి. మాకు అప్లికేషన్ రాలేదని వెంగళరావుగారు అనవచ్చు. మేము adjournmen motion పెట్టినాము Call attention పెట్టినాము. వారికి application రావు. వారు అప్లికేషన్ యివ్వడానికి భయపడుతున్నారు. అప్లికేషన్ యిచ్చిన తరువాత ఆ application పైన చర్య జరగకపోగా, మవ్వు application యిచ్చావా అని రాత్రి యిల్లు కాల పెట్టడం, వాళ్ళను కొట్టడం తటస్థిస్తుంది. కావాలంటే వెళ్ళి చూడండి. అక్కడ పరిస్థితి ఏమి ఉన్నది. అక్కడ ఎందుకు revolt అయినారు? ఒక విప్లవం వచ్చినది, ఒక క్రాంతి వచ్చి ఆ జమీందారు యింటిపై బడితే ఘర్షణ జరిగి ఈ వ్యక్తి చనిపోతే, చని పోయినాక case పెడితే ఈ విధంగా చేస్తున్నారు. ఆ జమీందారు పోలీసు వాళ్ళనందరిని కూడ కట్టుకొని ఎంత మంది ఉన్నారో అంత మందిని పేర్లు పెట్టి

బెదిరిస్తే ఒక్కొక్కరు 10 వేలు 20 వేలు గ్రామ గ్రామానికి చందాలు తీసుకు వచ్చి ఆ జమీందారుగారికి యిచ్చినారు. మీరు కేసులు పెడతామంటే వాళ్లు application యివ్వకపోవడానికి కారణం ఏమిటంటే పోలీసు బలగం అంతా జమీందారుగారి యింటిలో దిగుతుంది. జమీందారుగారి జీపులోనే వస్తారు. వాళ్ళకు జీపులు లేవు. మాకు జీపు లేదు అంటే ఈ జమీందారుగారు జీపు పంపుతారు. జమీందార్ గారి యింటిలోనే దావత్ అవుతుంది. జమీందారుగారి యింటిలో భోజనం దొరుకుతుంది. దొరపోయి ఆ యింటిలో దిగాడు కాబట్టి మనం ఏమి చెప్పినా వినరనే పద్ధతి ఉంటుంది. కాబట్టి పోలీసు బలగం ఏసాబ్లస్లోనో దిగి వీర ప్రజల దగ్గరికి వెళ్ళి చూసినట్లయితే ఈ ఉదంతాలన్నీ బైట పడతాయి. గత సంవత్సరం పోలీసు పెద్దపల్లి తాలూకాలో ముల్లెల అనే గ్రామంలో firing అనవసరంగా చేసినది. దాని మీద కేసులు పెడితే కోర్టులో పోలీసు వాళ్ళు పెట్టిన కేసులు తప్పుడు కేసులని prove అయింది. గ్రామ పంచాయితి ఎన్నికలు జరిపిస్తున్న కొలది పోలీసు బలగం అంతా, డి. ఎస్. పి. గారు పెద్దపల్లి పెట్టి అక్కడ camp వేసి హరిజనులను, గవుళ్ళ వాళ్ళను, తెలుగు వాళ్ళను 4, 5 రోజులు పోలీసు స్టేషన్‌లోనే వేసి పుతకపల్లి Sub Inspector వాగా బాదడం జరుగుతుంది. Police firing చేసినప్పుడు హరిజన వాడలోకి వెళ్ళి తగిలింది. దృష్టివశాత్తు చనిపోలేదు కాబట్టి case ఏమి కాలేదు, ఆ S I. గారిని transfer చేయమంటే leave పెట్టమని చెప్పినారు. Leave పెట్టిన తరువాత తన స్వ గ ఊరికి పోకుండా పోతకపల్లి గ్రామంలో ఉండి, ట్రంగ కేసులు పెట్టించడం, వచ్చిన S. I. కి చాడీలు చెప్పడం కాకపోతే అక్కడ చుట్టుపట్ల జనాను పని చేశాడు కాబట్టి ఆ గ్రామాలకు వెళ్ళి అందరిని కలియు కట్టుకొని ఉల్టా case లు పెట్టించి ఈ విధంగా చేస్తున్నారు. అక్కడ జరిగినటువంటి ఉదంతం చూస్తే ఆసలు ఏళ్ళు మానవులేనా అని ఆలోచించుకోవాలి. తోటలు ఎండబెట్టడం, మోటలు కొట్టుకోనియ్యక పోవడం, కీతగాళ్ళను బంద్ చేయించడం, ఈ విధంగా తోటలను లూటీలు చేసి ఈ విధంగా పరేశాన్ చేస్తూ ఉంటే ఎన్నో applications కలెక్టరుగారికి యిచ్చాము. తుట్టతుదకు మంత్రిగారికి యివ్వడం జరిగింది. S. P. గారు action తీసుకోలేదని మినిస్టర్ గారికి application యిస్తే ఈ application S. P. గారి దగ్గరకు పోతుంది. D. S. P. పైన complaint S. P. గారికి యిస్తే అదే D. S. P. కి ఆ application పోతుంది. ఆ D. S. P., S I. కి పంపుతాడు, C. I. కి S. I. పంపుతాడు. S I. enquiry చేస్తాడు. లేకపోతే జమేదారుకు పంపించి enquiry చేయించి మీరు యిచ్చిన application false అని నిరూపణ అవుతుంది. C. I కి యిచ్చినప్పుడే దాని మీద enquiry చేయాలి S. P. కి యిచ్చినప్పుడు S. P., D. S. P. కి forward చేస్తాడు. D. S. P., C. I. కి forward చేస్తాడు. దీనివల్ల జరిగేదేమి ఉండదు. ఈ పార్టీలలో ఎవరికి అయితే మనం direct గా యిస్తామో, ఎవరితో concern అయితే ఉండదో వారితో మాత్రమే enquiry చేయించాలి. మేము రెండు మూడు applications యిచ్చిన తరువాత, Circle Inspector of Police,

S.I. of Police ను కలిస్తే అన్నారు—మీరు ఎన్ని applications యిస్తే ఏమి, ఆ applications మా దగ్గరికి వస్తాయిగదా! Enquiry చేసేది మేమేగదా! మీరు ఎన్ని applications అక్కడ యిచ్చినప్పటికి అవి నిజం అయితే కూడ తప్పు అని మేము వ్రాసి పంపుతామని నాతో direct గా చెప్పినారు. ఎంత ధైర్యమో వాళ్ళకు చూడండి. ఈ పరిస్థితిలో శాంతి భద్రతలు కాపాడడానికి ఉపయోగపడే బదులు కొంత మందికి పెత్తందారులకు, వారికి అనుకూలమైన వారికి మాత్రం ఈ విధంగా ఉపయోగపడుతోందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. జమేదార్ల పేర్లు: వావిలాల అన్నారెడ్డి, నరోత్తమరెడ్డి, జనార్దనరెడ్డి వీరంతాదొరలు. నక్సలైట్ వచ్చినది అంటే భయపడి మూటముల్లె సర్దుకొనివచ్చి మొన్నటిదాకా హనుమకొండలో ఉన్నారు. మళ్లా ఊళ్లలోకి పోయి ఈ విధంగా చేస్తున్నారు. వీళ్లు చేసే చర్యలు ఒకటి కాదు. కేవలం వీళ్ల ప్రజానీకానికే దీనివల్ల నష్టంకాదు. ప్రభుత్వానికి కూడ వాళ్ళు నష్టం కలిగిస్తున్నారు. అబ్కారీ మామ్లూలు ఇంకో వాళ్ళను పట్టనియ్యరు. కల్లు సారాయి దుకాణాలు వేరేవాళ్లు వేలంలోపాట పాడితే ఆ ఊళ్లో దుకాణం దొరకనివ్వరు. ఇల్లు దొరకనివ్వరు. పోతే సారా దుకాణాలు రాత్రిరాత్రివచ్చి దొంగతనం చేసుకుపోతారు. గత సంవత్సరం మా కార్యకర్తలు అక్కడ హాజ్రాజ్ పాడితే అక్కడ గవళ్ళ వాళ్ళందరిని కట్టుకట్టుకొని వాళ్ళ యొక్క లొట్టలన్నీ పగల కొట్ట నియ్యడం, తాడిచెట్లు నరికి వేయడం ఇవన్నీ చేశారు. ఇప్పుడు అక్కడ జరిగేటటువంటి తునకాకు వ్యాపారంలో యితరులు వచ్చి ఎవరు పాటపాడకుండా రెండున్నర లక్షల యొక్క వ్యాపారాన్ని 60 రూపాయలు వేలంపాటలో తీసుకోవాలని ఒక పన్నాగం పన్నుతూ ఊరూరికి భూములు ఉన్నవారితో కాగితాలు వ్రాసుకొని ప్రభుత్వానికి కూడ నష్టంచేసే పరిస్థితి యున్నది. కాబట్టి దయచేసి వీళ్ళ చర్యలను అరికట్టవలసిందిగా పోలీసు మంత్రిగారికి మనవిచేస్తున్నాను. తాలూకా level లోకి కనీసం పోలీసు డిపార్టుమెంటువారికి ఒక జీప్ ఉండాలి. జీప్ లేకపోతే ధనవంతులకు ఆశించి 30 మైళ్ళు 20 మైళ్ళ బండ్లమీద పోతే ఆలస్యం అవుతుంది. సర్కిల్ యిన్స్పెక్టర్‌కు కనీసం ఒక జీప్ అయినా provide చేయాలని మనవిచేస్తున్నాను. వరంగల్ జిల్లాలో అన్ని తాలూకాలకు D.S.P. లను వేసి పరకాల తాలూకాకు వేయలేదు. పరకాల తాలూకా D.S.P. జనగాంలో ఉంటారు. అంటే S.P. ని వదలిపెట్టి, వరంగల్‌లో ఉన్న D.S.P. ని వదలిపెట్టి, ప్రక్కనున్న ములుగు తాలూకా D.S.P. ని వదలిపెట్టి జనగాంకు పోవాలి. జనగాంలో D.S.P. ఉంటాడనే సంగతి వేడ ప్రజానీకానికి గాని ఎవరికి తెలియని పరిస్థితి యున్నది. కాబట్టి అన్ని తాలూకాలకు ఇచ్చినట్లుగానే D.S.P. post పరకాలకు ఇస్తే లేకపోతే దానిని ములుగులోనైనా కలపాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :—అధ్యక్షా. ఈ Police demand కు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. సుశిక్షితులైన police లేకపోతే శాంతిభద్రతలు ఈ దేశంలో ఉండవు, ప్రత్యేకంగా మన రాష్ట్రంలో ఉండవు. ఇందులో పేర్కొన్న ప్రకారం నక్సలైట్ ఉద్యమాలు, మిగతా ఉద్యమాలు

యిలాంటివి ఏమి చేలరేగకుండా ఉండాలంటే ప్రజలలో శాంతిభద్రతలు కాపాడ బడాలి అంటే సక్రమంగా దేశంలో శాంతిభద్రతలు ఉండాలంటే సుశిక్షితులైన పోలీసులు అత్యంత అవసరం యున్నది. ఇందులో ఇచ్చిన figures చూచుకొన్న ప్పుడు, ప్రతి సంవత్సరం budget ను ఎక్కించి పోతున్నప్పటికి శాంతిభద్రతలు లేకుండా పోతున్నాయా, నాగరికతా ప్రపంచంవైపు పోతున్నామా అనే శంక మానం కలుగుతున్నది. Murder cases 69—70 వరకు చూచుకుంటే 901 నుంచి 1038 వరకు ఎక్కాయి. అలాగే డెకాయిటి 181 ఉంటే 235 కు ఎక్కాయి. Robbery 150 నుంచి 165 కు ఎక్కినాయి. రయిటింగ్ 1711 నుంచి 2589 కి ఎక్కినాయి congible cases కి % కు ఎక్కినాయి. Family Planning మొదలైనవాటికి Zeeps యిస్తున్నాముగాని ఎవరైతే శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరం ఉన్నదో అలాంటివారికి జీపులు ఇవ్వడంలేదు. తాలూకా level లో జీప్ లేని కారణం చేత S. I. వాళ్ళు ఎక్కడ murder case report వచ్చినప్పటికీ, మిగతా ఎలాంటి case వచ్చినప్పటికి తక్షణమే వెళ్ళడానికి వీలు లేకుండా పోతున్నది. దానివల్ల First hand information పోతూ ఉన్నది. సరైన information లేక పోవడంవల్ల case కోర్టులోకి వచ్చేసరికి doubtful witness లేకపోతే benefit of doubt యిచ్చుకుంటూ కొట్టివేయడం జరుగు తున్నది. తద్వారా murder లో ఎవరైతే చనిపోతున్నారో వారికి సరైనా న్యాయం జరగకపోవడంవల్ల. benefit of doubt యిచ్చి విడిచిపెట్టి వేయడంవల్ల revenge attitude తీసుకోడానికి కారణం అవుతోంది. మంత్రిగారికి తెలుసు. గత సంవత్సరం ఖమ్మం జిల్లాలో ఖానాపురం murder case acquit కావడం వల్ల మళ్ళీ యింకో murder case జరిగింది. మళ్ళీ ప్రతీకారంగా యింకో murder case జరిగింది, ఇలాంటివాటిని అరికట్టాలంటే First hand information పోలీసువాళ్ళకి ఖచ్చితంగా వచ్చేటట్లు ఉండాలంటే ప్రతితాలూకా level లో circle level లో జీప్స్ తప్పకుండా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కోర్టులో పోలీసు department వారు తీసుకువచ్చే ప్రతి witness బోనులోకి ఎక్కడంతోటే, defence lawyer యొక్క cross examination కు పూర్తిగాలొంగిపోయి సరైన సమాధానాలు యివ్వక పోవటి case కొట్టివేయడం జరుగుతున్నది. నాకు ఉన్న అనుభవం ద్వారా చెపు తున్నాను. నేను 15 murder case లు చూశాను. అన్నిటిలో acquital ఎక్కడ జరుగుతున్నాయి అంటే cross examination లో witness పడిపోతూఉంటాడు, తద్వారా benefit of doubt అని జడ్జిగారు తీర్పులు యిస్తూ ఉంటారు. అందువల్ల prosecutor అయితేనేమి, Police department అయితే ఏమి cross examination సరిగా తయారు చేయాల్సిన అవసరం ఉంటుంది. లేకపోతే case కొట్టి వేయడం జరుగుతోంది దానివల్ల revenge attiitude తీసుకొని యింకా cases ఎక్కువ కావడానికి ఆస్కారం ఉన్నది. మూడవది — హోస్టయిల్ విట్‌నెస్; కోర్టులోకి తెస్తూవుంటారు; ఒకతన్ని కోర్టులోకి విట్‌నెస్‌గా తీసుకువచ్చినప్పుడు — అతను గనుక హోస్టయిల్ విట్‌నెస్‌గా కోర్టులో అయినట్లయితే, కేసు పూర్తిగా దెబ్బ తినిపోవడానికి ఆస్కారమున్నది

ఈ విధంగా ఎన్నో మర్డర్ కేసులలో, హాస్టయిల్ విట్ నెస్ కావడంవల్లగాని, క్రాస్ ఎగ్జామినేషన్‌లో దెబ్బ తినడంవల్లగాని, ఫస్ట్ ఇన్‌ఫర్ మేషన్‌లో కాంట డిక్షన్ రావడం వల్లగాని యీ కేసెస్ దెబ్బ తినిపోతూవుంటాయి కాబట్టి నేను ప్రభుత్వానికి మనవి జేసేదేమంటే—యీ కేసెస్ — రాబరీ, మర్డర్, డెకాయిటీ .. మొదలైనవన్నీ ఆరికట్టబడాలంటే, కోర్టుస్‌లో సక్రమమైన సాక్ష్యం యిప్పించే మార్గం ఆలోచించాలి రోజు రోజుకూ యీ కేసెస్ ఎక్కువ అయిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో చూస్తే — రోజూ కొట్లాటలే; రోజూ ఒకరిపైన ఒకరి దాడులే; మంత్రిగారికి తెలుసు — ఇవి అరికట్టబడకపోతే శాంతిభద్రతలు అనే దానికే యింక ఆస్కారముండదు; ఈ విషయంలో పైనుండే ప్రత్యేక చర్యలు గనుక తీసుకోకపోయినట్లయితే, పోలీసువారి ప్రోద్బలం వలన కూడా యివి ఎక్కువ అయిపోతూవుంటాయి. యింక గాంబ్లింగ్ హౌసెస్ వున్నాయి; నేను పేపర్ స్టేట్‌మెంటు యిస్తే, ఆరోజు పూర్తిగా అరికట్టబడ్డాయి ఈరోజున ఖమ్మంమెట్టులో ఎక్కడ చూసినా మూడుముక్కలాట లాడుతున్నారు. సామాన్య రైతులు తమ పంట అమ్ముకుని వచ్చి, మూడుముక్కలాట దగ్గర కూర్చోవడం, పంట అమ్మి తెచ్చుకున్న డబ్బు అంతా పూర్తిగా పోగొట్టుకోవడం జరుగుతున్నది. పోలీసువారికి తెలుసు. ఈ క్లబ్బు బాహాటంగా మెయిన్‌టెయిన్ చేయబడుతున్నాయి. వారే వీటికి ప్రోద్బలం యిస్తున్నారు. డిపై.యస్.పి. లెవెల్ నుండి అందరూ—అంచెలవారీగా అందరూ పంచుకోవడం జరుగుతున్నది. ఈ విధంగా గాంబ్లింగ్ డెన్స్ క్లబ్బువారిచేత పోషింపబడుతున్నాయి. ఇవి అరికట్టబడకపోతే మాత్రం శాంతిభద్రతలు పూర్తిగా మృగ్యమవుతాయి. ముఖ్యంగా యీ గాంబ్లింగ్ హౌసెస్ పోవాలి; బ్రోథెల్ హౌసెస్ పోవాలి; ఈ క్లబ్బును అరికట్టినప్పుడే యివన్నీ పోతాయి. అప్పటివరకూ శాంతిభద్రతలు మెయిన్‌టెయిన్ కావడానికి ఆస్కారం వుండదు.

ఇంక మన ఐ. డి. సి. లో హోంగింగ్ పనిష్‌మెంట్ వున్నది; ఇదిమాత్రం యీ నాగరిక ప్రపంచంలో ప్రీమియెట్ చేయగలిగినది కాదు. ఈ హోంగింగ్ పనిష్‌మెంటును తీసివేయ్యాలని నేను కోరుతున్నాను.

ఇంక, పోలీసు డిపార్టుమెంటులో— శాంతిభద్రతలు కాపాడే వీరికి ఎమాల్యుమెంట్స్ మాత్రం చాలా తక్కువగా వున్నాయి. బత్తా తగ్గించేస్తున్నారు. ఇవి గనుక ఎక్కువ చేయకపోతే వారు సక్రమంగా పనిచేయడానికి ఆస్కారం లేదు. ఇవాళ తెలంగాణా ఉద్యమమైతేనేమి, నక్సలైట్ ఉద్యమమైతేనేమి, ఎంతమంది పోలీసువారు చనిపోతున్నారో మనం చూస్తున్నాం. అందువలన లేబర్ కు సంబంధించివున్నట్లుగాని, పి ఎఫ్. తో బాటు ప్రత్యేకంగా కొంత కేటాయించి వీరికిగాను, కంపల్సరీ ఇన్స్యూరెన్సు స్కీము ఏర్పాటు చేయాలి. వారి జీవితాలు ఏమి అవుతాయో చెప్పలేము, అందువలన ప్రత్యేకంగా యీ స్కీము గూర్చి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

అట్లాగే వారి టి. ఎ; డి. ఎ. కూడా పెంచవలసినదిగా వేమ కోరుతున్నాను; హౌసింగు ఎలవెన్సు కూడా పెంచాలి; ప్రభుత్వం శాంతిభద్రతల

పరిరక్షణ విషయం ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని, యీ గాంబ్లింగు హౌసెస్‌ను తగ్గించాలి. ఈ మూడు ముక్కలాటలను అరికట్టాలి. లేకపోతే పరిస్థితులు చేయిదాటిపోయే విధంగా తయారవుతాయి; ప్రజా జీవితం చాలా కష్టంగా తయారవుతుంది. ప్రజాశ్రేయస్సును దృష్టిలోకి తీసుకుని, ప్రభుత్వం వీటన్నింటినీ అరికట్టడానికి తీవ్రచర్యలు తీసుకోనవలసినదిగా కోరుతూ నేను విరమిస్తున్నాను.

(శ్రీ బి. వెంకటరెడ్డి (పరచూరు):— అధ్యక్షా! గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మీ ద్వారా వారి దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. శాంతి భద్రతలను కాపాడడం, నేరాలను నిరోధించడం, నేరాలు ఆచూకీ తీయడం పోలీసువారి కర్తవ్యం. మన రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాలు, అతివాద కమ్యూనిస్టుల కార్యకలాపాలు, సంఘ విద్రోహుల కార్యకలాపాలు, గూండాల కార్యకలాపాలు చాలా ఎక్కువ అయిన విషయం తనకు తెలుసు. ఎన్నో దౌర్జన్యాలు, ఎంతమందినో హత్య చేయడం, ఎన్నో దోపిడీలు చేయడం, వాటికి ఎంతోమంది గురికావడం తమకు తెలుసు. ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకోవడం ఎంతోమంది ఆస్తులు పోగొట్టుకోవడం తమకు తెలుసు. ఈ నక్సలైట్లు— అతివాద కమ్యూనిస్టుల కార్యకలాపాలతో ప్రజలలో భీతావహం బయలుదేరినది. పరిస్థితిని అదుపులో పెట్టడానికి మనకు తగిన పోలీసు బలం లేదా; మనకు తగిన పోలీసు బలం లేక, పొరుగు రాష్ట్రాలనుండి కూడా మనం పోలీసు దళాలను తెచ్చుకున్న విషయం తమకు తెలుసు. వీటిని అదుపులో పెట్టడానికి పోలీసు ఫోర్సెస్‌ను ఎక్కువ చేయవలసిన అవసరం వున్నది. ఇప్పుడు మన రాష్ట్రంలో పోలీసు స్టేషన్లు తక్కువగా వున్నాయి. బ్రిటిష్ కాలములోని పోలీసు స్టేషన్లే యిప్పుడూ వున్నాయి. ఏమాత్రం కూడా ఎక్కువ చేయలేదు. పోలీసు స్టేషన్స్ ఎక్కువ చేసి తద్వారా పోలీసు ఫోర్సు ఎక్కువచేసి శాంతిభద్రతలు కాపాడుతూ, ప్రజలలో భీతావహాన్ని పోగొట్టడానికి ప్రయత్నించవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోలీసువారికి ఎన్నో విధులూ, బాధ్యతలూ వున్నాయి. ఎక్కడ ఏ అల్లరి జరిగినా, ఏ దౌర్జన్యం జరిగినా, వారు ప్రాణాలకు తెగించి పనిచేయవలసి వుంటుంది. కాని వారి జీవన పరిస్థితులు మాత్రం చాలా అధ్వాన్నంగా వుంటున్నాయి. కానిస్టెబుల్, హెడ్ కానిస్టెబుల్— వారి జీతాలు వ్యూహాన్ని జీతాల కంటే కూడా అధ్వాన్నంగా వుంటున్నాయి. సబ్-ఇన్‌స్పెక్టరు జీతము క్లర్కుతో సమానంగా వుంటున్నది. వారికి తిండి, గుడ్డ, వసతి సౌకర్యాల విషయంలో ఎటువంటి లోటూ లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. పోలీసు కానిస్టెబుల్‌కు సంవత్సరానికి రెండు నిక్కర్లు, రెండు షర్టులు యిస్తున్నారు. వీటితో సంవత్సరమంతా తమ బాధ్యతలను నెరవేర్చడం ఎంత కష్టమో ఆలోచించండి; కనీసం—ఆరు షర్టులు, ఆరు నిక్కర్లయినా యిప్పించవలసినదిగా హోంమంత్రిగారిని కోరుతున్నాము. ఇంక, డి.యస్.పిస్‌ను ప్రొవిన్షియల్ గవర్నమెంటు రిక్రూట్ చేస్తుంది; ఎ యస్. పిస్‌ను సెంట్రల్ గవర్నమెంటు రిక్రూట్ చేస్తుంది.ఎ.యస్.పిస్‌కు అయిదు సంవత్సరాలలో ప్రమోషన్లు వస్తుంది;

డి.యస్.పిస్‌కు మాత్రం పదేళ్లు వున్నా ప్రమోషన్ మాత్రం లేదు. వారి విషయంలో 25 పర్సెంట్, 75 పర్సెంట్ అనిగాకుండా, 40 పర్సెంట్ డి.యస్ పిస్‌కు, 60 పర్సెంటు ఎ.యస్.పిస్‌కు అని ప్రొవిన్షియల్ గవర్నమెంటు సెంటర్‌కు సూచిస్తుందని ఆశిస్తున్నాను. అలాగే ట్రావెల్ ఎలవెన్స్- డి.యస్.పిస్‌కు రెండు వందలు యిస్తున్నారు; ఎ.యస్.పిస్‌కు అయిదు వందలు యిస్తున్నారు. ఈ డిస్‌పారిటీ ఎందుకు? డి.యస్.పిస్‌కు కూడా అయిదు వందలు యిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

పోలీసు స్టేషన్లు ఎక్కువ చేయాలి; పోలీసు పేస్కేల్సు రివైజు చేయాలి; పోలీసు ఆఫీసులోని యల్.డి.సిస్‌కు వారికి ప్రమోషన్సు లేవు. అక్కడ పనిచేసే యల్ డి.సిస్‌కు, యు.డి సిస్‌కు ప్రమోషన్ అవకాశాలు ఎక్కువ చేయడానికి కృషి చేయవలసినదిగా కోరుతున్నాను. ఐ. జి పి. ఆఫీసుకు ఎటాచ్ అయివున్న (ఫారిన్‌సిక్ లాబ్) సైంటిఫిక్ ఎక్స్‌పర్ట్సు, వారి పేస్కేల్సు కూడా రివైజ్ చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయాలన్నీ హోం మంత్రిగారు కన్సిడర్ చేస్తారని ఆశిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—పోలీసుకు పాత టి. ఏ. యిస్తున్నారు. డబ్బులేదు, డబ్బులేదు అని, సరిగ్గా చేతకాక పోలీసులకు కూడా డబ్బు రాని పరిస్థితి ఉంటే వీరి కుటుంబానికి చెందినవారు కాబట్టి తిండికి కూడా వారు బాధలు పడుతున్నారు. వారి పేస్కేల్సు గురించి మళ్లా ఆలోచిస్తారున్నారు. ఈ రెండు పాయింట్సూ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి శివయ్య:—ఇది పోలీసురాజ్యమా లేక నాన్‌పోలీసు రాజ్యమా? ఇది వెల్ఫేరు స్టేటా, నాన్ వెల్ఫేరు స్టేటా? పోలీసు వారికీ, పోలీసు డిపార్టుమెంటుకూ వచ్చిన రోగమేమంటే—పోలీసువారి పని యీస్టు ఇండియా కంపెనీ కాలం నుండి యివ్వటివరకు కూడా డబ్బు గలవాళ్ళని రక్షించడమే తప్ప వేరవారిహక్కులు రక్షించడంకోసం కాదని స్పష్టమవుతున్నది. మొన్న తిరుపతిలో కార్మికులు ప్రశాంతంగా హంగర్ స్ట్రయిక్ చేస్తుంటే పోలీసువారు బ్రేక్ చేసుకొని, ఫైరింగు, లాఠీచార్జి చేసి ఆ కార్మికులను అరెస్టుచేశారు మేనేజ్‌మెంటు వారిని ఫ్రీగా వదిలిపెట్టారు. మేనేజ్‌మెంటు లాకవుట్ చేసింది. కార్మికులు ఈ సొత్తుమాది, భద్రంగా కాపాడతామని అంటున్నారు. పోలీసు వారిలో డబ్బు గల వారిని కాపాడడమే వారివృత్తి అనే అభిప్రాయమున్నది అందులో మార్పు వస్తేనే గాని దేశం బాగుపడదు. ఆ మార్పు రావడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లూరు): అధ్యక్షా, ఈ పోలీసు డిమాండు న్యాయం ముందు నిలువదని, వాస్తవాలెక్కకు నిలవదని, యిది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని దీని ముఖం చూస్తేనే తెలుస్తుంది. అత్యధికప్రజల ప్రజా ఉద్యమానికి, ప్రజాస్వామ్యానికి యివి గొడ్డలిపెట్టు అని దీని ముఖం చూస్తేనే తెలుస్తుంది. మంత్రిగారు ప్రథమంలో చెప్పిన మూడు ఉద్దేశాలు చూస్తేనే యీ డిమాండు వాస్తవంలో చెల్లదని, నిలవదని, ఏ హేతువాదానికీ, ఏ న్యాయము

శాస్త్రీనికి నిలవదనీ, ఏ ప్రజాస్వామ్య సిద్ధాంతాల ముందూ దీనికి బలం లేదనీ తెలుస్తుంది. పోలీసు డిమాండు ప్రతిపాదించేటప్పుడు, శాంతిభద్రతలు కాపాడడం నేరాలను నిరోధించడం. ఆచూకీ తీయడం—యీ మూడు సూత్రాలూ మనవి చేశారు. ఇంతకంటే పెద్దగా మనవి చేయలేరని నాకు తెలుసు. అత్యధిక ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా యీ పోలీసు రాజ్యాన్ని నడుపుతున్నప్పుడు దీని గురించి ఎవరు లాంగ్వేజిలో చెప్పగలిగింది ఇంత మాత్రమే. ఆ ఎవరు లాంగ్వేజిలో చెబుతున్న ఉద్దేశాల ప్రకారం కూడా ఈ డిమాండు చెల్లదని తేలిపోతున్నది. పూర్వం కొండా వెంకట రంగారెడ్డిగారు యీ డిమాండును ప్రవేశపెట్టుతూ వారు కూడా కొద్దిగొద్ది తెలుగు మాట్లాడుతూ యీ శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నిరోధించడం, ఆచూకీ తీయడం అనే మాటలు మాట్లాడారు. అసలు మొట్టమొదటగా చెబుతున్న శాంతిభద్రతలు ఎక్కడ వున్నాయి? ఆధునిక మహానగరమైన యీ హైదరాబాదులో లేవు, వరంగల్‌లో లేవు, అట్టడుగున పడి కొట్టుమిట్టాడుతున్న శ్రీకాకుళం, వరంగల్లు జిల్లా అవధుల్లో లేవు. ఇబ్రహీంపట్టణం తాలూకా—నైజాం సర్కారు పేట భూములలో కూడా శాంతిభద్రతలు లేవు. పోలీసు కాంపులు, పోలీసు పేట, లంచము, నిలువు దోపిడీలు, దానికి అణగిపోతున్న మహాజనం యొక్క ఆక్రందనలే చూస్తున్నాము కారణాలేమైనా కావచ్చు, నివారణలేమైనా కావచ్చు. శాంతిభద్రతలు లేవనేది ప్రభుత్వమే ఒప్పుకొంటున్నది. శాంతిభద్రతలు రోజురోజుకూ అస్థిరమైపోయి, మహాజనం భద్రతారాహిత్య పరిస్థితిలో వున్నారనేది ప్రభుత్వం ఒప్పుకొంటున్నాం. ఈ ఉద్దేశం వెనకేదనేది చాలా స్పష్టం. ఈవేళ నేరనిరోధన అన్నారు. ఎందుకు, అడుగుతున్నారో అర్థం కావడం లేదు. హోం మంత్రిగారు ప్రకటించిన నేరాల లెక్కలున్నాయి 1966 వ సంవత్సరంలో 26,795 నేరాలుంటే 67 లో 27,569, 68 లో 28,364, 69 లో 29 2 0—యిట్లా ఏటా వేయి నేరాలు పెరుగుతున్నాయి. దీని నేర నిరోధమందామా లేక నేరానికి దోహదమందామా? నేరనిరోధం లేదనేది దీని సుఖం చూస్తేనే తెలుస్తున్నది. ఇక, ఆచూకీ విలువలేమిటో కూడా మనకు తెలుసు. హోం మంత్రిగారి రిపోర్టులో 8 వ పేజీలో యీ ఆచూకీ 68 ఆఖరునాటికి 57,2 పర్సంటు వుండగా 69 ఆఖరునాటికి 55.9 పర్సంటు అని చెప్పారు. ఒక సంవత్సరానికి 5 తగ్గింది. ఆచూకీ చాలా తగ్గుతున్నది. ఆచూకీ అనేది 50 పర్సంటు టాక్చరుగా సాగిపోతున్నది. ఈ విషయం హోంమంత్రిగారు అంగీకరించవచ్చు. కాని వారి లెక్కలనుబట్టి చూచినాకూడా, ఆచూకీ అనేదినగ్నంగా విఫలమయిపోతున్నదని తేలింది. ఈ మూడు ఉద్దేశాలలో చెప్పిన శాంతిభద్రతలు ప్రముఖ్యం, నేరనిరోధం గురించి చెప్పాలంటే రాష్ట్రంలో నేరాలు పెరుగుతున్నాయి. మీరు చెప్పే ఆచూకీ సంపూర్ణంగా విఫలమైపోతున్నది. అంటే దీనికి ఫండమెంటల్‌గా కారణాలుండాలన్నమాట ఆ కారణాలతో హోంమంత్రిగారు ఏకీభవించరుగానీ మీరు ప్రవేశపెట్టిన డిమాండు యీ ప్రభుత్వంయొక్క పరిపాలనా అసమర్థతను చాలా నగ్నంగా, తేటతెల్లంగా వెల్లడి చేస్తున్నది. శాంతిభద్రతల రాహిత్యానికి మహాజనాన్ని గురిచేసే ఏ ప్రభుత్వమైనా—ఆచూకీ పేరుతో దారుణంగా ప్రజలను చిత్ర

హింసలు పెట్టే ఏ ప్రభుత్వమైనా—పరిపాలనం అనిర్వాచ్యమని స్పష్టం. మనం ఈ వేళ ఒక కొత్త పరిస్థితిలో వున్నాము. మన సభ్యులు చాలామంది వారికి పార్లమెంటరీ విలువలు గొప్పగా వున్నాయనీ కమ్యూనిస్టులకు అవి లేవేలేవనీ చెప్పుకుంటారు. ప్రజాస్వామ్యమంటే కమ్యూనిస్టులకు తెలియనే తెలియదని చెబుతారు వారు. గాంధీజీకి వారసులమనీ, ప్రజాస్వామ్యం, ప్రజాస్వాస్థ్యం అని అందరికంటే ఎక్కువగా చెప్పుకునే ఈ కాంగ్రెసు పెద్దల పరిపాలనను పరిపాలన అని చెప్పగలమా? పార్లమెంటనే కవరులోనే అపభ్రాంతి పాలైన, వారి వార్టీలోనే ఒక భాగంలో వున్న వారంతా నిరసించిన, సుప్రసిద్ధ జూరిస్టు నిరసించిన, తమ పతనానికి కారణమైన యీ పి. డి. యాక్టును ఉపయోగించి, పేరూ ఊరూ లేకుండా, నేరారోపణ లేకుండా, అర్ధరాత్రి కృద్ధవర్తనచేసి, మేధావుల విజ్ఞానం పైన ఒక బండిపోటు యాక్టుపెట్టి, చూసిమీద ప్రకటించవలసిన దుర్గతి ఈ ప్రభుత్వానికి వచ్చిందంటే యీ పరిపాలనలో ప్రజాస్వామ్యమున్నదా? ఉన్నదనడానికి యిది నిదర్శనమెట్లా అవుతుంది? పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నాలుగుపాదాల నడుస్తున్నదని చెబుతున్నారు. నక్సలైటు ఉద్యమం తగ్గుముఖం పట్టుతున్నదని హోం మంత్రిగారు చెబుతున్నారు

ఈ సందర్భంలో ఏవో కొన్ని ప్రాంతాలలో వరంగల్లు జిల్లాలో అడవులలో ఒకానొక ప్రాంతంలోను శ్రీకాకుళం జిల్లాలో—హోం మినిస్టరు గారు చెప్పినట్లుగా, దానిని భేదించవలసిన అవసరం నాకులేదు—ఒకానొక ప్రాంతంలోను నక్సలైట్స్ ఎన్‌కౌంటర్స్ వస్తుంటే జిల్లాలకు జిల్లాలు కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించవలసిన దుర్గతి ప్రభుత్వానికి ఎందుకు పట్టింది? శ్రీకాకుళం జిల్లాను, ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలలోను, వరంగల్లుజిల్లాలోను, అనేక కారణాల వల్ల మరికొన్ని నగరాలలోను, మహానగరాలు మొదలు అడవులవరకు కల్లోలిత ప్రాంతాలుగా సెట్టివేయబడిన తరువాత ఆ కల్లోలిత ప్రాంతాలలో మామూలు ప్రజాస్వామ్య కార్యకలాపాలకు స్వేచ్ఛ లేకుండా అణచివేయబడిన తరువాత ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యమని చెప్పుకోడానికి అవకాశం ఎక్కడైనా ఉందా? రానురాను పోలీసు రాజ్యంగా మారుతున్న స్థితి కాదా, అధ్యక్షా, ఇదంతా? పార్లమెంటరీ ప్రజాస్వామ్యమనే ముసుగులో ఈనాడు పోలీసు రాజ్యం వేగంగా విస్తరిస్తూ అవుతూ మొత్తం రాష్ట్రమే పోలీసు రాజ్యంగా మారుస్తున్న ప్రభుత్వం కదా ఇది, అధ్యక్షా. గవర్నమెంటులో ప్రతి వారు, హోం మినిస్టరుగారితో సహా, అనేకమంది గౌరవసభ్యులతో సహా, ఎక్కడైనా ఒక్కటే మాట చెబుతారు -పోలీసు బలగాన్ని పెంచాలి. ఎక్కడ చూచినా పోలీసు ఆధారం కావాలనే అంటారు. కంటెప్ప ఫండమెంటల్ చర్యలమీద ఆధారపడి సమూలమైన మార్పుల మీద ఆధారపడే పద్ధతులలోనికి వారు ఈనాడు చిత్తశుద్ధితో దిగేపరిస్థితిలో లేరు. ఇంతవరకు పోలీసురాజ్యాన్ని వ్యతిరేకిస్తున్నామంటే ఒకపరిస్థితి ఉండేది. నైజాం రాజ్యం ఉండేది, తరువాత కాంగ్రెసు పాలన వచ్చింది. చట్టం ప్రకారం రావలసింది మీరు అనుభవించవలసిందే అంటున్నారు భూసంస్కరణలు నైజాస్తే అంటున్నారు. మేము చేసినది ఏదో చేస్తున్నాము, అంతకంటే కావలసిందిలేదు, భూసంస్కరణలు అంటే ఎరుపులు, పిత్తనాలు ఇంకా అనేకం వున్నాయని చెబు

రుస్నారు. ఈనాడు ఆ ప్రాంతాల్లో, ఒక చిత్రమైన పరిస్థితిలో పడ్డారు. ఒక వైపున ఎమ్మెల్యే రెడ్డి గారు భూమిని పంచుతామని చెబుతున్నారు నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపట్నంలోను మరొకచోట బంజరుకు పంచుతోకున్నాము, కాలు దారులు నిలబడండి అంటున్నారు రెండవ వైపున వెంగళరావుగారు ఇబ్రాహీం పట్నంలో, ఆనినాదాలు అందుకున్నచోటనే, వెళ్ళి గ్రామగ్రామాన పోలీసుబండిని తోలి నిరపరాధులైన ఆటవిక జనాన్ని బారుగుంగా చిత్రహింసలపాలు చేస్తున్నారు. న్యాయం తప్ప మరొకటి తెలియని లంబాడీ ఆటవికుని కొద్దిగా వ్యవసాయం నేర్పుకున్న నరసన్నపేట కోయఆటవికుని ఈనాడు కోర్టులకు ఈడ్చి భూమినుంచి పర్వాటు చేస్తున్నారు. గిరిజనోద్ధరణ అంటూ చెబుతున్నారు. గిరిజనులకోసం అభివృద్ధి భాగం కేటాయిస్తున్నామని ఒకవైపు ఒకే ఊదర కొడుతున్నారు. రెండవవైపు తమ బ్రతుకు తాము బ్రతుకుతూ ప్రగతిపథంలో ముందడుగు వేసే మహాత్ములు తమ భూములమీద నిలబడటానికి ముందుకువస్తే, వ్యవసాయం ఎరుగని వారుకూడా ముందడుగు వేసి సమాజంలో ఒక నాగరిక పథంలోనికి వారు దిగిన తరువాత వారిపై అడవి చట్టం తీసుకువచ్చి అడవి మంత్రిగారు, భూమి చట్టం తెచ్చుకువచ్చి రెవిన్యూ మంత్రిగారు, వారికి తోడుగా భూస్వాములు, పోలీసులు దండయాత్ర చేసి జనాన్ని చిత్రహింసలు పెడుతున్నారుకదా, అధ్యక్షా. నేను తమకు ఆ కోయ ప్రాంతాలనుంచి యిదివరకు శాసనసభ్యుడిగా ఎన్నికై వచ్చిన బుచ్చయ్యగారు పంపిన రిపోర్టును సిద్ధపరిస్తాను. ఎక్కువ వ్యవధి తీసుకోకుండా క్లుప్తంగా మనవిచేస్తాను. కొప్పురాయ గ్రామంలో 14 కోయగూడెంల మీద ఈనాడు పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఒక్క నక్సలైట్ ఎన్‌కౌంటరుకూడా జరుగ లేదు. కొప్పురాయ గ్రామంలో రోజూ 14 మంది — అక్కడ 100 జనాభాకంటె వుండరు — పెట్టినకి, 6 కోళ్ళు, మూడుసేర్ల బియ్యం మొత్తం గ్రామంమీద సమష్టిగా రూ. 8 లు, బారా హనుమంతునుంచి రూ. 50 లు, బార మిత్తయ్య నుండి రూ. 100 లు యీ విధంగా వివరంగా లెక్కలు చెప్పారు. చివరకు పాతిర్ల డ్డి 21 కోళ్ళు 0 మంది పెట్టి — ఆ కోయజనాన్ని ఆ మాత్రం అడవికి పోయి ఆకు అలము తిని గడ్డ ద్రవ్యంకుని బ్రతుకకుండా వారిని పోలీసుకాంపులలో పెట్టి వారితో పెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. అంతేకాదు. కోయగూడేల రిపోర్టునో ముగింపులో చెబుతూ చర్లపల్లి, గుమ్మడిపల్లి, మెట్టు, మోదుగుల గూడెం, కొప్పురాయి మొదలగు గ్రామాలనుపీకి దూరంగా కట్టాలని తారుమారు చేసి కాంపులో చుట్టూ ఉండాలని నిర్బంధం పెట్టేస్తున్నందువల్ల గ్రామాలలో ప్రజలకు తిండిగింజలు దొరుకక చిక్కుడుగింజలు తిని జీవిస్తున్నారు. ఇటువంటి వారిని పశువులు బాధించినట్లు బాధిస్తున్నారు. పైన పేర్కొన్న ఘటనలు జనవరి నెలలో జరిగినవి. కనుక తమరు దయచేసి ఏదరు గ్రామస్థులను ఇప్పుడున్నచోటనే ఉండనివ్వగలరని వారిపై ఎలాంటి నిర్బంధ చర్యలు జరుగకుండా తగుచర్యలు తీసుకోగలరు అయ్యా, వారిలవరపున కోయనాయకుడు ప్రార్థన చేస్తున్నాడు కాబట్టి సవోప్రభూ, అడవిలో ఉన్నచోటనే వుండనివ్వండి. మీ గిరిజనోద్ధరణ సంగతి అటుంచి మమ్మల్ని మా స్థానాలనుంచి అమాంతంగా లేపి పోలీసు

శిబిరాలలో నాజీ కాన్సెంట్రేషన్ కాంపులలో ఖైదీల్ని పెట్టి భీభత్సం సృష్టించి బందిఖానాలో వుంచిన పద్ధతిలో కాపలాడా చూడండి అని కోయపిలిపించడం చెప్పుకుంటున్నారు. అది పరిస్థితి. ఈసారు చాలా రాడికల్ స్లోగన్స్ ఇస్తున్నారు. పోషలిజం అంటే కాని ప్రజలముందు వీరికి దారి దొరకడంలేదు. నిర్మూలిస్తాం అని చెప్పుకుంటున్నారు. రెండుసంవత్సరాల క్రితం మహేశ్వరంలో దారి చూపించండి అంటే కలెక్టరు, డిప్యూటీ కలెక్టరు దారి చూపించలేదు. ప్రజలకు పోవడానికి కాపలసిన ప్రొటెక్షను లేదు. ప్రజలకు మరొకదారి లేదు. చివరకు ప్రజలు తమంత తామే పోవడానికి నిశ్చయించుకుంటే పోలీసు అడ్డుపడి ప్రజలను కాల్చివేసినది. నా నియోజకవర్గంలో రాపులపల్లి గ్రామంలో ఒకప్రాంతం మొత్తం జనాభా వ్యవసాయానికి పోవడానికి దారి లేకపోతే చివరకు ప్రజలు దేశముఖ్‌లు చెలకలు కట్టుకుపోవుంటే, అటు వెళ్లబోతే పోలీసులు అడ్డుకున్నారు. ప్రాథమిక హక్కులకు కూడా పోలీసు పరాన్నభుక్కుల చేతులలోను ఆక్రమణదారుల చేతులలోను ఉంటూ బందిపోటు ఏజెంటుగా పనిచేస్తున్నది. అధ్యక్ష సుమోకియా ఈ వేళ ప్రభుత్వానికి ధైర్యంవుంటే రాడికల్‌గా ప్రజాస్వామికరించాల్సి ప్రతిపక్షాలను ఎదుర్కోవాలి. ప్రతిపక్ష ఉద్యమాన్ని ఎదుర్కోవాలి ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాలి. తామే భూములను పంచిపెట్టడు యీ ప్రభుత్వానికి భయమే అక్కరలేదు. భూములకీదరకు వచ్చినవారి సంగతే కాదు. ఖమ్మం జిల్లా, బాణాపురం సంగతి నేను చెప్పవలసిన అవసరం లేదు. అక్కడ ఇటీవలనే వ్యవసాయ కార్మికులు రమ వాళ్ళకోసం పోరాడారు. ఆ బాగ్రౌండులో బాణాపురం గ్రామస్థులు రుట్టుపక్కల ఎక్కడికో వెడితే అక్కడ స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు కొంతమంది భూస్వాములతో కలిసి అమానుషంగా కత్తులు, గొడ్డళ్ళు తీసుకుని దాడిచేస్తే 8 మంది గాయపడ్డారు. ముగ్గురి పళ్ళు ఊడిపోయాయి. పోలీసు తీసుకున్న చర్యకు ప్రజలు నిలబడి ఎదిరించేసరికి ఎక్కడివారు అక్కడకు వెళ్లవలసివచ్చింది. ఈ సందర్భంగా వచ్చిన మెమో చూస్తే తెలుస్తుంది.

"At the instance of congress leader like Upendraiah and others, the police along with the Sub-Inspector came next day. Any fair-minded officers should have taken vengence against the congress land lords who supported this goondagiri. The words that could be expected of a police officer, he took both sides for the racket that took place. No. It is not that was done. The Sub-Inspector with his police force guided by the land-lords and their goondas went from House to house and like the beasts bezt the people indiscrimi ately not leaving even the children and pregnant women. About 80 people mostly women were rounded up and harrassed for a whole day without food and water". వీరిలంలో ప్రతిపక్షనాయకులుగా ఉన్నవారిని పోలీసులు బూట్లకాళ్ళతో తన్ని వారి యజమానులను సంతృప్తి పరుస్తారు. మా జిల్లా కమిటీ సభ్యుడు రామిళ్ళ సత్యం, బాణాపురం సర్పంచ్‌ని అరెస్టుచేసి క్రాళ్ళతో కట్టి బూట్‌కాళ్ళతో తన్నారు కొట్టారు. కాంగ్రెసు నాయకులముఖ్యమ. ఈవిషయం హోం మినిస్టరు గారికి చెప్పిన తరువాత కొంతకాలం ఆగింది. తరువాత కంటన్యూ అవుతోంది. ఈ ఉద్యమాన్ని పార్టీని అణిచే కార్యక్రమం జరుగు

తోంది. కట్టుబాడు గ్రామంలో ఒక హత్య జరిగితే హంతకులనైపు పోలీసులు నిలబడి హత్యకు సాములైన వారి ఇండ్లను లూటీ చేస్తున్నారు.

(శ్రీ బి. నరసింహా రెడ్డి:— నా నియోజకవర్గములోని వెంపటి గ్రామములో నిన్న మొన్న ఒక ఘటన జరిగింది. హత్య జరిగింది. దానికి గురి అయినవారు మా పార్టీ కార్యకర్తలు. ఈ హత్యకు రెచ్చిపోయి ఆ జనము 1, 2 ఇండ్లపైన పడ్డారనే కంకణ పెట్టి మొత్తము మా పార్టీ నాయకులను ఇన్‌వాల్వ్ చేసి హత్యకు సంబంధించిన ప్రధాన పుర్దరర్స్‌ని వదిలిపెట్టి 4, 5 గ్రామాలలో పోలీసులు భీభత్సము చేస్తున్నారు. నిజానికి హత్యకు గురి అయినవారు మా పార్టీ కార్యకర్త. కాని మా పార్టీ నాయకులను 80 మందిని ఆ ఊరి దేశముఖ్ ఇంటిలో 3 రోజులు పెట్టి చిత్రహింసల పాలు చేసి ఈ రోజున 16 మందిని జైలుకు తీసుకు పెళ్లారు. 4, 5 గ్రామాలలో పోలీసులు భీభత్సను చేస్తున్నారు దాన్ని గురించి రిపోర్టు వస్తున్నవి ప్రతిపక్ష పార్టీ యొక్క ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కొనడానికి ఈ నాడు ప్రభుత్వము పోలీసును ఒక ఆయుధముగా ఉపయోగిస్తున్నది. న్యాయమైన హక్కుల కోసము పోరాడుతున్న కార్మికుడు తుపాకీ గుండుకు బలి అవుతున్నాడు నరసంపేట తాలూకాలో బంజరాయి భూములకోసము పోరాడిన 500 మంది కేసులలో వున్నారు. ఇబ్రాహింపట్నం తాలూకాలో బంజరుభూముల కోసము పోరాడిన 200 మంది కేసులలో ఇన్‌వాల్వ్ అయివున్నారు. ఎంతమంది బంజరు భూముల సత్యాగ్రహంలో అరెస్ట్ చేయబడినారో అనేది మంత్రిగారు చెప్పారు. అది నాకు సరిగా జ్ఞాపకము లేదు కాని కొన్ని వేల మంది అరెస్ట్ చేయబడ్డారు. ప్రజలు తమ న్యాయమైన హక్కులకోసము పోరాడితే పోలీసు పసుబలము వచ్చి అణచివేస్తుంది. ప్రతిపక్షము వారు వారిని రక్షించడానికి ముందుకు వెడితే వారిని అవమానాల పాలు చేసి నాయకులను బూట్లకాళ్ళతో తన్ని, వారిపైన అవసరమైతే కేసులు పెట్టి సంబంధములేనివారిని కేసులలో ఇరికించడము జరిగిపోతున్నది నా పైన హత్యా నేరము మోపారు. ఆరోజున నేను అక్కడ లేని విషయము అందరకు తెలుసు. కోర్టు అల్వోట్ చేసిన విషయము అందరకు తెలుసు దీనిని అవకాశముగా తీసుకొని దెబ్బతీయాలనేదే ఉద్దేశ్యము. పాలకవర్గ పార్టీ అన్యాయమైన భూస్వాములు ఘర్షణ రెచ్చగొడతారు. ఈ ఘర్షణ నుంచి సామాన్య ప్రజలు వారి యిల్లు, వాకిలి రక్షించుకోనడానికి పూనుకొంటే పోలీసులు రంగములో ప్రవేశించి వివరీతమైన భీభత్సము చేసి దానిని అవకాశముగా తీసుకొని పార్టీ నాయకులను జైలులో పెడుతున్నారు ఈవిధంగా ప్రతిపక్షాలను అణచడానికి, ప్రజా ఉద్యమాలను అణచడానికి పోలీసులను ఒక ఆయుధముగా వుపయోగించదలచుకొన్నప్పుడు ప్రజాస్వామ్యము ఎక్కడ వుంది? పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ వున్నవి? శాంతిభద్రతల గురించి మహా ఘనముగా చెప్పుకొంటున్నారు. ఖమ్మంజిల్లాలోని రామన్నపేటలో పోలీసు కాంప్ పెట్టారు. అక్కడ సైదాబీ అను స్త్రీని పట్టపగలు చెరచడము జరిగింది. ములుగు తాలూకాలో నక్సలైట్స్ పేరు చెప్పి మనలను వెగళరావుగారు మభ్య పెడుతున్నారు. ఎంతమంది నక్సలైట్స్‌ని అరెస్ట్ చేశారనే లెక్క చెప్పలేదు. ములుగుతాలూకాకు మేము వెళ్ళి వచ్చాను. పసిరి గ్రామములో చిట్టెమ్మ అను

స్త్రీని ఉదయము 10 గంటలు సైములో ఆమె ఇంటిలో పడి కొడుతూ వుంటే మొగుడు భయపడి పారిపోయినగారు ఆమె కూడ తన మానాన్ని కాపాడుకొనడానికి బజారులో పరుగెత్తి ఇంకొక చోటకుపోయి మానాన్ని కాపాడుకొనవలసింది. పోలీసు మనస్తత్వము యిది. ఇది ఈ ప్రభుత్వను యొక్క సైశాచిక, అనాగరిక, విధానానికి నిదర్శనము తప్ప మరొకటి కాదు. ప్రొద్దున లేస్తే పోలీసును బలపరచాలని అంటారు. వీరి ద్వారా ఏ సమస్యలు పరిష్కారమైనవి? విశాలాంధ్రలో పరిజారాష్ట్రము గాని, తెలంగాణా మూల సమస్యల పరిష్కారము కాని ఈ పోలీసు రాజ్యము ద్వారా పరిష్కరించే అవకాశము లేదు ఏ ప్రభుత్వమైనా సరే అది పడిపోయేముందు పోలీసుపైన ఆధారపడుతుంది. దానికి నూతనపు రోజులు వస్తే ముందు, దాని కాలము మూడినప్పుడు పోలీసుపైన ఆధారపడుతుంది వెంగళరావు గారు తన భుజకీర్తులుగా పోలీసు బలగము వుందని, పోలీసు బలాన్ని పెంచాలని, తాను వాడని, వీరిని కొట్టగలగుతున్నాననే ప్లానుతో గజ్జెలు కట్టుకొని వీర విహారము చేస్తున్నారు. మిలిటరి పైన ఆధారపడిన అయూబ్ ఖాన్ ఏమయిపోయాడు? ఇంతకుముందు రజాకార్ రాజ్యముగా సాగిన నైజాం ఊరుపేరు లేకుండా పోయాడు రాను రాను సైనిక పాలక మీద ఆధారపడిన బ్రిటిష్ ప్రభుత్వము పతనమైనది? ఈ రోజున రేడియో స్లోగన్ చాటున ప్రజాస్వామ్యము చాటున, సోషలిస్టు స్లోగన్ చాటున, పార్లమెంటరీ ప్రజాస్వామ్యము చాటున ఈ కర్కశమైన, నిరంకుశమైన, అనాగరికమైన బందిపోటు పోలీసు రాజ్యము ప్రవేశపెట్టి వ్యాపింపచేస్తే వారి పతనము తప్పదని మనవిచేయ దలచుకొన్నాను.

శ్రీ జె. వెంగళరావు:—అధ్యక్షా, పోలీసు డిమాండుమీద చాలమంది మిత్రులు మాట్లాడారు. భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు, కొంతమంది మిత్రులు ఉద్రేకముగా మాట్లాడారు. కొంతమంది నిర్మాణాత్మకముగా, ఇవాళ్ళవున్న పరిస్థితులలో పోలీస్ డిపార్టుమంటును ఎట్లా మోడరనైజుచేయాలి, వారికివున్న ఇబ్బందులు ఏమిటి అనేవి కన్ స్ట్రక్టివ్ గా చెప్పారు. పోలీసు డిపార్టుమెంటుచేసే పని కొంతమందికి కోపము కల్గిస్తుందని నాకుతెలుసు అయినా చేయకతప్పదు. తమకు తెలియని విషయము కాదు అధ్యక్షా. గతసంవత్సరకాలములో మన రాష్ట్రములో క్లిష్ట పరిస్థితులు ఏర్పడినవి. ఒ ప్రక్క తెలంగాణా ఉద్యమము, రెండవప్రక్క నక్సలైట్సు ఉద్యమము, అనేక అరాచక పరిస్థితులు. ఈ సందర్భంలో ఈరాష్ట్రములో పోలీసు డిపార్టుమెంటు తనబాధ్యతను నిర్వర్తించవలసిన పరిస్థితులు ఏర్పడినవి. కొన్నిలోపాలు వున్నప్పటికి ఎంతోచక్కగా ఈ డిపార్టుమెంటు నిర్వహించిందని చెప్పకతప్పదు. పోలీసు డిపార్టుమెంటులో ఎన్నోలోపాలు వున్నవి, కరప్షన్ ఎక్కువగా వుంది, ఇన్ ఎఫిషియన్సీవుంది, దానిని అంతా బాగుచేయాలని చెప్పారు. సంతోషము. ఈ డిపార్టుమెంటులో వున్నవారంతా దేవతలు, తప్పులేదు అని చెప్పడములేదు. ఉన్నతప్పులను సవరించడానికి ప్రభుత్వము ప్రయత్నముచేస్తుందని, ఇంకా దానిని బాగుచేయడానికి ప్రయత్నముచేస్తుందని మనవిచేస్తున్నాను. మనరాష్ట్రములో పోలీసు డిపార్టుమెంటుపైన మనము ఎంతఖర్చుపెట్టాలో అంత ఖర్చుపెట్టడములేదని

సభ్యుల దృష్టికి తీసుకొనివస్తున్నాను. 20 సంవత్సరాలక్రితము ఎస్సైపోలీసు స్టేషన్ పున్నో ఈనాడుకూడ ఉంటే పున్నవి. రాష్ట్రములో జనాభా పెరిగింది. పరిశ్రమలు ఎక్కువగా వచ్చినవి, కాలేజీలు, స్కూల్సు ఎక్కువగా పెంచారు, దానితోపాటు అరాచకము, నేరాలు పెరిగినవి, దానిని అదుపులోకి తీసుకురావడానికి, శాంతిభద్రతలను పరిరక్షించడానికి డిపార్టుమెంటు పెరగలేదు. పోలీసు స్టేషన్సురాలేదు. ప్రతివారు చెబుతున్నారు. ఈనాడు భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు, యితరమిత్రులుచెప్పారు. మనరాష్ట్రములో 10 వేలమంది జనాభాకు 8 మంది పోలీసులవున్నారు. 100 స్క్వేర్ మైల్లకు ఒక పోలీసు కానిస్టేబులు వున్నాడు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూడండి, కేరళలో 10 వేలమంది జనాభాకు 7 మంది పోలీసులు వున్నారు. 100 స్క్వేర్ మైల్సకు 80 మంది పోలీసు కానిస్టేబుల్స్ వున్నారు. వెస్ట్ బెంగాల్‌లో 45 మంది వున్నారు. మనము అన్నిరాష్ట్రాలకన్న చాల తక్కువ పర్సంటేజి 4.07% బడ్జెటులో పోలీసు డిపార్టుమెంటుపైన ఖర్చు పెడుతున్నాము. బెంగాలులో చాల ఎక్కువగావుంది. చెబితే గుండెపగులుతుంది. మిగతా రాష్ట్రాలు ఇంకా ఎక్కువ ఖర్చుపెడుతున్నవి. మనం చాలా తక్కువ ఖర్చు పెడుతున్నాము. శివయ్యగారు వది వెల్‌ఫేర్ స్టేటూ పోలీస్ స్టేటూ అని అడిగారు, వెల్‌ఫేర్ స్టేట్ అనుకనే పోలీస్ డిపార్టుమెంటుమీద ఎక్కువ ఖర్చుపెట్టడం లేదు. అనవసరంగా పోలీస్‌మీద ఖర్చుపెట్టటంకన్న అభివృద్ధి కార్యక్రమాలమీద ఖర్చుపెట్టాలని అనుకొంటున్నాను. కాని ఈనాటిపరిస్థితుల బట్టి చానికి కొంత అభివృద్ధిచేయకతప్పదు. అభివృద్ధిచేయకపోతే అరాచక పరిస్థితులను అమలులో పెట్టటంకష్టం.

(Mr. Deputy Speaker in the Chair)

అందువల్ల ఈసంవత్సరంనుండి సంవత్సరానికి 60 లక్షలు ఖర్చుపెట్టి అభివృద్ధి పర్చాలనుకొంటున్నాము వెహికిల్స్ ఎక్కువగా ఇవ్వాలన్నారు. ఇవన్నీ ప్రభుత్వదృష్టిలోవున్నాయి కానిస్టేబుల్స్, సబ్ ఇన్స్‌పెక్టర్లు మొదలైన వారికి జీతాలు తక్కువగా వున్నాయని చెప్పారు నేను అంగీకరిస్తున్నాను. కాని ఒక్కసారి పెంచివేస్తే కొన్నికోట్లకు వెడుతుంది ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులబట్టి క్రమేణాచేయాలి. ప్రభుత్వం వీటన్నిటిని సానుభూతితో ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా పోలీసులకు ఇండ్లవిషయంలో మనరాష్ట్రం చాలా వెనుకబడివుంది. ఇతరరాష్ట్రాలలో 50%, 70% ఇండ్లు సమకూర్చగలిగితే మన state లో పాతవాటితో కలిపితే 30% కూడా లేని పరిస్థితులున్నాయి. ఈసంవత్సరంనుండి ప్రత్యేకశ్రద్ధతీసికొని 20 లక్షలలో ఈసంవత్సరం హైదరాబాదుసిటీలో ఇండ్లుకట్టటానికి ఈమధ్యనే శాంక్షన్ చేయటం జరిగింది. వచ్చేసంవత్సరం కేంద్రంనుండి లోన్ తీసికొని ప్రతిసంవత్సరం 25 80 లక్షలు ఖర్చుపెట్టి జిల్లాలలోకూడా గృహవసతి కలగచేయటానికి ప్రభుత్వం శ్రద్ధతీసికుంటుందని మనవిచేస్తున్నాను. పోలీసుడిపార్టుమెంటు అన్యాయంగా ప్రవర్తిస్తున్నది, P. D. Act తీసుకువచ్చి అణచిపారేయాలని చూస్తున్నారని నరసింహారెడ్డిగారు, ఇతరులు చెప్పారు. P. D. Act లో

అణచాలని, అరెస్టులుచేయాలని దుర్మార్గంగా ప్రవర్తించాలని మాఉద్దేశంకాదు. అది ప్రభుత్వానికి సంతోషకరమైన విషయముకాదు. దయచేసి అపార్థము కల్పించవద్దని మనవిచేస్తున్నాను. చాలామంది డెమోక్రసీగురించి చెప్పారు. ఈనాడు కేంద్రహోంమంత్రి చవాన్‌గారు చెప్పినమాట గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. మనంకూడా అప్రమత్తంగావుంటే దేశం అరాచకంలోకి వెడుతుంది, వెస్ట్ బెంగాల్‌లో నక్సలైట్లు పాకిస్థానుద్వారా వైనా ఆయుధాలురావటం ఇవన్నీ గుర్తు పెట్టుకోవాలని వారు చెప్పారు. ఈనాడు డెమోక్రసిని రక్షించుకోవలసిన అవసరంవుంది. డెమోక్రసీ అంటే మెజారిటీయొక్క అభిప్రాయానికి మైనారిటీ విలువ ఇవ్వనినాడు అది డెమోక్రసికాదు. దానినిగురించి మాట్లాడే అధికారం దని మనవిచేస్తున్నాను. నక్సలైట్లసిద్ధాంతంకాని, ప్రత్యేక తెలంగాణా అందోళనకాని, మార్క్సిస్ట్ కమ్యూనిస్టుల భూమిపంపిణీ విధానంకాని ప్రశాంతంగా, చట్టబద్ధంగా, శాంతియుతంగా జరిపితే ఎవరికీ అభ్యంతరం లేదు. కాని ఈప్రభుత్వాన్ని స్తంభింపచేస్తాము, బస్సులు తగలబెడతాము, కపోతే యింకేదోచేస్తాము అని బెదిరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అలా ఊరుకుంటే అది ప్రభుత్వంకాదని చేప్పేవారిలో నేను ఒకడిని. ఈనాడు మేము మైనారిటీలోవున్నాము. మామాటలు వినకపోతే ఈ ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తాము. అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి బజార్లలోకిపంపి బస్సులు తగలబెట్టించి ఏదోచేస్తాం అంటే అదినడవదు, నడవటానికి వీలుకేదని మనవి చేస్తున్నాను. మీకు నిజంగా ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వుండి, మీ సిద్ధాంతాలు చెప్పుకొని ఎన్నికలలో గెలవండి. మాకు సంతోషం. మీరు మెజారిటి సంపాదించుకొని పరిపాలించండి. కాని ప్రజాస్వామ్యం పేరు చెబుతూ ప్రజల మెజారిటి వున్న దానిని వ్యతిరేకించి అది చేస్తాం; ఇది చేస్తాం అని భయపెట్టి, బెదిరిస్తే ఆ బెదిరింపులు నడవవు, వాటికి తలవంచము అని చెబుతున్నాను. మీరు ప్రజల దగ్గరకు వెళ్ళండి మేమూ వెడతాము. వారికి మీ అభిప్రాయాలు తెల్పి వారి అభిమానాన్ని పొందితే ఎవరికీ అభ్యంతరం లేదు. కాని వున్న పరిస్థితులకు చికాకు కల్పించి అరాచకాన్ని కల్గించి రాష్ట్రాన్ని నాశనం చేస్తాం, వారిని వెళ్లగొడతాం. వీరిని ఏదో చేస్తాం అని ఉపన్యాసాలు చెబితే ఆ కాలం పోయిందని చెబుతున్నాను. ఈనాడు తాడూ బొంగరం లేనివారికే అంత ధైర్యం వుంటే ఇంత బలం, ఇంత స్థిరమైన వున్న ప్రభుత్వానికి ఎంత ధైర్యంవుండాలి? నరసింహా రెడ్డిగారికి ఒక విషయం చెబుతున్నాను. పోలీసు పక్షపాతంగా వ్యవహరించరు. అలా వ్యవహరించకుండా చూస్తామని హామీ ఇస్తున్నాను. వారు యెంపిటిని గురించి చెప్పారు. కాంగ్రెసుకు ఏమి సంబంధం? రైటు కమ్యూనిస్టులు, లెఫ్టు కమ్యూనిస్టు కార్యకర్తను మర్డర్ చేస్తే వీరు వెళ్ళి వారి ఇల్లు తగులబెట్టారు. దానికి నేను ఏమిచేయాలి? పోలీసులు న్యాయంగాప్రవర్తిస్తారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని మనవిచేస్తున్నాను. ఈనాడు నక్సలైట్ల కార్యక్రమం వుంది. వారిగురించి సుబ్బయ్యగారు చాలా జాగ్రత్తగా మాట్లాడారు. వారు కేరళలో ప్రభుత్వంలో వున్నారు. వారు కూడా నక్సలైట్స్‌ను కాల్చి పారేశారు.

ఎన్‌కౌంటర్‌లో, ఇక్కడ ఉపన్యాసాలు చెబితే సరిపోదు. వారి కార్యక్రమం అన్ని జిల్లాలలోనూ అశాంతిని కలుగజేసింది. దోపిడీలు చేసి హత్యలు చేసే ఈ రాష్ట్రంలో అరాచక పరిస్థితులు కల్పించాలని వారి plan వుంది. మన దగ్గర వున్న పోలీసు సిబ్బంది, అధికారులు జాగ్రత్తగా పనిచేస్తూ ఎంతో శ్రమపడుతూ వారి plansను భంగపరచి రాష్ట్రములో ప్రశాంత పరిస్థితులు కలుగచేశారు. అందుకు వారిని అభినందించక తప్పదు. దానిని పరిష్కరించటానికి మార్గాలు వున్నాయి. ఆ ప్రాంతాలలోని అటవీ జాతివారి ఆర్థిక పరిస్థితి బాగుచేయటానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసి వుంటున్నది. నక్సలైట్స్ ప్రభావం అక్కడ తొలగించడా చేయటానికి ప్రభుత్వం పూనుకొంటున్నది.

శ్రీ కె. గోవిందరావు:— నక్సలైట్స్ పేరుతో అమాయకులను హింసించటం మంచిదా? పోలీసులు చేయవలసిన పని అదేనా?

శ్రీ కె. వెంగళరావు:— కేరళలో మార్క్సిస్టులను కూడా అంటున్నారు. నంబూద్రిపాద్ అంటున్నారు. అమాయకుల ప్రాణాలకి ఎవరూ పోవటంలేదు.

శ్రీ కె. గోవిందరావు — మేమొక మెమోరాండం సబ్‌మిట్ చేశాము.

శ్రీ కె. వెంగళరావు: — నేను వెళ్ళాను గోవిందరావుగారు వెళ్లని చోట్లకు నేను వెళ్లాను. వున్న పరిస్థితులు ఆలోచించండి. ఎవరు రాజ్యం చేయనివ్వండి. లేదు ప్రత్యేక రాష్ట్రం చేసుకొన్నా అభ్యంతరం లేదు. కాని దేనికైనా ప్రశాంత పరిస్థితుల్లో చట్టబద్ధంగా చేసుకుండా అరాచకాన్ని సృష్టిస్తాం, బస్సులు పగలగొడతాం, తగలపెడతాం, దౌర్జన్యం చేస్తాం అని బెదిరిస్తే లేదు మనము సహకరించకపోతే రాజ్యం కర్మం కూడా కట్లాగే కాలుతుందని చెబుతున్నాను. మనకు ఎన్ని అభిప్రాయ బేధాలున్నా వాటిని ప్రజాస్వామ్యంగా పరిష్కరించుకోవాలి కాని అరాచకాన్ని పురిగొల్పే, ప్రోద్బలం చేసే పనులు ఏవీ చేయవద్దని మనవి చేస్తున్నాను.

ఈ పోలీసు డిపార్టుమెంటును పటిష్టం చేసి లోపాలు తొలగించి బాగా పని చేయడానికి సభ్యుల సూచనలను పాటిస్తాము. సిటీని గురించి కొంతమంది చెప్పారు. యీ సంవత్సరం కంట్రోలు రూమును అభివృద్ధి చేయడానికి 5 లక్షల రూ.లు కేటాయించాము మార్చి లోగా సిటీ కంట్రోలు రూము అభివృద్ధి చేసి సిటీ నాలుగు మూలా అవసరం అయిన చోట్ల సిబ్బంది ఎక్కువ చేసి కార్లు ఎక్కువ చేసి వైర్‌లెస్ ఎక్కువ చేసి బాగా మాడరనైజు చేసి బాంబాయి, ఢిల్లీ మాదిరిగా చేయాలనే కార్యక్రమం చేస్తాం. కొంతమంది యీ డైరక్టు రిక్రూట్‌మెంటు యస్ ఐ.లు లేనందువలన ఎడ్మినిస్ట్రేషను దెబ్బ తింటుందని అన్నారు. అది గవర్నమెంటు దృష్టిలో ఉంది. రాంకు ప్రమోషన్సు ఎక్కువయినందువలన డైరక్టు ఉన్నమాట నిజం. అది కూడా అభివృద్ధి చేసి డైరక్టు రిక్రూట్‌మెంటు చేయడానికి ప్రయత్నిస్తాం. ఇప్పుడు పెద్దలు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. యీ డి. ఎ. చాల తక్కువగా ఉందన్నారు. డి ఎ. 1-75 పైసల నుంచి 2-27 పైసలకు యీ రివైజుడు రేట్సులో పెంచారు. ఇప్పుడు కొంత మెరుగుగానే ఉంది. పూర్తిగా వారి డి. ఎ. వారికి దొరకుతుండి. స్నేహితులు ప్రశాంత

పరిస్థితులు తెలకొల్పి నాతో పూర్తిగా సహకరించాలని మనవి చేస్తూ పోలీసు డిపార్టుమెంటులో ఉన్న లోపాలు సరిచేసి బాగా పనిచేసేటట్లు చేస్తామని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):— పోలీసుల టి. ఎ. 2-17 పైసలన్నారు. ఇప్పుడు కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగిన తరువాత ప్రభోర్షనేటుగా వారి డి. ఎ. కూడ పెరగాలి. తరువాత శ్రీకాకుళం జిల్లాలో పోలీసు హెడ్ క్వార్టర్సు ఏర్పాటు చేస్తామని క్రిందటి బడ్జటులో చెప్పారు. అది అమలుచేస్తారా లేదా అని గోడ మీద వ్రాసుకోవాలా?

శ్రీ జె. వెంగళరావు:—డి. ఎ. 2-60 ఉంది. సప్లైటు వగైరా ఉద్యమాలలో మ్యూటి చేసినవారికి అదనంగా ఫీడింగు చార్జెస్ మూడు రూపాయలు ఇస్తారు. శ్రీకాకుళం జిల్లాకు ఒక కోటి రూపాయలు కావాలి. ప్రిన్సిపల్‌గా అగ్రి అయినాము. డబ్బు రాగానే చేస్తాము.

శ్రీ జి. లచ్చన్న:— పోలీసువారి స్కేల్సు గురించి చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు:— సానుభూతి ఉందిగాని డబ్బు కొరతగా ఉంది.

శ్రీ టి. పాపారావు (పర్వతీపురం):— శ్రీకాకుళం జిల్లాలో సప్లైటు మూమెంటు ఎక్కువగా ఉండని మంత్రిగారు ఒప్పుకున్నారు. విజయనగరం నుంచి శ్రీకాకుళం 40 మైళ్ళు వెళ్ళిరావడం కష్టంగా ఉంది. ఇక ముందయినా ఏర్పాటుచేస్తారా?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— పిల్లలను తెచ్చుకొట్టి బస్సులను తగలెట్టడం లీడర్సు చేసేపని కాదు. ప్రజాసమితి చేయదు. వారిని పోలీసు తెచ్చుకొడుతుంది. ఇటువంటి అన్యాయాలు జరగకుండా...

శ్రీ కె. ప్రభాకరరావు:— వారికి డి. ఎ. 2-70 పైసలంటే స్టేట్ మొత్తం మీద ఎక్కడ చూచినా హోటల్సులో పూటకి భోజనం 1-40 పైసలు తక్కువ పెట్టరు. వారు ఏ విధంగా ఆన్ట్సీగా బ్రతుకుతారు?

శ్రీ ఆర్. మహానంద :— 80 గ్రామాలకు దర్శి స్టేషను ఒకటే ఉంది. ప్రత్యేకంగా స్టేషను పెట్టమని రిప్రజెంటు చేశాను. తరువాత యూ టి. ఎ. శాంక్షను చేయడంలో ఒక జిల్లాకు ఉన్న డబ్బు వేరొక జిల్లాకు ట్రాన్సఫరు చేస్తున్నారు. అలాంటివి లేకుండా ఏర్పాటుచేస్తారా?

శ్రీ కాజ రామనాధం :— సూపరింటెండెంట్సు, స్పెషల్ అలవెన్సు విషయంలో సిటీలో ఉన్నవారికి స్పెషల్ అలవెన్సు ఇచ్చి డిస్ట్రిక్టులో ఉండేవారికి ఇవ్వడంలేదు. అందుకు డిస్ట్రిక్టులో ఉండడానికి సుముఖంగా లేరు. కాబట్టి వారికికూడ యూ అలవెన్సు ఇచ్చి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎ. మధుసూదనరెడ్డి (కామారెడ్డి):-పోలీసువారిపయిన కంప్లయింట్ వచ్చినా తప్పక చర్య తీసుకుంటామన్నారు డిశంబరులో మా యస్ ఐ. ను గురించి నా కాన్స్టిట్యూయన్సీలో ఉన్న సమితి ప్రసిడెంటు నేను కలిసి వారు చేసిన దుష్ట చర్యలు ప్రాతపూర్వకంగా ఇచ్చాము. మంత్రిగారు పరిశీలిస్తాం

అన్నారు. కాని ఇంతవరకు చర్య తీసుకొనలేదు. సాక్ష్యం ఇచ్చినవారు అక్కడ ఉండడం కష్టంగా ఉంది. తగిన చర్య తీసుకోకపోతే సాక్ష్యం ఇచ్చిన వారు అక్కడ బ్రతకడం కష్టంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యమా లేక పోలీసు రాజ్యమా?

(శ్రీ) జి. శివయ్య :— పోలీసుల స్కేల్సు చాల తక్కువ. కాన్‌స్టేబుల్ జీతం ప్యూను స్కావెంజరు జీతంతో సమానం. హెడ్ కాన్‌స్టేబులు జీతం యల్.డి.సి. జీతంతో సమానం. యస్. ఐ జీతం యు.డి.సి. జీతంతో సమానం. యీ జీతాలు పెంచితే అనస్టీగా పనిచేస్తారేమో చూస్తారా?

(శ్రీ) బి. నరసింహారెడ్డి :—మంత్రిగారి హామీ ప్రకారం యీనాడు పేదల పైన ఉన్న కేసులు ఎత్తివేస్తారా? వరంగల్ ఖమ్మం జిల్లాలలో వ్యవసాయ కార్మికులు పెంచు కూలీలకు ఆందోళనచేస్తే వారిపైన పెట్టిన కేసులు ఎత్తివేస్తారా? విచారించి తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ ఎం. మాణిక్యరావు:—ఆజిటేషను విషయంలో పోలీసులు న్యాయంగా చేశారన్నారు. జుడిషియల్ ఎంక్వయిరీ చేస్తారా? షంషాబాద్ రాజభవన్ వద్ద జరిగినవి ఎంక్వయిరీ అయినది. ఆ రిపోర్టులు యీ హవుస్‌లో పెడతారా? పోలీసు వెల్‌ఫేసు ఫండులో 9 లక్షలుంది. దాని విషయం చెప్పలేదు. ఇప్పుడు లెక్క ప్రకారం ప్రతి ఆఫీసరు మూడు సంవత్సరములు ఒకచోట పనిచెయ్యాలి. ఇక్కడ 7-8 సంవత్సరము లనుంచి ఉన్నవారున్నారు. వారికి రూల్సు లేవా ప్రొపోజరు ఏమి?

(శ్రీ) యస్. వేమయ్య :—బంజరు భూముల విషయంలో జి.వో. ఇవ్వడం సత్యాగ్రహం చెయడం కేసులు పెట్టడం జరుగుతోంది. ఇంతవరకు కొన్ని కేసులున్నవి. అవి గవర్నమెంటు విత్‌డ్రా చేస్తారా? ఆ బంజరు భూముల సందర్భంలో జైయిలులో చనిపోయిన కేసులు విచారణ చేస్తారా? ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు మంత్రిగారు చదివారా? హౌసింగ్ ఎకామడేషను డిపార్టుమెంటు వెహికిలమెంటుగా కామెంటు చేసింది. అది చూచి పరిష్కరించడానికి ప్రయత్నిస్తారా?

(శ్రీ) జె. వెంగళరావు :—అధ్యక్షా, నేను చాలావరకు, నా speech లోనే చెప్పాను. ఇప్పుడు వారు చెప్పిన ఆఖరు point, housing విషయముకూడా నేను చెప్పాను. ఇదివరకు మనము ఎంత తక్కువగా ఉన్నాము, ఇతర రాష్ట్రాలలో ఎట్లా ఖర్చుపెట్టారు, ఈ సంవత్సరం ఎంత ఖర్చుపెట్టాము, వచ్చే సంవత్సరము ఎంత ఖర్చుచెడుతున్నాము అని ఈశ్వరీబాయిగారు చెప్పారు. ప్రజాసమితివారుగాని, ఎవరుగాని students ను ఏమీ రెచ్చగొట్టలేదని అన్నారు. చాలా సంతోషము, Police Department రెచ్చగొట్టకుండా నేను చూస్తాను. ఇప్పుడు వారు రెచ్చగొట్టకుండా ఉంటే చాలు. పోలీసువాళ్లు అక్కడికి పోనే పోరు. తరువాత చాలామంది శ్రీ కాకుళంజిల్లా headquarters విషయం చెప్పారు. నేను ఇందాకా చెప్పాను. అదికూడా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది. ఎంత త్వరగా డబ్బులు లభ్యమైతే, అంతత్వరగా చేయడానికి

అభ్యంతరం లేదు ఇంకా చాలామంది చెప్పారు, మధుసూదనరెడ్డిగారువచ్చి రాగానే enquiry చేసి ఆ report తెప్పించి చూడకుండా ఎవరు చెప్పినప్పటికల్లా Sub-Inspector ను transfer చేస్తే, ఒక Sub-Inspector కూడా పనిచేయరు అందువల్ల నిజంగా Sub-Inspector మీద నేరము ఉన్నదా లేదా అనేది చూడకుండా transfer జరగదు. ఆ report కోసం నేను wait చేస్తున్నాను. అది రావడంతోటే నేను చర్యతీసుకొంటాను. ఇప్పుడు మాణిక్యరావుగారు చెప్పారు. Welfare fund విషయంలో అది I.G P. గారు చూస్తున్నారు. చాలా సక్రమంగా జరుగుతుంది. ఈ సంవత్సరం raffle లో 25 లక్షలు రూపాయలు ఒక Police Raffle కోసం tickets అమ్మి ఆ Raffle లోని డబ్బును అక్కడపెట్టి Police Department లో పనిచేస్తున్నటువంటి బీదవాళ్ళకు, వాళ్ళ పిల్లల సౌకర్యంకొరకు, లేకపోతే పిల్లలు చనిపోతే, వాళ్ల కుటుంబానికి సహాయం చేయడానికి 25 లక్షల రూపాయలు అక్కడపెట్టి దానిమీద వచ్చేటటువంటి దానితో చేయాలనేటటువంటి సంకల్పము ఉన్నది. అది బాగా manage అయ్యేటట్లు చూస్తామనికూడా నేను చెప్పుతున్నాను.

(శ్రీ) పి.వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ చర్చ సందర్భంలో జైళ్ళకు సంబంధించినంతవరకు ప్రాథమికంగా 2, 3 విషయాలు గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. (1) జైళ్ళలో చాలా overcrowding ఉన్నది, చాలా ఎక్కువ అయిపోయింది సంఖ్య. ఆ సంఖ్యకు తగినంతచోటు అక్కడలేదు, వసతిలేదు, చాలా ఇబ్బందికరంగా ఉంది అనేది ఒకటి. రెండవది, జైళ్ళలో ఇస్తున్నటువంటి ఆహారము ఏమంత బాగాలేదు. అది మానవమాత్రులు ఎవరు తినేటట్లులేదు అనేటటువంటి ఆరోపణ వచ్చింది. మూడవది, ఈ Central Jails లో తరువాత Junior Certified Schools లో అసలు విద్యాసౌకర్యాలు సరిగా లేవు. విద్యకు సంబంధించి కార్యక్రమం అక్కడ జరుగుతున్నప్పటికి దానికి ఒక స్వరూపము అంటే ఒక పటిష్టమైన కార్యక్రమం అక్కడ లేదు. ఎంతో కాలముగా ఈ లోపము అక్కడ ఉన్నదని, ఈ మూడు విషయాలు ప్రధానంగా వచ్చినాయని నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. గోవిందరావు :— వైద్యసౌకర్యముకూడా లేకుండా పోతూంది.

(శ్రీ) పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, సభవారికి గుర్తు ఉంటుంది. దాదాపు 7, 8, 10 సంవత్సరాలుపట్టి మన జైళ్ళలో ఉన్నటువంటి over crowding తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. నాగార్జునసాగర్ area లో రైతాలువద్ద. తరువాత అనంతపురంలో పెట్టినటువంటి Open Air Jails యొక్క ప్రధానమైన లక్ష్యము ఏమిటంటే, ఇతర Jails లో ఉన్నటువంటి జనసమ్మర్దాన్ని తగ్గించి వీలైనంతవరకు జైలు అనేటటువంటి ఒక వాతావరణము లేకుండా ఒక క్యాంపు అనే వాతావరణంలో వాళ్లచేత పనిచేయించడం, వాళ్ళ మనస్తత్వము చాలావరకు మార్చడానికి ప్రయత్నం చేయడం. ఈ ఉద్దేశాలతో ఈ Jails పెట్టడం జరిగింది. ఈ ఉద్దేశాలు చాలావరకు నెరవేరినవి. ఎందుకంటే ఈ open air Jails ఉన్నప్పటికి అక్కడినుంచి పారిపోవడంగాని, అక్కడ

అవాంఛనీయమైనటువంటి సంఘటనలు జరగడం గాని ఏమీ మా దృష్టికి రాలేదు. అంచుని పనస్తత్పూర్వం చూచినట్లయితే అంతపురముగాని, ఇక్కడ కాలాలో గాని, పైతోలుగాని చాలా విజయవంతంగా నడుస్తున్నాయని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయి. అయితే, అధ్యక్షా, జైళ్ళకు భవనాలు పెద్దగా పెంచడం జరగలేదు. కొత్త accommodation కలిగించడం లేదు అనేమాట వాస్తవమే. అది నేను ఇచ్చినటువంటి Note లో కూడా ఉన్నది. ఎందుకంటె ఈ రోజున ఉన్నటువంటి ఈ priorities లో buildings programme Jails Department లో పెద్దగా పెట్టుకోవడం జరగలేదు. అయితే నిజామాబాదులో ఒక District Jail కొత్తగా తెరవడం జరిగింది. ఇదివరకు District Jail గా ఉన్నటువంటి దానిని Central Jail గా మార్చడం జరిగింది. దానివలన, అక్కడ కొంత accommodation పెంచడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో పెద్దపెట్టున ఈ భవన నిర్మాణ కార్యక్రమము Jails Department లో చేపట్టడం అనేది సంభవంగా కనిపించడంలేదు. అయితే రాజమండ్రి జైలులో కొంత ఏర్పాటుచేస్తున్నాము. అక్కడ ఉన్నటువంటి accommodation పెంచడానికి కొంత ప్రయత్నం జరుగుతున్నది. దానికొరకు కొంత డబ్బు కూడా సమకూర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. అయితే మనము ఎంత సమకూర్చినప్పటికీ అప్పుడప్పుడు అవాంతరంగా వచ్చే టటువంటి పరిస్థితుల వల్ల మనము అనుకోని సంఖ్య జైళ్లలో పెరిగిపోతూ వుంటుంది అది తాత్కాలికంగా పెరుగుతుంది. ఒక నెల రోజులో, 15 రోజులో పెరుగుతుంది. తరువాత మళ్ళీ normal స్థితికి వస్తుంది. కనుక మరీ అసాధారణ పరిస్థితులలో హఠాత్తుగా పెరిగిపోయేటటువంటి సంఖ్యకు కూడా కావలసిన accommodation ప్రతిచోట మనము కల్పించడం అనేది సాధ్యం కాదు. కనుక ఈ అసాధారణ పరిస్థితులలో వచ్చేటటువంటి జననిర్బంధం తప్ప normal పరిస్థితులలో మన జైళ్ళలో అక్కడ ఉన్నటువంటి వసతులు normal గా ఉండే సంఖ్యకు చాలును అనే అభిప్రాయము ప్రభుత్వానికి ఉన్నది. ఇందులో ఇంకేమైనా కాస్తా పెంచవలసి ఉంటే, నిజామాబాదు, రాజమండ్రిలో కొంత వరకు పెంచడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. ఇక విద్యా సౌకర్యాలగురించి, ఇక్కడ హైదరాబాదు Central Jailలో గాని, రాజ మండ్రిలో గాని అసలు ఒక regular Course అంటూ వాళ్ళు జరపడం లేదు. ఏదో ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షలకు, హిందీ పరీక్షలకు ఖైదీలను తయారు చేసి కూర్చోనపెడుతున్నారు. Results బాగానే ఉన్నాయి. బాగానే చదువు కొంటున్నారు. కొంత కాలంగా ప్రభుత్వము దీన్నిగురించి ఆలోచిస్తున్నది ఏమిటంటె ఈ పరీక్షలనేగాక అసలు H.S.C, S.S.C, పరీక్షలకుగాను regular గా ఒక school లాగానే నడిపి దానికి కావలసినటువంటి సిబ్బందిని ఇచ్చి ఉపాధ్యాయులను ఇచ్చి నడపాలనేటటువంటి ఉద్దేశం ఉన్నది. ముఖ్యంగా junior certified schools లో అక్కడ పిల్లలే ఉంటారు. కాబట్టి ఒక regular school లాగా నడపాలని అనుకొంటున్నారు. దానికి ప్రభుత్వము ఆమోదము తెలిపింది. దానికి sanction ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. బహుశా వచ్చే విద్యా

సంవత్సరం నుంచి ఈ Junior Certified Schools లో regular schools గడు స్తాయి. అక్కడ qualified teachers ఉంటారు. I. G. of Prisons D.P I. ఇద్దరు కూర్చొని దానిని work out చేసి అక్కడ పనిచేసే సిబ్బంది కావాలి, ఎంత మంది ఏ యే grade teachers కావాలనేది కూడా నిర్ణయం చేసుకొని అది నడుపుతారని మనవి చేస్తున్నాను. అదే విధంగా Central Jailsలో కూడా ఈ prisonersకు సంబంధించి ఇలాంటివి నడపడానికి ప్రయత్నాలు ఉంటే తప్పకుండా నడపాలని చెప్పినాము. I. G. of Prisons ఈ సందర్భంలో proposals పంపడానికి అంగీకరించినారు. ఆ proposals వచ్చిన తరువాత వాటిని పరిశీలిస్తామని చెప్పుతున్నాను. ఈ ఆహారాన్నిగురించి ఒకే ఒక మాట చెప్పవలసి యున్నది. ఆహారం జైళ్ళలో ప్రత్యేకంగా పనికిరానటువంటిది ఇస్తున్నారనే మాట సరియైనది కాదు. Rationing ఉన్నటువంటి చోట ra ioning నియమాలకు కట్టుబడి ఆ నియమాలలో బయట మన పౌరులు ఏ పదార్థాన్ని తింటున్నారో ఆ పదార్థములోనుంచే. ఆ source నుంచే అక్కడ జైలులో ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పుడు rationing ఎత్తివేసినారు గనుక హైదరాబాదు, విశాఖ పట్టణములలో మళ్ళీ tender system పెట్టవలసి యుంటుంది Rationing ఉన్నంతవరకు ఏమీ వ్యత్యాసము లేదు. ఇప్పుడు కూడా tender system ద్వారా ఇదివరకు చేస్తున్నట్లు చేయవలసి యున్నదని మనవి చేస్తున్నాను. వైద్య సౌకర్యాలు పెద్ద పెద్ద జైళ్ళలో ఉన్నాయి. ఏమైనా కష్టమైన కేసులు ఉంటే, వెంటనే hospitalకు తీసుకు వెళ్ళడం జరుగుతున్నది. అక్కడ ఏమీ పెద్ద లోపాలు ఉన్నట్లు కనిపించడం లేదు. వైద్య సౌకర్యాలు, మందులు అవీ బాగా ఇవ్వడం జరుగుతున్నదని నా అనుభవం వలన నేను చెప్పుతున్నాను. నేను Central Jails లో ఉన్నటువంటి hospitals కూడా ఇదివరకు నేను visit చేసిన వాడిని కాబట్టి నేను చెప్పుతున్నాను. అక్కడ అంత లోపాలు ఉన్నట్లు కనుపించడం లేదు. ఎక్కడైనా ఏమైనా ప్రత్యేకంగా Central Jail గురించిగాని, ఒక Jailను గురించిగాని ఒక లోపము ఉన్నట్లు చెప్పినట్లయితే, తప్పకుండా అలోచిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. శివయ్య :—మంత్రిగారు ఆహారం విషయం చెప్పుతున్నారు. వారు ఎప్పుడు జైలులో ఉండలేదు, ఉండేవాళ్లకు మాకు తెలుసు. మీకేమి తెలుస్తుంది ఆ బాధ. ఆ ఇచ్చేటటువంటి ration కూడా అక్కడ కావలా కాచే వారందరు తింటున్నారు. మీరు ఎంత ration ఇస్తున్నారో అది స్వయంగా ఇస్తే చాలా సంతోషం మాకు. రాళ్ళు, మట్టి ఇవన్నీ కలిపి వాళ్లకు ఇస్తున్నారు. తరువాత వారికి beds, rugs ఇస్తారే, వాటిలో పురుగులు bugs చేరినాయి. అంతకంటె rigorous imprisonment ఈ ప్రపంచంలో ఇంకేమి లేదు. ఆ Jails Jailsగా ఉన్నాయా ? మేము అనుభవించినాము కాబట్టి మాకు తెలుసు.

Mr. Deputy Speaker : - Members will have to sit for 10 or 15 minutes because we have got the cut motions to be voted and other demand to be moved.

I have myself asked the file to be cirulated to the Minister for Law and Minister for Finance before issuing final orders in the matter. Both the Ministers for Law and Finance agreed to the proposal. I thus took care to see that the order proposed was in order both in its legal and financial aspects.

The valuation of the standing timber in question, as per the records was only Rs. 33,672/-and I had no other material on record to infer that the value of the timber involved was more than Rs 50,000 and so the question of circulating the file to the Chief Minister did not arise. It would also seem that the cases relating to forest produce were not being circulated to the Chief Minister on the basis of the valuation of the produce. The files relating to these matters were being circulated to the Chief Minister only if the concerned Minister desired it or the Chief Minister wanted it. Soon after it came to my notice that the value of the forest timber was nearly Rs. 7 lakhs, unhesitatingly, I agreed in the meeting of the Council of Ministers that the previous order passed by me, should be set aside.

I hope that the facts stated above clarify the position and show that I acted upon the information available on record to the best of my judgement.

Sri P. V. Narasimha Rao :—In this case no mala fides were involved and I beg to submit with the gross sense of solemnly that merely because the Minister concerned granted to take a sympathetic view in this matter and send the file to me, I agreed with his view that a sympathetic view may be taken in the case. Beyond that I have nothing to say.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, ఈ విషయంపై చర్చ చేసేటప్పుడు ఏ మాత్రం కూడ కోర్ట్స్ యొక్క జడ్జిమెంట్స్‌కు ఆ సందర్భాలనుబట్టి మనం విలువ యివ్వాలి. ఇక్కడ కాన్‌ఫ్లిక్ట్ ఏమి లేదు. Three wings of the Parlimentary Democracyకి ఎవరికిఉండేస్థానం వారికే ఉన్నది ఎవరిహక్కులలో వారు వారి కార్యక్రమాన్ని నిర్వహించడానికి సర్వ అవకాశాలు ఉన్నాయి. నేను ఒక్కటే ఈ విషయంలో గౌరవసభ్యులందరికీ మనవిచేస్తున్నాను — యీ విషయాన్ని పరిశీలించేటప్పుడు — యిది కేవలం ఒకాయన వచ్చి, మినిష్టర్ గారికి అప్లికేషన్ పెట్టుకుని...ఆ మినిష్టర్ గారు ఎవరినీ సంప్రదించకుండా ఉన్నర్యులు

వేసినారా? అది ఎంతవరకు న్యాయం? అది ఎంతవరకు అన్యాయం? అనేటువంటిది గాకుండా, యిక్కడ వున్నటువంటి పరిస్థితి ఏమిటంటే—దీనికి ఒక హిస్టరీ వున్నది; ఈ హిస్టరీని బాక్ గ్రౌండ్‌లో పెట్టుకుని తనుకు ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను—ఇది, ఇందాక పెద్దలు నరసింగరావుగారు, రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, చాలా సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి కేసు. మరి పాత చరిత్రలోకి పోకండా చెప్పాలంటే—ప్రారంభంలో కె. వి. రంగారెడ్డిగారు, 1952వ సంవత్సరంలో—వారు ఒక జడ్జిమెంట్ మీదిగా ఒక ఆర్డర్ వేశారు, వారు—'ఒక కంపాషనేట్ గ్రౌండ్ నేను తీసుకుంటున్నాను' అని వారి ఉత్తర్వులు జారీ చేశారు. అంటే, యీ ట్రిబ్యూనల్ ఆయనకు హక్కు వున్నదని, దాని వాల్యూ యివ్వవలసిన అవసరమున్నదని, ఆ వాల్యూ అప్పటి ధరల ప్రకారం 25 వేల పై చిల్లర వుంటని, ఆ 25 వేల రూపాయలు ఆయనకు యిచ్చేయవలసినదని, 1952వ సంవత్సరంలో కె. వి. రంగారెడ్డిగారు, ప్రారంభంగా అధ్యక్షా, దాంట్లో అప్పుడు కూడా, ఫినాన్స్ మినిస్టర్‌ను కన్సల్ట్ చేయడం అనే పద్ధతి లేదు; సాధారణంగా యిప్పుడు అమలులో వున్నటువంటి బిజినెస్ రూల్స్ ప్రకారంగా—యాభై వేలు దాటితే చీఫ్ మినిస్టర్‌కు పోవాలి; కాబినెట్‌కు పోవాలి అనేది ఒక విషయం—ఏది అయినప్పటికి, సాధారణంగా, ఒక ప్రభుత్వ ఆస్థి అయినప్పుడు—సేల్ అనేది, రైట్ అనేది, గిఫ్ట్ అనేది—సాధారణంగా, యిది ఫినాన్స్ డిపార్టుమెంట్‌కు సంబంధం ఉండాలి; తరువాత, కన్సరన్డ్ మినిస్టర్సు చూడవలసిన అవసరం వుంటుంది; వారు అప్పుడు, ఆర్డర్ వేసి పాస్ చేసి, ఆర్డర్సు పంపించడం జరిగింది. అది ఎప్పుడు? 62వ సంవత్సరంలో. దాని తరువాత అది నడుస్తూ వచ్చినది, ఆయన ఎన్నో పెటిషన్స్ పెట్టుకొన్నారు; తరువాత, అధ్యక్షా, యీ డబ్బును డిపాజిట్ చేశానుకుంటున్నాను— తరువాత దానిలో తగాదా వచ్చింది, ఆడబ్బును ఎవరికియివ్వాలి? అనేది. ఈ 25 వేలు పై చిల్లర ఎవరికి యివ్వాలి అనే తగాదా వచ్చింది. అధ్యక్షా, యిప్పుడు కాదు, అప్పుడే 1959వ సంవత్సరంలోనే నేను వ్రాసినాను, నేను అప్పుడు ఫినాన్స్‌మినిస్టర్‌గా వున్నాను—

I am told by Deputy Secretary that the amount has to be paid to the ex-jagirdar, and the only question is as to how to make the payment without involving ourselves in the dispute raisd by the claimant. To be safe, I think it is better to agree to 'K' above.

> "K" means—whether a notice may be served to the contractor to establish his claim within a prescribed time. say 3 months, in a civil court failing which the amount would be paid to the jagirdar.

ఇది 1959వ సంవత్సరంలో. దాని తరువాత చాలా కర్మకాండ జరిగిందనుకోండి—62వ సంవత్సరంలో ప్రభుత్వం యిదేమీ లీగల్‌గా గాని, రైట్‌గాగాని, యింకో విధంగాగాని, లేదనిచెప్పి టర్న్‌డౌన్ చేసినది. దాని తరువాత, మళ్ళీ ఆ జాగీర్‌దార్‌గారు ఎన్ని వందల పెటిషన్స్ పెట్టాడో అర్థం గాకుండా వుంది—ఎప్పటికప్పుడు, ఏ ఆర్డర్ వచ్చినప్పటికి, పెటిషన్స్ పెడుతూనే

వున్నా [illegible] మిస్టర్ గారు ఇన్ఫర్మ్ చేసి వారు, అనివార్యమైన తరువాత ఆఫీసులు చెప్పిన తరువాత, [illegible] సంబంధించిన [illegible] గారు ఏయితే ప్రాబ్ తీసుకున్నారో, [illegible] వారు ప్రభుత్వం తీసుకున్నట్టువంటి [illegible] నేను గుర్తుచేస్తున్నాను. ఇదివరకు ఒక మినిస్టర్ గారు ఆర్డర్స్ [illegible] ఫైనాన్స్ మినిస్టర్ వారికి ఇవ్వకపోవడం వల్ల అన్నారో — అవసరం [illegible] వారికి ఎన్ని [illegible] గా పోయినట్లయితే, ఆ డబ్బు అంతా — 63-64 లోనే వారు యిచ్చేవారు, సరిపోయేది. వారికి, పిల్లలకి, ఎవరికి యివ్వాలి? ఎలా యివ్వాలా, ఫీజు యివ్వాలా అనే సందర్భం రావడం వలన, ఇక్కడ కొన్ని సందర్భాలు వచ్చాయి. కాబట్టి, పిల్లలో మినిస్టర్ [illegible] ఏదయినా పూర్ — పేద [illegible] పి. రంగారెడ్డి గారు—తీసుకున్నారో, అదే పూర్ విద్యార్థులు తీసుకున్నారు. వలజై సంవత్సరాలుగా, ముప్పయి సంవత్సరాలుగా [illegible] వస్తున్నది. అదే, లా మినిస్టర్ గారు యిప్పుడే చెప్పారు. వారు [illegible] తారుమార, ఎవరో పాస్ చేశారు. డిసంబరులో. 15 [illegible], డిసెంబరులో, లా మినిస్టర్ గారు — అప్పారు నరసింహారావుగారు—దానిని చూసినారు దస్కతు పెట్టారు; దాని తరువాత, నెలరోజులకు అప్పటి ఫినాన్స్ మినిస్టర్ [illegible] దస్కతు పెట్టారు.

(శ్రీ) అహమ్మద్ హుస్సేన్ :— అప్పటి ఫినాన్స్ మినిస్టర్ [illegible] తెలవరు? మీరేనా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అప్పటి ఫినాన్స్ మినిస్టర్ [illegible] తెలవరో మీకు తెలియదా? డాక్టర్ చెన్నారెడ్డిగారు. అప్పటి సెక్రటేరియట్ వారు, అయ్యా, యిది బిజినెస్ రూల్స్ ప్రకారంగా, చీఫ్ మినిస్టర్ వద్దకు పోవాలి; కాబినెట్‌కు పోవాలి. అని ఆ వేళ గుర్తు చేసి కాగుంటేది అప్పుడు గుర్తు చేయకుండా, తరువాత ఆర్డర్స్‌ను కూడా — ప్రభుత్వ ఆర్డర్స్ — యిస్యూ చేయడం సెక్రటేరియట్ లోపం అని కూడా నేను అనుకుంటున్నాను. దానికి యింకొక బాక్ గ్రౌండ్ వున్నది. [illegible] సాంప్రదాయం — యీ ఫారెస్ట్ వైన వుంటే ఆర్డర్స్ యిదివరకు వేస్తూ వచ్చారో, ఏ ఒక్కటీ కూడా, ఎప్పుడూ ఫినాన్స్ డిపార్టుమెంటుకుగాని, ఫినాన్స్ మినిస్టర్‌కు గాని చూపే పరిస్థితి లేదు. In fact, it was contended that this need not go to Finance, because it has not been the practice here to send these things to the Finance నేను ఎందుకని యిది మనవి చేస్తున్నానంటే — యీ బాక్ గ్రౌండ్‌లో తమరు ఆలోచించవలసినదిగా నేను చెప్పడానికి యిది మనవి చేస్తున్నాను. తరువాత, హైకోర్టువారు, but for the timely action of the Chief Minister, అన్నారు. అది కొంచెం, పత్రికలకు కష్టంగా వుండినది, కొంత మందికి అని నేను మనవిచేస్తున్నాను. ఎలక్షన్ల ఆ గందరగోళం అంతా అయిపోయిన తరువాత, అది నా దృష్టికి వచ్చిందండి — was told that some orders were passed giving 3/4 this of Pottiya

jagir to the alleged Makth dar of Pottial Jagir, Chinnur Taluk, Adilabad District. I want you to go through the file and explain to me what the matter is about on 17th or 18th'' This was dated 12-7-1967 ఇదండి పరిస్థితి. Afterwards on 18-10-1967, more than 3 months afterwards, Mr. G. V. Sudhakar presented a petition to me and I sent it to the Department for examination Where is the need for this petition on 18-10-1967,three months after I wanted the file.Please do not try to read something which is not there. నేను అ టున్నాను-ఇప్పుడు నరసింగరావుగారు చెబుతున్నారుగదా .అది డిశంబర్ లోనే అనుకుంటే, యీఆర్డర్సుపాస్ కాకమునుపే అనుకుంటే, ఎవరైనా ఒక్క పెటిషన్ కూడా పెట్టలేదే. డిశంబరులో పెట్టలేదు గదా, ఎప్పుడూ పెట్టలేదు యింతవరకూ. Where is the need for this on 18-10-1969, three months after I wanted the file. Do not try to read something which is not there. ఎగ్జామినేషను జరిగిందనుకోండి. సుధాకర రావుగారు నవంబరులో పిటిషను పెట్టారు దానిపైన వెంటనే చీఫ్ సెక్రటరి గారిని పిలిపించి చెప్పాము, లా డిపార్టుమెంటుకూడా చూడాలని చెప్పాము. అప్పుడు నోటీసు యివ్వాలని చెప్పారు. ఆ నోటీసు కూడా లా ప్రకారం డిసెంబరులో యిచ్చారు. నోటీసు యిచ్చిన తరువాత వారు జవాబు యిచ్చారు. తరువాత కాన్సిల్ చేయడం జరిగింది. అది కూడా మంత్రిమండలి దగ్గర కూడా పెట్టడం జరిగింది. ఒక్క చెంచురామనాయుడుగారే కాదు, నరసింహారావుగారు కూడా—అంతా యీ కార్యక్రమాన్ని చూచారు. కడమవారంతా ఉన్నారు మంత్రివర్గంలో. వారంతా పరిశీలించిన తరువాతనే కాన్సిలేషను ఆర్డరు వేయడం జరిగింది. హైకోర్టువారు మాలఫైడీ అనికానీ, యీ ఆర్డరు యిస్యూ చేసేటప్పుడు అనిగాని చెప్పింది కాదు. ఇందులో మినిష్టరుకు పాయింటవుట్ చేసిందికాదు, ఆ కన్సెర్నడ్ ఆఫీసర్సు ఎక్స్‌ప్లనేషను కూడా పిలవడం జరిగింది. మేము దానిపైన నిర్ణయాలూ కూర్చోలేదు. ఇటువంటిదానిపై ఎక్స్‌ప్లనేషను వచ్చినప్పటికి మేము యాక్షను తీసుకోడానికి కూడా ఆధారాలు లేకపోవచ్చు. ఏమివున్నా ఎర్రర్ ఆఫ్ జడ్జిమెంటు వుండవచ్చు కాని ఇది ఒక మాలఫైడి అనో, మరొకలనో అనుకోవడం పొరపాటవుతుందని మనవి చేస్తున్నాను. ఏ సందర్భంలో ఏ ఫాక్టస్సుపైన, ఏ విధంగా కోర్టువారి అభిప్రాయం ఉంటుందో అదికూడా గమనించవలసిన అవసరం ఉంటుంది. కోర్టువారు ఎక్స్ పార్టీగానో—ఏదో ఒక మాట చెప్పారన్నంతమాత్రాన It does not inevitably lead to the necessity of the Minister resigning or any other body resigning. ఇక్కడ చర్చలలో మినిస్టరు రాజీనామా పెట్టాలి, జాయింటు రెస్పాన్సిబిలిటీ కాబట్టి ముఖ్యమంత్రి రాజీనామా పెట్టాలి అనడంలో ఎక్స్‌ట్రెనియస్ కన్సిడరేషన్సు ఉపయోగిస్తున్నారని బాగా అర్థమవుతోంది. ఇట్లా అయితే యీ చర్చలలో ఇండివిడెంటు జడ్జిమెంటు రావడం కష్టం. వారికి ఏదో మనసులో వున్నది సాధించుకోవాలనిచెబితే వారే తప్పుదారిన పట్టి ఒక ఊరికి పోవలసినవారు యింకొక ఊరికి పోతున్నారనిచెబుతున్నాను. మనం జాగ్రాతగాఆలోచించుకోవాలి. Certainly judgments of Courts are entitled to weighty consideration.

ఫార్వర్డ్ చేసిన తరువాత ఇతరులకు ఎవరికైనా చెప్పే అవసరం ఉన్నదా లేదా? అందులో ఏమీ చెప్పడానికి అవకాశం ఉన్నదా లేదా. ఫార్వర్డ్ చేసిన తరువాత ఆర్డర్ ఏమిటి? The High Court was, in my opinion, correct in setting aside that order and in agreeing with the view of this Government in setting aside the original order. హైకోర్టు మిస్టేకన్ అయిందా, కోర్టు తీర్పును కాపాడవలసినవారు నెలరోజులు ఆలోచించి—హైకోర్టు తీర్పును మేము ఇంప్లిమెంట్ చేద్దామనుకున్నాము అయినా ప్రయోజనం ఉన్నదా. అసలు లేదు. మంత్రిగారు—చెంచురామనాయుడుగారు అప్పటికి మంత్రిగారంలోకి వచ్చి రెండేళ్లయిందేమో—కాని అపరిపక్వంగా మంత్రిగారు, తెలంగాణా ఆస్తినంతా కాపాడేవారు. పదిరూపాయల ఆస్తి పోతుంటే నెలరోజులు కూర్చుని ఫార్వర్డ్ చేస్తే దానిసంగతి యేమిటి?

(శ్రీ పి. నరసింగరావు :—కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ వెయ్యమనండి.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారే వీరి కాదు కాంగ్రెస్ వాళ్లను కూడా ఎంక్వయిరీ వెయ్యాలి?

(శ్రీ పి. నరసింగరావు :—ఎంక్వయిరీ వెయ్యకపోతే ఎవరి సంగతి అయినా తెలుస్తుందికదా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మరుట ఎవరిసంగతి తెలియవలసిందేమిటి? వారి సంగతి, వారి నాయకులసంగతి, మా సంగతికూడా అందరికీ తెలుసు మరుట. ఎప్పుడైనా మనం ప్రజలదగ్గరకు పోవలసినవారమే. అవసరం వచ్చినప్పుడు వారు తీర్పులు యిస్తూంటారు అది వేరేవిషయం. మనం యప్పుడు ఎంతైనా, ఇచ్చిన ఆస్తిని కాపాడుకోడానికి జరస్ గా గార్డ్ చేయాలి. ఇది నిర్వివాదమైన మాట. ఇందులో సందర్భాలు వస్తాయి. స్ట్రిక్ట్ గా కన్సిడర్ చేసేటట్లయితే, అసలు మంత్రులు—బడిపకు రాజీనామా పెట్టినవారుగాని, ఉప్పవగాని, వెనకవున్నవారుగాని. ముందు వచ్చేవారుకాని ఇబ్బందులు పడాలి. లాండు రెవిన్యూ విషయం వస్తుంది. Please remit as the circumstances are bad అని వ్రాశారు. Even that must go to the Finance Department. He cannot write, 'you give this 25 acres of forest land to these poor people'. Whoever may be the beneficiaries—may be poor people, may be rich people—you cannot do it. That is your duty. If you want to strictly consider. అప్పుడప్పుడు ఉపన్యాసాలు చెబుతారు. ఈ రెండువందల ఎకరాలూ రేప్పొద్దున్నే యివ్వాలని. It must be examined: it must be seen by the Finance; it must go to the Cabinet if necessery and then orders issue.

I do not think in particular, yon will be able to say anything much against the Minister. After all, we have got to be guided by the Secretariat also. Supposing in several matters, the Minister has a right to differ from the Secretariat. It cannot be said that the Minister has no right to differ. He has a right to differ but when he differs, other stands which are constitutional, which are legal, shoud be taken. Just because the Secretary.....

The point is, the Minister has a right to differ and certainly the Minister has a right to take a compassiontate view also. In several matters, Ministers take compassionate views. After all we are representatives of the public. In some cercumstances we are not bound ducely by rules. We have to consider in what circumstances a thing should be done.

For instance.....

In ordinary cases the rule is that no case shall be withdrawn; questoin el ction matters, when general elections come, in 400 cases or labour disputes — thi gs like that, we had withdrawn.

While the judgments are entitled, as I said earlier, our sincere and earnest consideration still we have to appreciate the difficulties. To prove *mala fied*, whether a party is given a chance, that is a different matter. Suppose on the facts of the case and on the evidence where the man is concerned about, supposing the Judge after exhaustively considering the case comes to certain conclusions, those should be taken and given their due weight. Just because an order of some Minister is set aside and in that process when naturally they say something, it does not mean that the Minister should resign or that there established mala fides. అప్పీలిపను వారు మంత్రివర్గం అంతా రాజీనామా యివ్వాలని చెప్పవచ్చును. మేము సాంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సాంప్రదాయాలను ఉన్నతస్థాయిలో ఉంచాలని ఉంది. మీరు కోరినప్పుడల్లా రాజీనామా పెట్టాలంటే ఇక్కడ ఎవ్వరూ మంత్రిమండలి నడిపించేవారు ఎక్కడా వుండరు. మీరు అట్లా చెప్పడం అలవాటు—అవసరంకూడా.

శ్రీ సి పెాచ్. రాజేశ్వరరావు:—వారు చాలా అన్యాయం చేస్తున్నారు. మీ కేసును డిఫెండ్ చేసుకోవచ్చునుకాని కోరినప్పుడల్లా రాజీనామా పెట్టడం సాంప్రదాయం కాదంటే ఎట్లా? ప్రతిపక్షంనుంచి బాధ్యతాయుతంగా చేసిన విమర్శకు సమాధానం చెప్పుకోవచ్చు. అంత చులకనగా మాట్లాడడం చూస్తే వారి ఆర్గ్యుమెంటులో బలహీనత ఉంగని అనుకోవాలా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మీరు చెప్పవలసిందే. అది మీ డ్యూటీ. మీరు బాధ్యతారహితంగా చేస్తున్నారని చెప్పలేదు మీరందరు కలిసి ఎన్నిసార్లు చెప్పారు?

Sri G. Sivaiah:—He may be a good lawyer outside, but not inside, Sir.

శ్రీ టి. వి. ఎన్. చలపతిరావు:—ముఖ్యమంత్రిగారు సీనియర్ సీజన్డ్ ఎడ్వకేటుగనక వారి కేసు ఎడ్వకేటు చేయడంలో తప్పులేదు. రాజీనామా యివ్వాలనడం, వారు యివ్వము అనడం పరిపాటి ఐపోయింది. అపూర్వమయిన విషయం జరిగింది. ఎడ్వకేటు జనరలు ప్రతిపక్షంచేత రిటేన్ చేయబడినవారు కాదు. Advocate General is not the Advocate General of the opposition party. He is representing the Government in the High Court. Who briefed the Advocate General to plead against his own Government and asked the order to be set aside, Sir. వారు ఆర్గ్యుమెంటు ఏమి

చెప్పారు? There seems to be some mystery as to how the lengthy of file notes prepared. అదే ప్రతిపక్షంవారు చెప్పారు. మిస్టరీ అంటే మిస్టరీ కాదు -- అని సరే.

Mr. Speaker:— The judges are also careful in using their language. They said: "There seems to be some mystery".

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— హైకోర్టు తీర్పులు కాదు, ఫైల్స్ లో డిబేటబుల్ కావడమే దురదృష్టం. ప్రతిపక్షంవారు వ్యతిరేక స్లోగన్లు ఇవ్వడమే, జనరలు హైకోర్టు ముందు ఏమి ఆర్గ్యూ చేశారు? That is some thing unparallell in the history of the judiciary.

Sri K. Brahmananda Reddy:— No, Sir.

Dr. T. V. S. Chalapathi Rao:— He never pleaded before their lordships that it is an error of judgement on the part of the Minister or Ministers. Law Minister also just now said లా మినిస్టరుగారు సింపథిటిక్ గ్రౌండ్స్ అన్నారు కాని లా పాయింట్ చెప్పలేదు. హైకోర్టు మిస్టేకును డిఫెండ్ చేయడం కాదు కాని-- I said locking the stable after the horses are stolen.

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి:— అనుకోకుండానే డిఫెండ్ చేస్తున్నాము.

డా. టి. వి. ఎస్. చలపతిరావు:—లా మిస్టేకుగాని తప్పు వాటిస్తాను ఉందని చెప్పారా? సానుభూతిగా ఉంచి రిలీఫు ఇస్తారా? ఎన్ని లక్షలు ఈ విధంగా పోయిందో చెబుతారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— ఎడ్వకేటు జనరలుగారు ఏమి సలహా చేశారు? ఏ ఆర్డరైతే కేబినెట్, ముఖ్యమంత్రి వేశారో దానిని సమర్థించాను. ఆర్డరును సమర్థించవద్దని అంటారా తమరు?

డా. టి. వి. ఎస్. చలపతిరావు:— మీ ఆర్డరును సమర్థించమంటే కేసు ఎందుకు కొట్టివేస్తారు. మినిట్సు చేసిన దానిని ఎడ్వకేటు జనరలు డిఫెండ్ చేశారా, అప్రూవ్ చేశారా?

Sri K. Brahmananda Reddy:— How can we defend that order when we ourselves have cancelled that order? అది డిఫెండ్ చేస్తే మీరు మాట్లాడడానికి అవకాశమే లేదు. ముఖ్యమంత్రి వేసిన ఆర్డరును హైకోర్టు సమర్థించారు.

(శ్రీ) జి. లచ్చన్న:— ఎట్లాగైతే మాలాపైన, సిద్ధే మాలాపైన, సీమ్స్ టు బి ఎ మిస్టరీ-- వీటి మీద డిఫరెన్సు ఏమిటో జుడిషియల్ లెటర్సులో ఉన్న డిఫరెన్సును మాలాంటి వాళ్ళు జుడీషియల్ వారి అర్థం అయేట్లు క్లారిఫై చేస్తారా?

మిస్టర్ స్పీకర్:— మీరు కూడా లాయర్ అయితే బాగుంటుంది అనుకుంటున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న:— నాకు కాబట్టే అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— జడ్జిమెంటును క్రిటిసైజ్ చేయడం బాగుండదు. పాలసీ గురించి మాట్లాడవచ్చును. Principle or policy involved, better we discuss.

Sri K. Brahmananda Reddy :— Let it not be understood that I am criticising the judgement. I am not at all doing that. I am only saying for the consideration of the House. ఏ బాక్‌గ్రౌండ్‌లో ఏ హిస్టరీని బట్టి యివరకు మినిస్టర్స్ ఆర్డరు వేసారనేదానికి చెప్పాను. I am not at all criticising or in any way passing my remarks about the judement Not at all. We entirely agree with the judgement. I was told, Sir that Rs. 58,000 worth of property was taken away. The property that was felled and removed by the contractor or whoever that man may be was worth about Rs. 58,000

श्री बदरी विशाल पित्ती :–अध्यक्ष महोदय। मुख्य मंत्री साहब ने इस में वकील की तरह बहेस की है। इस में मालाफाइड है या नहीं यह अलग बात है लेकिन इस फैसले में यह कहा गया है कि : "The then Minister for forest has not acted with that amount of responsibility expected of him and chose to deal with public property as if it were his own." इस संबन्ध में मालाफाइड इनटेनशन था या नहीं यह अलग बात है लेकिन जब हाई कोर्ट इस नतीजे पर पहुंचा कि मंत्री ने अपनी जिम्मेदारी का एहसास नहीं करते हुअ काम किया है तो क्या प्रजातंत्र पद्धतियों को बढाने के लिए यह मुनासिब नहीं कि कोअी इनक्वाइरी कमीशन बिठाअें जो यह जांच करे कि इस में किस का दोष है।

Sri N. Ramachandra Reddy :—Sir, in this matter, a dispassionate view has to be taken and an impersonal approach has to be evolved. The hon. Chief Minister has correctly disapproved the action of the three Ministers and I commened for it. But after disapproving the action, again, now, Sir, in his speech, he has defended their action. There is some contradiction in these two things. It is true that the High Court has observed and gave so many remarks. All these things are discussed thread-bare. But now when we take all these things into consideration, an impersonal approach has to be taken and some good precedents and some standards have to be built up ; not only Acts and Rules and Administrative laws, but traditions have to be built up. If the traditions are violated and if bad precedents are evolved, it would be very difficult for the continuing generations and Governments to function on moral standards. The hon. Chief Minister has ably defended the action of the Ministers in his speech now. That is why there is difference of opinion amongst the opposition as well as the treasury benches. The best course would be that if an enquiry commission is appointed, there is an end of this matter and everything will come out as to who is who and what action has to be taken

(శ్రీ ప్రగడ కోటయ్య:— ఫారెస్టు మినిస్టరుగారు లా మినిస్టరు, హైనాన్సు మినిస్టరుగారి కాంకరెన్స్ తీసుకొని ఒక జి.ఓ.ని ఇష్యూ చేశారు. ఆ జి.ఓ.ని ఇష్యూ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు తాను సరాసరి ఆ రెస్పాన్సిబులిటీ తీసుకొని ఆ జి.ఓ.ని కాన్సిల్ చేయడానికి కావలసిన కార్యక్రమము

తీసుకొనకుండా మరల ఫారెస్టు డిపార్టుమెంటుకే యిచ్చినవారే డీల్ చేసి ఫైనల్‌గా చూశారా? లేకపోతే ఎందుకు ఈ తేడా. ముఖ్యమంత్రిగారు తరువాత తీసికొన్న చర్యను స్పష్టముగా హైకోర్టువారు అంగీకరించారు, ముందుగా ముగ్గురు మంత్రులు కలసి తీసుకొన్న చర్య గురించి స్ట్రిక్చర్స్ పాస్ చేశారు. వున్నది ఒకే గవర్నమెంటులో కాబట్టి వారు పొరపాటు చేశారని భావించినప్పుడు యావత్తు వారి ద్వారానే ఈ ఖర్మకాండ జర్పించి వున్నట్టుగా వుంటే ముఖ్యమంత్రిగారు ఒకవైపు వున్నట్లు మిగతా ముగ్గురు మంత్రులు ఇంకొకవైపు వున్నట్లు రావడానికి అవకాశము వుండేది కాదేమో ? అట్లా చేయకుండా ఎందుకు ఈ వ్యవహారాన్ని సతంత్రించి చేయవలసివచ్చినది? వారు అంగీకరించలేదా? ముఖ్యమంత్రిగారికి ఒక పిటిషను వచ్చినప్పుడు దానిని పరిశీలన చేయవలసినది అవతల ఫారెస్టు డిపార్టుమెంటు కాబట్టి దానిని ఎండార్స్ చేసి ఫారెస్టు డిపార్టుమెంటుకు పంపించాలి. వారు ఎప్పుడైతే ఎండార్స్ చేసి పంపించారో అప్పుడు ఫారెస్టు డిపార్టుమెంటు తిరిగి ఆ ఫైలు అంతా పరిశీలించిన తరువాత ఇది ముఖ్యమంత్రికి వెళ్లాలి. అది నార్మల్ కోర్సు అఫ్ బిజినెస్. ముగ్గురు మంత్రులు చేసిన ఆర్డరు ఎక్స్‌పార్టీ ముఖ్యమంత్రి చేసిన ఆర్డరు అనుకూలము అనుకొనే స్థితి ఎరైజ్ అయ్యే విధంగా ముఖ్యమంత్రిగారు వ్యవహరించవలసిన పద్ధతి ఎందుకు ఏర్పడినది? మాలాపైడ్ తాను కూడ ఉద్దేశించి ఇంకా చారి ముగ్గురి పైన ఈ కార్యక్రమము పెడితే ప్రయోజనము లేదని ముఖ్యమంత్రిగారు వ్యవహరించారనే దానికి నిదర్శనము కాదా?

(శ్రీ) కోన ప్రభాకరరావు:— అధ్యక్షా! హైకోర్టు జడ్జిమెంటులో ప్రాపర్టీ విలువ 7 లక్షలు అని మెన్షన్ చేయబడింది. 3 కోట్లు అనో, 88 వేలు అనో మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో చెప్పారు. ఇది రెండవ ఆర్డరును సమర్థించడానికి చేస్తున్న వాదనగా వున్నా, మొదటి ఆర్డరు బూరిస్ డిక్రీనుతో కూడినది కాదని అని వాదిస్తున్నప్పటికి 50 వేల రూపాయల లోపల వున్నది అనుకొనడములో జరిగింది పొరపాటు అని ప్రభుత్వం తరపున వాదిస్తున్న అడ్వకేటుజనరల్ హైకోర్టులో జడ్జీ ముందుఎందుకు తీసుకొనిరాలేదో చెప్పగలరా?

(శ్రీ) పి. నరసింగరావు:—అధ్యక్షా, దాని వ్యాల్యుయేషను 88 వేలు మాత్రమేవుందని మంత్రిగారు అన్నారు. దానివిలువ 88 వేలు వున్నప్పుడు కె. వి. రంగారెడ్డిగారి ఆర్డరును రియట్ రేట్ చేసివుంటే అ యి పో యే ది ది. మరల ఫారెస్ట్ డిపార్టుమెంటు చేయవలసిన అవసరము ఏమివచ్చినది? దానిని ఎందుకుతూర్చారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే నోట్ పంపాను అన్నారు. 7 మాసాల తరువాత వారిదృష్టికి వచ్చినది. 24-1-67 న జి. ఓ. ఇస్యూ అయితే 12-7-67 నాడు వారు నోట్ పంపారు. ఇది సీరియస్ మేటర్ అని వారి దృష్టికి రాగానే వారు ఎందుకు స్టే చేయలేదు? చేయకుండా షో కాజ్ నోటీస్ యిచ్చాగు. 28-12-67 నాడు స్టే యిచ్చారు. ఈమధ్య సంవత్సరము gap వచ్చినది. ఈసంవత్సరము కాలములో వారి

ఉద్దేశము పూర్తి అయినది, ఇక్కడ మన ఉద్దేశ్యము పూర్తిఅయినది. మనకు ఉపవరము అయినది.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —ప్రగడ కోటయ్యగారు చెప్పినవిషయము-నాకు చూచాయగా తెలిస్తే ఆ నోట్ పంపించాను. I was told that some forest is being given away. Please put up. చానితరువాత నాదగ్గరకు వచ్చినది

(శ్రీ) పి. నరసింగరావు :—వెంగళరావుగారు చెప్పివుంటారు. వారే ఈ మెటీరియల్ మాకుయిచ్చారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —ఎవరుచెప్పినకాని మీరుచెప్పలేదు. అప్పటికి ఒక ఆర్డరు యిస్యూ కాబడినందువల్ల ఈ ప్రొసెస్ స్టార్టు అయినది. యిస్యూ కాకపోతే ఈ డిఫికల్టీరాదు. యిస్యూ అయినందువల్ల నోటీస్ యివ్వాలా లేదా, నోటీస్ యిచ్చి ప్రైము యిచ్చి ఎక్స్‌ప్లనేషన్ తీసుకొని చేయాలా అనే కర్మకాండ అంతా జరిగింది. ప్రైము ఏమీ పోలేదు. The value of the property felled by that gentlemen and taken away is estimated to be at Rs. 53,000. అని ఇదివరకు చెప్పాను. అంతా పోయిందని అనుకోవలసిన ఆవసరము లేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) పి. నరసింగరావు —అంతా పోలేదని అంటున్నారు. కొట్టినదికాని, కొట్టకుండా వున్నది. కాని టింబరు అంతా ఆఱను అయి వుండవచ్చునుకదా. ఈ పాటికి అదిఎంత వున్నదో చెప్పగలరా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడలేదు. కనుక్కొని చెపుతాను. ఆఫ్ను చేశారని విన్నాను. ఎంత వచ్చినది కనుక్కొని చెబుతాను.

श्री बदरी विशाल पित्ती :–शायद आप के पास मेरे सवाल का जवाब नहीं है। मैंने कहा था कि मालाफाइड है या नहीं यह अलग चीज है। लेकिन यह साबित होचुका है कि मंत्री अपनी जिम्मेदारी के अनुसार काम नहीं किए हैं। ऐसे गैर जिम्मेदार मंत्री को आप मंत्रीमंडल में क्यों रखना चाहते हैं।

Sri K. Brahmananda Reddy :—It has been said, that it would have been better if he had exercised a little more caution.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—సేమ్ డిపార్టుమెంటు రివైజుచేసి వున్నట్లుగా వుంటే హైకోర్టులో ముఖ్యమంత్రి వర్సస్ త్రీ మినిష్టర్సు అంటే ఫారెస్ట్ డిపార్టుమెంటు అనేది అడ్వకేటు జనరల్ చెప్పవలసిన పరిస్థితి ఎందుకు వచ్చినది? How the file was dealt with? ఎందుకు ఈ పరిస్థితి ఏర్పడినది? జి. ఓ. ని రివైజ్

చేసేది సేమ్ మినిస్ట్రీయే కదా. సేమ్ మినిస్ట్రీయే రివైజ్ చేసినప్పుడు చీఫ్ మినిస్టర్ వెర్సస్ ఫారెస్ట్ డిపార్టమెంటు ఎట్లా పర్వడినది ? దానిని క్లారిఫై చేయాలి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—దానిలో క్లారిఫికేషను ఏమి వుంది ? ఈ ఆర్డరు without I said it must be cancelled and subsequently put before the Cabinet.

Sri Pragada Kotiah :—Did the Forest Minister agree to cancel on their own accord or on the advice of the hon. Chief Minister ?

Mr. Speaker :—The point raised by hon. Sri Pragada Kotiah is that it was brought to the notice of then hon. Chief Minister in July or so. Instead of himself taking the initiative, he should have again referred the matter to the Forest Minister.

Sri Pragada Kotaiah :—That is what I am saying. Naturally the hon. Chief Minister's advice, they would have accepted automatically.

Sri K. Brahmananda Reddy :—As Mr. Sudhakar Rao made certain allegations, I thought it fit that I would look into it.

(శ్రీ) కె. లక్ష్మణ్ బాపూజి :—అధ్యక్షా, నా ఉపన్యాసంలో పాయింటో చెప్పాను. మంత్రి ఒకసారి ఆర్డర్ ఇచ్చిన తరువాత ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులతో డిఫరెన్స్ ఆఫ్ ఒపినియన్ వచ్చినప్పుడు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌కు పోతుంది. The Chief Minister is not an appellate authority or superior authority to any other Minister except that he is senior most Minister to taken the matter to the Council of Ministers. That is the position according to the Business Rules. కావున ముగ్గురు మంత్రులు ఒక ఆర్డర్ ఇస్యూ చేసిన తరువాత, ముఖ్యమంత్రి విషయాలు తెలుసుకొన్న తరువాత అది సరైనది కాదని వారికి అన్పించినప్పుడు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ ముందుకు తీసుకొనిపోక పూర్వమే డిఫరెన్స్ ఆఫ్ ఒపినియన్ ఈ ముగ్గురు మంత్రులకు ముఖ్యమంత్రికి మధ్య వస్తే తప్ప లేకపోతే కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌కు పోవలసిన అవసరంలేదు. ముఖ్య మంత్రి అభిప్రాయంతో ముగ్గురు మంత్రులు ఏకీభవిస్తే దేర్ ది మేటర్ ఎండ్స్. మరి డిఫరెన్స్ ఆఫ్ ఒపినియన్ వచ్చిందని పంపించారా లేక బిగ్ మేటర్ అని పంపించారా ?

Sri K. Brahmananda Reddy :—It is not only in cases where the Ministers differ it will go to the Chief Minister or the Cabinet. Whenever the Chief Minister considers the subject to be important certainly he has a right to refer it to the Cabinet.

Sri Konda Lakshmanbapuji :—I have not challenged that.

Sri K. Brahmananda Reddy :—In the interests of administration, I thought I should take immediate action so that the mischief may not be done.

Sri Konda Lakshman Bapuji :—The point is not that. The point is whether those Ministers to whome you referred the matter in the Council of Ministers agreed with your opinion, or without consulting them or bringing it to the notice, you referred to the Council of Ministers, that is what I wanted to know.

Sri K. Brahmananda Reddy :—I do not say that, Sir. All the same I considered the matter important and took expeditious action so far as the matters stood. Therefore after it was stopped, I brought it before the Council or Ministers and as the hon. Minister just now said the Ministers concerned did not protest or raise their voice when it was reversed.

Sri V. B. Raju :—I did not like to participate in the discussion because my endorsement was there in 1950. I was the Forest Minister I rejected it on the advice of Secretary and it came for revision. Mr. K. V. Ranga Reddy had taken a view with compassion. He was not correct in his decision because the Minister had already decided, I do not think he had taken the case to the Cabinet. I do not remember that he had taken to the Chief Minister even. That order itself was wrong. As friends have said it must be impersonal. Let us not take sides and politics now. They are there. It lay like that, Sir, from 1952 till 1966. That order was at revised. I think I am correct.

Sri K. Brahmananda Reddy :—Which order ?

Mr. Speaker :—Order of Sri K. V. Ranga Reddy.

Sri K Brahmananda Reddy :—1962.

Sri V. B. Raju :— 1952 to 1962 — 10 years. Rejecting that order — was it taken to the Cabinet, was it taken to the Chief Minister who annulled the orders of Sri Ranga Reddy. That is one point. The hon. Chief Minister says that the Minister has taken a compassionate view. He pursued the policy of Mr. Ranga Reddy. I would like to know whether this Minister has rejected the orders of Sri Ranga Reddy or agreed with the order of Sri Ranga Reddy. There can be agreement or rejection or revision. When the policy is compassion, as friends have already pointed out, when the Minister has agreed in his statement that the valuation is considered to be less than Rs. 50,000, there was no need to revise Mr. Ranga Reddy's order. It was not there because it was rejected in 1962. Has the Minister entertained this as an appeal petition or as a revision petition ? If it is original petition, it should be examined by the Department and it should come. It was put up to him. He said it should not be opened. It is very good. I do not want to go into it. Has the Chief Minister received a petition or was it suo motu he took some action. Government is not one man's show. The petition must be endorsed to the concerned Secretary and the concerned Secretary should submit the file to the Chief Minister through the concerned Minister. The Chief Minister said that the Ministers were agreed that the orders were wrong. In the normal procedure when the file was being circulated through the Minister to the Chief Minister, if

the Minister felt that the orders were wrong, he would say: 'I am sorry. This information was not in my possession at that time when I was passing orders. Now my orders are revised'. They go to the Chief Minister and the Chief Minister only says: 'Thanks'. This matter, the Advocate General would have brought before the High Court because the Advocate General is not the Advocate General of the Chief Minister He is the Advocate General of the Government. Has the Chief Minister taken care to see how this Secretary issued the orders, when the Secretary has said previously that the orders could not be revised? Did he take any action. Did he institute an enquiry into it? I request the Chief Minister not to talk about politics now. In the interests of good administration I am appealing to him. It is not a matter of sitting on judgement over judgement. Even for our future guidance — no body is interested in sticking on to Ministership.....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—That is doubtful రాజుగారు నాకు అనేక సలహాలు ఇచ్చారు. క్యాబినెట్‌లో ఈ ప్రశ్న వేసి వుంటే అప్పుడే సమాధానం తెప్పించేవాడిని

Sri V. B. Raju:—I am appealing to you. Don't talk in a light manner. It is a serious matter. For heaven's sake and for your own reputation, please do not take it lightly. Government is ours, though we may sit in opposition or on treasury benches This House is interested in removing the shadow. Will you believe the bonafides of the opposition that this opposition is not interested in any thing else than .

Sri K. Brahmananda Reddy:—I accept your statement at its value. ఊరికే రెండు మూడు ప్రశ్నలు వేస్తే దానికి సమాధానం చెప్పాను. 52 లో ఇది రంగారెడ్డిగారు చేశారు. దాని తరువాత బ్యాక్‌గ్రౌండ్ చూడాలని సమాధానం చెప్పాను కాని ఇంకోవిధంగా చెప్పలేదు. నేను ఇప్పుడే ఫయిల్ చూశాను.

Before the orders were issued by the Chief Minister, the Forest Minister was consulted. In fact it is he....

Sri V. B. Raju:—Did the file pass through him?

Sri K. Brahmananda Reddy:—Yes.

Sri V B. Raju:—Did he say that he regrets, that he passed wrong orders?

Sri K. Brahmananda Reddy:—No, he wanted that the file should be taken to the Cabinet.

Sri V.B. Raju:—That is wrong.

Sri K. Brahmananda Reddy:—It is not a question of right or wrong. He has made a statement of his own and said that this matter should go to the Cabinet.

Sri V. B. Raju :—And, did the Advocate General say before the High Court that this matter was considered by the Cabinet and that all the Ministers agreed that the order should de re ised ?

Sri K. Brahmananda Reddy :—I do not know.

Sri V. B. Raju :—It is a great blow to the Ministers.

Sri K. Brahmananda Reddy :— How does it affect ?

Sri V. B. Raju :—Certainly; their intentions were questioned, their motives were questioned.

Sri K. Brahmananda Reddy :—We are not aware what the Advocate General has argued in the court.

(శ్రీ జి. అచ్చన్న :—మాలభయిడి లేదని పూర్తిగా నమ్మకున్నప్పుడు ఎంక్వయిరి కమిటి వేయడం భావ్యంకాదా ?

Sri S. Vemaiah :— Much has been said about the valuation of the public property. It is pending since 1950 or 1952 onwards. What was the worth of the property in 1952 ? Is there any revaluation after 1962 and what is the worth of the timber. Every body knows that a plant worth about Re. 1 at the beginning of the year, after 5 years it is worth Rs. 10, and after 10 years, it is worth Rs. 20. Like that, what is the actual value of the public property at the date of passing this order in favour of that individual. Was this brought to the notice of the Government, whether that has been discussed at the ministerial level, secretary's level and brought to the notice of the Ministers ? I would like to question on this particular point and what is the actual position at the time of delivering the judgement in the court ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదివరకె చెప్పాను. At the time when Sri Ranga Reddy passed the order, it was estimated to be Rs.25,000 and odd.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి :— 1965లో కూడ ఎంత వాల్యు ఉంది.....

Sri K. Bramananda Keddy;— It was not valued in 1962 or 1965.

Mr. Speaker :—Let us follow some order in the matter of discussion. If every member, one after another gets up and wants the Chief Minister to reply to the points raised by him, how can they be replied. Let us observe some order.

Sri K. Laxman Bapuji :—Let one thing be clarified. Let an enquiry commission be set up, Bihar government appointed certain Commissioner against the ministers,

Sri S. Jaipal Reddy:—The Commission for ex-Minister also.

Sri K. Lakshman Bapuji:— I am inviting an enquiry against me also.

Sri K. Brahmananda Reddy:—We will see in future if any question arises, we will consider. But, for the present there is no question of enquiry commission.

(శ్రీ) పి. సుబ్బయ్య :—జుడిషియల్ ఎంక్వయిరికి ఎందుకు ఒప్పుకోరు? జుడిషియల్ ఎంక్వయిరీలో యీ వ్యవహారం అంతా తేలిపోతుందికదా.

(శ్రీ) బి నరసింహారెడ్డి :— ప్రభుత్వం ఏమయినా యీ సమస్యమీద ప్రజల అభిప్రాయాన్ని ప్రతిపక్షసభ్యుల అభిప్రాయాన్ని ఇందులో ఇమిడి ఉన్నదని అనుకొనడానికి అస్కారం ఉన్నప్పుడు ఎంక్వయిరికి ప్రభుత్వం అంగీకరించాలి. లేకపోతే ఇందులో ఉన్న నలుపు సమర్థించుకొనడానికి ప్రభుత్వం భావిస్తున్నట్లు అనుకోవలసివస్తుంది ఇందులో నలుపులేదు అనిభావిస్తున్నప్పుడు ఎంక్వయిరికి అంగీకరించక పోవడం ఎందుకో తెలియదు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—నలుపు ఉన్నట్లు కనిపించడంలేదు. ప్రతిదానికి ఎంక్వయిరి అంటే ఎట్లాగా ?

(శ్రీ) ప్రగడ కోటయ్య: —అలిగేషన్స్ వచ్చాయన్నారు, ఆ అలిగేషన్స్ ఏమిటి ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి: — మీ అనుమానాలు తీర్చడం నాకు సాధ్యంకాదు. ఏమయినా గోరంతలు కొండంతలు చేయవద్దు. ఎంక్వయిరీ కమీషన్ అవసరంలేదు. ముందురోజులలో అవసరం అయితే ఎట్లా చేయాలో ఆలోచిద్దాము.

(శ్రీ) జి. లచ్చన్న: —ముఖ్యమంత్రిగారు చెప్పేటప్పుడు సుధాకరుగారు ఒక కంప్లయింట్ ఇచ్చారు, అందులో అలిగేషన్సు ఉన్నప్పుడు దానిపైన చర్య తీసుకున్నాం అన్నారు. ఆ అలిగేషన్ ఏమిటి వాటిపయిన ఏమిచర్య తీసుకున్నారు అని కోటయ్యగారు అడుగుతున్నారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి: —నిష్పక్షపాతంగా పీటీషనరు సుధాకరరావు గారు దానిలో న్యాయం ఎంతఉంది న్యాయం ఎంతలేదు అనేది సమ్యద్ధితో చూచామని చెప్పాను.

The House then adjourned till Half past Eight of the Clock on Thursday the 5th March, 1970.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి—1970-71 బడ్జెటు అంచనా

సభాపతి మహోదయా :

"XXXII విద్యుచ్ఛక్తి" అనే డిమాండు క్రింది రూ. 6,69,02,000 లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను. ఈ డిమాండు ప్రభుత్వ నియంత్రణలోగల విద్యుచ్ఛక్తి ఉత్పాదక పథకాల నిర్వహణ వ్యయానికి సంబంధించినట్టిది.

2. విద్యుచ్ఛక్తి పథకాలకు సంబంధించిన ముఖ్యాంశాలను గురించి, 1969-70 లో సాధించిన అభివృద్ధిని గురించి, 1970-71 లో చేపట్టదలచిన కార్యక్రమాన్ని గురించి సభవారికి మనవిచేస్తాను.

3. విద్యుచ్ఛక్తి అభివృద్ధికై ముఖ్యంగాకావలసిన బొగ్గు, జలాధారాలు మన రాష్ట్రానికి ప్రకృతిసిద్ధంగాను, పుష్కలంగాను వున్నాయనే సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. రాష్ట్ర ఆర్థికాభ్యున్నతి నిమిత్తం ఈ ఆధారాలను వినియోగించి విద్యుచ్ఛక్తిని శీఘ్రగతితో అభివృద్ధి పరచాలని ఆకాంక్షించినప్పటికి ఆర్థిక వనరులు పరిమితం కావడం మూలంగా అది సాధ్యం కావటంలేదు. అయినప్పటికీ ఈ పరిమితమైన వనరులలోనే ప్రభుత్వం విద్యుచ్ఛక్తిసరఫరాలకు ప్రాధాన్యం ఇచ్చింది.

4. ప్రభుత్వ స్థాపిత ఉత్పత్తిశక్తి 600.4 మెగావాట్లు. అవసరార్థం ఉంచబడిన 20 మెగావాట్ల గ్యాస్ టర్బోసెట్లు ఇందులో చేరివున్నాయి కాబట్టి ఇప్పుడు లభ్యమౌతున్న ఉత్పత్తిశక్తి 580 4 మెగావాట్లు. ఇదు మూలంగా 450 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరాన్ని తీర్చడానికి సాధ్యం కాగలదు. ఇప్పటి వరకు 494.3 మెగావాట్ల గరిష్ట పరిమితి మేరకు విద్యుచ్ఛక్తి. అవసరం కాగా 1970 మార్చినాటికి 530 మెగావాట్ల గరిష్ఠ పరిమితిమేరకు విద్యుచ్ఛక్తి అవసరం కాగలదని ఆశించబడుతున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికంటే విద్యుచ్ఛక్తి అవసరాలు ఇతోధికంగా కావడంవల్ల 1970 మధ్యకాలం నుండి విద్యుచ్ఛక్తి విషయంగా ఏర్పడగల తరుణ సాలుగవ ప్రణాళికా కాలంలో క్రమేణా పెరగగలదు.

5. నిర్మాణంలో వున్న శ్రీశైలం జల విద్యుత్ పథకం ప్రయోజనాలు కొంతవరకు 1976 లో అంటే 5 వ ప్రణాళికలో మాత్రమే చేకూరగలవు. తక్కువ కాగల విద్యుచ్ఛక్తిని కొంతవరకు సమకూర్చే నిమిత్తం ఈ క్రింది పథకాలు తలపెట్టబడినాయి :

(1)	నాగార్జునసాగర్ పంపు స్టోరేజి పథకం	100	మెగావాట్లు
(2)	రామగుండం 'సి' కేంద్రం	440	,,
(3)	కొత్తగూడెం 4 వ దశ	220	,,
(4)	బలిమెల డామువద్ద ఆంధ్ర పవర్ హౌస్....	30	
(5)	సోమశిలవద్ద అణు విద్యుత్కేంద్రం (శ్రీశైలం సమీపంలో)	490	,,

నిధుల కొరత దృష్ట్యా, 4 వ పంచవర్ష ప్రణాళికలో నాగార్జునసాగరు పంపు స్టోరేజి పథకాన్ని, రామగుండం 'సి' కేంద్రాన్ని మాత్రమే చేర్చాలని రాష్ట్ర నిర్వహణ బృందం సిఫార్సు చేసింది. అయితే 4 వ ప్రణాళికా కాలంలో క్రొత్త పథకమేదీ చేర్చడానికి కేంద్ర నిర్వహణ బృందం సిఫార్సు చేయలేదు.

6. ఈక్రింది పథకాల మూలంగా లభ్యంకాగల అదనపు ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని, విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తిని 1969–70 లో 580.4 మెగావాట్ల నుండి 1973–74 లో 1062.9 మెగావాట్లకు పెంచాలని ఉద్దేశిస్తూ ఈ రాష్ట్రం ప్రతిపాదించిన 4 వ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి రూ. 225.00 కోట్ల మొత్తాన్ని కేటాయించాలని సూచించబడింది :

1970–71 రామగుండం 'బి' కేంద్రం	....	62.5	మెగావాట్లు
1972–73 కొత్తగూడెం మూడవదశ మొదటిసెట్టు		110 0	,,
1973–74 కొత్తగూడెం మూడవదశ, రెండవ సెట్టు		110.0	,,
1973–74 దిగువసీలేరు జలవిద్యుత్ పథకం :			
1 వ సెట్లు, 2 వ సెట్టు	....	200.0	,,
		431.5	

అయితే కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 4 వ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి రూ. 105.55 కోట్లు మాత్రమే కేటాయించబడింది. ఇందు మూలంగా 172.5 మెగావాట్ల శక్తి మాత్రమే అదనంగా ఉత్పత్తి కాగలదు. తద్వారా స్థాపిత శక్తి 1969–70 లో 580.4 మెగావాట్ల నుండి 1973–74 లో 752.9 మెగావాట్లకు పెరగగలదు. అందులో ఈక్రింది పథకాల ప్రయోజనాలు కూడా చేరివున్నాయి :

1970–71 రామగుండం 'బి' కేంద్రం	...	62.5	మెగావాట్లు
1972–73 కొత్తగూడెం 3 వ దశ 1 వ సెట్టు	...	110.0	,,
		172 5	,,

7. ఇప్పటి లోటు అంచనానుబట్టి విద్యుచ్ఛక్తి అవసరాలు 1970–71 లో 688 మెగావాట్ల నుండి 1973–74 లో 1,160 మెగావాట్లకు పెరగవచ్చునని ఆశించబడుతున్నది. 1973–74 లో అవసరంగాగల 1,160 మెగావాట్ల శక్తిని సమకూర్చేందుకు 1,510 మెగావాట్ల ఉత్పత్తి శక్తి అవసరం కాగలదు. అంటే 4 వ ప్రణాళికా కాలంలో 980 మెగావాట్ల స్థాపిత శక్తిని అదనంగా సమకూర్చవలసి వుంటుంది.

8. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని అధికం చేసేందుకు 4వ ప్రణాళికలో మాత్రమే ప్రణాళికాబద్ధమైన గట్టి కృషి ప్రారంభమైందనే సంగతిని గౌరవ సభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి అభివృద్ధి విషయంలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికి, విద్యుచ్ఛక్తి అవసరాలు ఉత్పత్తి శక్తిని మించుతూనే ఉన్నాయి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో ఏర్పడగల తరుగుదలను తీర్చడానికి పైపైన్ని పథకాలను చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఎంతో ఆసక్తి కనపరుస్తున్నది. 4వ ప్రణాళికలో ప్రణాళికా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధాల మూలంగాను అది సాధ్యం కావడం లేదు. గత బడ్జెటు సమావేశంలో నేను సభాసమక్షమునుంచిన వివరణలో విద్యుచ్ఛక్తి తరుగును తీర్చడానికి ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలను గురించి గౌరవ సభ్యులకు వివరించడం జరిగింది. మన రాష్ట్రంలో ఏర్పడే విద్యుచ్ఛక్తి తరుగును తీర్చడానికి పొరుగు రాష్ట్రాలైన మైసూరు, తమిళనాడుల నుండి విద్యుచ్ఛక్తి తీసుకునేందుకు లోగడ తలపెట్టిన ఏర్పాట్లు ఇంకా పూర్తికాలేదు. విద్యుచ్ఛక్తి సరఫరా రేటు, సరఫరా కాలం గురించి ఇంకా తుదినిర్ణయం తీసుకోనలేదు. వాటిని అనతికాలంలోనే నిర్ణయించడం జరగగలదని ఆశించబడుతున్నది. ఈ ఏర్పాట్లపై తోడు, శ్రీశైలం సమీపంలో సోమశిలవద్ద అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నెలకొల్పే ఆవశ్యకతను తమిళనాడులోని కేంద్ర ప్రభుత్వ సమ్యుక్తాధీన కేంద్రాలైన నైవేలి విద్యుచ్ఛక్తి కేంద్రం, కల్పక్కం అణు విద్యుచ్ఛక్తి కేంద్రం నుండి విద్యుచ్ఛక్తిలో నుంచి మన రాష్ట్రానికి వాటా ఇవ్వ వలసిన అవసరం గురించి మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నొక్కి చెప్పింది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం నుండి సమాధానం రావలసి వున్నది. ఈ విషయంలో మనం కేంద్ర ప్రభుత్వానికి చేసిన అభ్యర్థన సబబైనది. కేంద్ర ప్రభుత్వం మన అభ్యర్థనను ఆమోదించగలదని ఆశిస్తున్నాము. పైన తెలిపిన చర్యలను పురస్కరించుకొని, 4వ పంచవర్ష ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి విషయంగా ఏర్పడగల తరుగును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు తీర్చగలదని, ఈ విషయంలో వ్యాకులత చెందనవసరంలేదని నేను విశ్వసిస్తున్నాను.

9. 1969-70 లో రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు వినియోగానికి సంబంధించి అసలు ప్రణాళికా కేటాయింపు రూ. 34-23 కోట్లు కాగా అది రూ. 40-66 కోట్లు చేరవచ్చునని ఆశించబడుతున్నది, 1970-71 లో పెట్టుబడి వినియోగం రూ. 3.457.00 లక్షలు. ఈ రూ. 3,457.00 లక్షల మొత్తంలో రూ. 470.00 లక్షలు ప్రభుత్వ పథకాలపైనా మిగతా మొత్తం బోర్డు పథకాలపైనా ఖర్చు చేయడం జరుగుతుంది.

10. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో సాధించిన ప్రగతి, 1970-71 లో వాటి కోసం చేసిన కేటాయింపులను గురించి ఈ క్రింద సంగ్రహంగా తెలియజేస్తాను.

ప్రభుత్వ పథకాలు

కొనసాగుతున్న పథకాలు

(1) ఎగువసీలేరు జలవిద్యుత్ పథకం :—ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లలో మొదటి యూనిటు 1967 అక్టోబరులోను, రెండవ యూనిటు 1968 మార్చిలోను పని ప్రారంభించాయి. సవరించిన అంచనా రూ. 850.00 లక్షలు కాగా, 1969-70 అంతానికి వ్యయం రూ. 1,829.00 లక్షలు. 1969-70 లో గుంటవాగ వియరుకు క్రెస్టుగేట్ల నిర్మాణం పూర్తయింది. 1970-71 కి ఎట్టి కేటాయింపు చేయబడలేదు 28-8-1968 తేదీ గల పిడ్ల శాఖ మిన్.నెం. 1391 జి.ఓ. లో, బోర్డు యీ పథకం అమలు నిర్వహణలకు అజమాయిషీ వహించాలని ప్రభుత్వం ఉత్తరువు నీంది.

(2) బలిమెల డాము :—ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందపు షరతుల ప్రకారం మన ప్రభుత్వం వాటా రూ. 12.00 కోట్లకు మించకూడదనే షరతుకు లోబడి, బలిమెలడాము కయ్యే వ్యయాన్ని యీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సమాన వాటాలలో భరిస్తాయి. మన రాష్ట్రం బలిమెల డాము నుండి నిరంతరాయమైన 2,100 క్యూసెక్కుల నీటి సరఫరాను పొందుతుంది. పైన పేర్కొన్న రూ. 12 00 కోట్లు కాకుండా, బలిమెల డాము వద్ద ఆంధ్రప్రదేశ్ పవర్ హౌసుకూ, అందుకు సంబంధించిన పనులకూ అయ్యే ఖర్చును మన ప్రభుత్వమే భరించవలసి వుంటుంది. ఈ ప్రాజెక్టుపై పనులకు ఆంధ్రప్రదేశ్ వాటా నిమిత్తం 1970-71 లో రూ. 107 71 లక్షల కేటాయింపు చేయబడింది.

(3) శ్రీశైలం జలవిద్యుత్ పథకం :—శ్రీశైలంలో మొదటిదశలో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల నాలుగు యూనిట్లను స్థాపించడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. ఈ ప్రాజెక్టు అంచనా ఖర్చు రూ. 46.75 కోట్లు, కాపర్ డాములు నిర్మించబడ్డాయి. 7 నుండి 10 వరకు గల బ్లాకులలో, నదిలోని లోతు కాలవ భాగంలో డాము పునాదుల ప్రత్యక్షం పని పూర్తయింది. డాముకు రాతి/కాంక్రీటు కట్టడపుపని చేపట్టబడింది. సాధ్యమైనంత త్వరలో డామును సురక్షితమైన మట్టానికి పెంచాలనే ఉద్దేశంతో, లోతునది భాగంలోని డాము పునాదుల చట్టింపు పనిపై ప్రత్యేక శ్రద్ధ వహించబడుతున్నది. ఇంతవరకు 10.11 లక్షల ఘనపుటడుగులమేర రాయి/కాంక్రీటు వేయబడింది. సగటు నది గర్భపు మట్టము 'హీల్' వద్ద 430 అడుగులు, 'టో' వద్ద 475 అడుగులు కాగా 'హీల్' వద్ద 480 అడుగులు, 'టో' వద్ద 515 అడుగుల ఎత్తువరకు డాము నిర్మించబడింది. 1969 డిశంబరు నుండి ప్రారంభమయ్యే 1969-70 పని కాలములో డాము నిర్మాణపు పని తిరిగి చేపట్టబడింది. ఆ పని కాలములో (1969 డిశంబరు నుండి 1970 మే వరకు) 25 లక్షల ఘనపుటడుగుల రాతి/కాంక్రీటు పని చేయాలని సంకల్పించబడింది. దీనితో డాము సగటుమట్టము 550 అడుగులకు పెరుగుతుంది నాలుగవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు, అంటే, 1973-74 నాటికి ఈ డాము సగటు ఎత్తును 630 అడుగులకు పెంచడానికి వీలవుతుంది. ఈ పనికిగాను నాలుగవ ప్రణాళిక కాలానికి రూ. 17 కోటు కేటాయించబడతాయని ఆశించడం జరిగింది. కృష్ణానదిపైగల వంతెనకు 1 నుంచి 4

6 నుంచి 11 వరకు గల పియర్లు పెంచబడుతున్నాయి. అవి వివిధ స్థాయిలలోను వున్నాయి. 6 నెంబర్ పియరులో కాంక్రీటు పని చేయబడుతున్నది. వంతెన పని 1970 చివరిభాగంలో పూర్తికాగలదని ఆశించబడుతున్నది. 1669–70 సం. లో శ్రీశైలం ప్రాజెక్టు సివిలుపనులకుగాను రూ. 650 లక్షల కేటాయింపు జరిగింది. ఈ మొత్తంలోనుండి రూ. 212.17 లక్షల మొత్తం 1969 డిశంబర్ ఆఖరు నాటికి ఖర్చుపెట్టబడింది ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పటి నుండి, సివిలు పనులపై రూ. 2421.14 లక్షలు ఖర్చయ్యాయి. 1970–71 బడ్జెటు అంచనాలో రూ. 650.00 లక్షల కేటాయింపు చేయబడింది.

క్రొత్త ప్రాజెక్టుల పరిశీలన :

11. ఈ క్రింది జలవిద్యుత్ పథకాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

(ఎ) పరిశీలనలు పూర్తిఅయిన పథకాలు :

(i) ఇచ్చంపల్లి జలవిద్యుత్ పథకం

(ii) పోచంపాడు జలవిద్యుత్ పథకం

(iii) కుంతల జలవిద్యుత్ పథకం

(iv) ఎగువ కృష్ణా జలవిద్యుత్ పథకం

(v) నాగార్జునసాగర్ కుడికాలువ జలవిద్యుత్ పథకం

(vi) తుంగభద్ర ఎగువ కాలువ జలవిద్యుత్ పథకం

(బి) పరిశీలన క్రింద ఉన్న పథకాలు :—

(i) పులిచింతల జలవిద్యుత్ పథకం

(ii) పర్ణశాల, మున్నూరుపాపెం జలవిద్యుత్ పథకం

(iii) ప్రాణహిత జలవిద్యుత్ పథకం

(సి) పరిశీలించవలసిన పథకాలు :—

(i) సింగూరు జలవిద్యుత్ పథకం

(ii) కె. సి. కాలువ జలవిద్యుత్ పథకం

(iii) దిగువ మాచ్‌ఖండ్ జలవిద్యుత్ పథకం

1970–71 బడ్జెటు అంచనాలలో రూ. 13 88 లక్షల మొత్తం ముందుకు కేటాయించబడింది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు

(ఎ) కొనసాగుతున్న పథకాలు :

12. (1) కొత్తగుడెం థర్మల్ పథకం మొదటి దశ :—అంతర్జాతీయ అభివృద్ధి మండలినుండి 20 మిలియను డాలర్ల ఋణంద్వారా చేపట్టిన ఈ పథకం చాలవరకు పూర్తి అయింది. ఒక్కొక్కటి 60 మేగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు పనిచేస్తున్నాయి. సవరించిన అంచనా రూ. 2,896 లక్షలు కాగా 1969-70 ఆఖరునాటికి రూ. 2739 లక్షలు ఖర్చుకాగలదని ఆశించబడుతున్నది. కిన్నెరసాని డాము వద్ద పనులను పూర్తిచేయడానికి, ఈ పథకం క్రింద ట్రాన్సు మిషను లైన్లను పూర్తిచేయటానికి 1970-71 బోర్డు బడ్జెటు అంచనాలలో రూ. 68 లక్షలు కేటాయించబడింది.

(2) రామగుండం థర్మల్ పథకం 'బి' స్టేషను (ఎ. ఐ. డి. యూనిటు):—రామగుండంవద్ద 62.5 మెగావాట్ల శక్తిగల థర్మల్ యూనిటును స్థాపించడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 8.4 మిలియను డాలర్ల యు. యస్. ఎ. ఐ. డి. ఋణంనుండి ఈ పథకానికి ద్రవ్యం సమకూర్చబడుతున్నది. ఈ యునిటు 1970, డిసెంబరులో పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ పథకానికి తుదిసారిగా సవరించిన అంచనా రూ. 1226 లక్షలు. 1969-70 ఆఖరునాటికి రూ. 1,090 లక్షలు ఖర్చుకాగలదని భావించబడుతున్నది. 1970-71 సంవత్సరానికి బోర్డు బడ్జటు అంచనాలో రూ. 150 లక్షల కేటాయింపు చేయబడింది.

(3) కొత్తగుడెం థర్మల్ పథకం రెండవదశ :—14 మిలియను డాలర్ల ఐ. బి. ఆర్. డి. ఋణం ద్వారా చేపట్టబడిన ఈ పథంకూడా చాలావరకు పూర్తయింది. ఒక్కొక్కటి 60 మేగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు పని చేస్తున్నాయి. సవరించిన అంచనా రూ. 1,333.33 లక్షలుకాగా 1969-70 ఆఖరునాటికి ఆశించిన వ్యయం రూ. 1,216 లక్షలు ఉంటుంది. మిగతా చెల్లింపులను భరించేనిమిత్తం 1970-71 బోర్డుబడ్జెటు అంచనాలలో రూ. 38 లక్షల కేటాయింపు చేయబడింది.

